RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 155, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 08- సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

## ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా



అమెరికా ఔట్‌సోర్సింగ్‌పై ట్రంప్ విధానాలతో ఐటీ రంగంలో ఆందోళన

రంగంలోకి దిగిన కేంద్రం.. విదేశీ కంపెనీలతో, ప్రభుత్వాలతో చర్చలు

ఐటీ ఉద్యోగాలను కాపాడతామని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ భరోసా

సేవలపైనే కాకుండా, దేశీయ తయారీ రంగంపైనా ప్రభుత్వం దృష్టి

ఈ ఏడాది ఐటీ రంగంలో మంచి వృద్ధి ఉంటుందన్న నాస్కామ్ అంచనా

కొత్తగా లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని నివేదిక వెల్లడి

## అసిమ్ మునీర్ 'డంపర్ ట్రక్' వ్యాఖ్యలపై పాకిస్థాన్ లో విమర్శల వర్షం

- పాక్‌ను డంపర్ ట్రక్కుతో పోల్చిన ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్
- భారత్‌ను మెరిసే మెర్సిడెస్ బెంజ్‌గా అభివర్ణన
- ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న పాక్ ప్రజలు, మేధావులు
- సోషల్ మీడియాలో మీమ్స్, విమర్శల వెల్లువ
- దేశ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ తీవ్ర వ్యతిరేకత
- ఇది నాయకత్వ వైఫల్యమంటూ జర్నలిస్టుల ఆగ్రహం



ఢిల్లీ : పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. ఇటీవల సౌదీ అరేబియా ప్రతినిధులతో జరిగిన ఒక సమావేశంలో, ఆయన భారత్‌ను ఓ మెరిసే మెర్సిడెస్ బెంజ్ కారుతో పోలుస్తూ, పాకిస్థాన్‌ను రాళ్లతో నిండిన

## చాతీలో కత్తితో పోలీస్ స్టేషన్‌కు బాలుడు.. పోలీసుల షాక్!



దేశ రాజధాని ఢిల్లీలో దిగ్భ్రాంతికర ఘటన

పగతోనే తోటి విద్యార్థులు దాడి చేసినట్టు పోలీసుల వెల్లడి

పాత గొడవ నేపథ్యంలో ప్రతీకార దాడికి ప్లాన్

ముగ్గురు మైనర్ నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హత్యాయత్నం, ఆయుధాల చట్టం కింద కేసు నమోదు

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో దిగ్భ్రాంతికరమైన ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల పాఠశాల విద్యార్థి తన చాతీలో కత్తి దిగి ఉండగానే నడుచుకుంటూ పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడం తీవ్ర కలకలం రేపింది. పాత పగ నేపథ్యంలో అతడి స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులే ఈ దాడికి పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు.

## ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి



2

ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు

మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం

ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

# స్థానిక సమరమే లక్ష్యం..

## 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునే వ్యూహం
- లక్ష మందికి పైగా జనసమీకరణకు పార్టీ ప్రణాళిక
- గతంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే సభ నిర్వహణ

హైదరాబాద్ : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్ని ఓకలను దృష్టిలో పెట్టుకుని, బీసీ ఓటు బ్యాం కును తమ వైపు తిప్పు కోవడానికి అధికార కాం గ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక రచిం చింది. బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు కల్పించే దిశగా ప్రభుత్వం తీసు కున్న చర్యలను ప్రజ ల్లోకి బలంగా తీసు కెళ్లేం దుకు ఈ నెల 15న కామా రెడ్డి లో 'బీసీ డిక్ల రేషన్ విజ యోత్సవ సభ'ను

2లో





## వినాయక నిమజ్జనాల్లో విషాదం.. నీటిలో పడి మొత్తం 17 మంది గల్లంతు



: దేశవ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో నిమజ్జనాలు పూర్తవ్వగా తెలంగాణలోని హైదరాబాద్, మహారాష్ట్రలోని ముంబై, పూణే లో ఇంకా నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారులు మాత్రం మహారాష్ట్రలోని వివిధ జిల్లాల్లో గణేష్ పండుగ ముగిసిందని ఆదివారం తెలిపారు. అలాగే ఈ నిమజ్జనాల్లో భాగంగా పూణే జిల్లాలోని చకన్ ప్రాంతంలో, మూడు వేర్వేరు సంఘటనలలో నలుగురు వ్యక్తులు నీటిలో పడి కొట్టుకుపోయారని ఒక అధికారి తెలిపారు. వాకీ ఖుర్ద్ వద్ద భామా నదిలో ఇద్దరు వ్యక్తులు, షెల్ పింపాల్గావ్ వద్ద మరొకరు గల్లంతయ్యారు. పూణే గ్రామీణ ప్రాంతంలోని బిర్వాడి వద్ద మరొక వ్యక్తి బావిలో జారిపడ్డి ప్రాణాలు కోల్పోయాడు. నలుగురిలో ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు. మరో ఇద్ది కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

## పదేళ్లుగా వాళ్లను కాపాడుతుంది ఈసీనే.. ఖర్గే సంచలన వ్యాఖ్యలు



- ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలమైన డేటాను ఇప్పటి వరకు కమిషన్ బయటపెట్టలేదు
- 2023 ఎన్నికల ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టింది

ఢిల్లీ : : ఎన్నికల కమిషన్ పై మరోసారి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. పదేళ్లుగా ఈసీ ఓటు చోరులను కాపాడుతూ వస్తుందని ఆరోపించారు.

2లో

# 4 నెలల్లో 40 మంది మృతి..

# తురకపాలెంలో మరణాల మిస్టరీ..

### సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..

- ప్రభుత్వం ఈ మరణాలపై సీరియస్‌గా దృష్టి సారించింది.
- అంతుచిక్కని మరణాలు తురకపాలెం గ్రామస్తులను కలవరపెడుతున్నాయి.
- సీఎం ఆదేశాలతో వైద్య శాఖ అధికారులు సైతం మరోసారి ఇంటింటి సర్వే
- సోమవారం లోపు తురకపాలెం ఘటనపై పూర్తి స్థాయి నివేదిక కావాలని అధికారులను ఆదేశించారు.
- ముఖ్యమంత్రి ఆదేశాలతో అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామంలో శిబిరాలు ఏర్పాటు
- మెలిన్ అనే బ్యాక్టీరియా కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయని వైద్య అధికారులు




: గుంటూరు జిల్లా తురకపాలెంలో వరుస మరణాలపై ఏమాత్రం ఇంకా స్పష్టత రాలేదు. అంతుచిక్కని మరణాలు తురకపాలెం గ్రామస్తులను కలవరపెడుతున్నాయి. తురకపాలెంలో ప్రత్యేక వైద్య బృందాలతో అందరికీ వైద్య పరీక్షలు చేయిస్తున్నారు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు. మరోవైపు ఇప్పటికే

## టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్



2

వచ్చే ఏడాది మార్చి నాటికి 163 టిడ్కో గృహ సముదాయాలు అందుబాటులోకి వస్తాయన్న మంత్రి నారాయణ

కర్నూలు శివారులోని జగన్నాథగట్టు వద్ద టిడ్కో గృహ నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ టిడ్కో గృహ లబ్ధిదారులకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 163 టిడ్కో గృహ సముదాయాలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కర్నూలు శివారులోని

# దేశ పరోక్ష పన్నుల విధానంలో సరికొత్త శకం

- ప్రభుత్వం చేపట్టిన కీలక జీఎస్టీ సంస్కరణలపై సమావేశం
- సాధారణ ఎంపీలా సమావేశానికి హాజరైన ప్రధాని మోదీ
- తన నిరాడంబరతను మరోసారి చాటుకున్న ప్రధాని
- బీజేపీ ఎంపీల వర్క్‌షాప్‌లో చివరి వరుసలో కూర్చున్న ప్రధాని మోదీ

దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ప్రభుత్వం చేపట్టిన కీలక సంస్కరణలపై జరిగిన ఈ సమావేశం



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నిరాడంబరతను మరోసారి చాటుకున్నారు. పార్లమెంట్ ప్రాంగణంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో జరిగిన బీజేపీ వర్క్‌షాప్‌లో ఆయన తోటి పార్లమెంట్ సభ్యులతో పాటు

## "అమరావతి మునిగిపోయింది.."



ఏసీరూముల్లో కూర్చుని చూస్తే ఏం తెలుస్తుంది? : మంత్రి నారాయణ ఫైర్

2లో

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్లను పరిశీలించారు. అనంతరం భవన నిర్మాణాల పనుల పురోగతిపై



## ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబించవచ్చనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (%హీూ+ూ%)' నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విని వైష్ణవ్ స్పందించారు. "భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు), భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ చెక్కుచెదరకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు. ఇటీవల, ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (పన్నులు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే పన్నులు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. "దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ వ్యూహమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1,26,000 ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

## అసిమ్ మునీర్ 'డంపర్ ట్రక్' వ్యాఖ్యలపై పాకిస్థాన్ లో విమర్శల వర్షం

మొదటి పేజి తరువాయి

డంపర్ ట్రక్కుగా అభివర్ణించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ వ్యాఖ్యలపై పాక్ ప్రజలు, మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "భారత్ ఒక మెరిసే మెర్సిడెస్ కారు లాంటిది. కానీ మనం రాళ్లతో నిండిన డంపర్ ట్రక్కు లాంటి వాళ్లం. ఈ రెండూ ఢీకొంటే ఏం జరుగుతుందో ఊహించుకోండి," అని సౌదీ ప్రతినిధులతో మునీర్ అన్నట్లు సమాచారం. ఆ తర్వాత పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మోహసిన్ నఖ్వీ కూడా ఇదే తరహా వ్యాఖ్యలను పునరావృతం చేయడంతో ఈ వివాదం మరింత ముదిరింది. మునీర్ వ్యాఖ్యల అనంతరం సోషల్ మీడియాలో విమర్శలు, వ్యంగ్యాస్త్రాలు వెల్లువెత్తాయి. ఒక మెర్సిడెస్ కారు పక్కన బోల్తా పడిన డంపర్ ట్రక్కు ఉన్నట్టు ఏఐ-సృష్టించిన చిత్రాలు, మీమ్స్ వైరల్ అయ్యాయి. తమ దేశాన్ని ఇంత అవమానకరంగా పోల్చడం ఏంటని, ఇది నాయకత్వ లక్షణమేనా అని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇది తమ నాయకుల మేధోస్థాయికి నిదర్శనమని, అందుకే దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) శూన్యంగా ఉన్నాయని మరికొందరు మండిపడ్డారు. పలువురు జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు కూడా మునీర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇది నాయకత్వ పతనానికి నిదర్శనమని జర్నలిస్ట్ మోయిద్ పీర్జాదా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పాక్ వ్యూహాత్మక ఆలోచనల్లోని గందరగోళాన్ని, ఆత్మన్యూనతా భావాన్ని ప్రతిబింబిస్తున్నాయని ముజఫరాబాద్‌కు చెందిన మోహసిన్ ముజఫర్ అన్నారు. "మన ఉన్నత సైన్యాధికారే సొంత దేశాన్ని కించపరుస్తూ, ఇతరులను పొగిడితే మన బలం గురించి ఏం సందేశం వెళ్తుంది?" అని ఆయన ప్రశ్నించారు. ఈ వివాదం కేవలం సోషల్ మీడియా విమర్శలకే పరిమితం కాలేదు. పాకిస్థాన్‌లో సైనిక, పౌర ప్రభుత్వాల మధ్య ఉన్న అసమతుల్యత, రాజకీయాల్లో సైన్యం జోక్యం పెరిగిపోవడంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర నిరాశకు ఇది అద్దం పడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలాంటి బాధ్యతారహితమైన వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రతిష్ఠను, ప్రయోజనాలను దెబ్బతీసే "సెల్ఫ్ గోల్స్" లాంటివని వారు అభిప్రాయపడుతున్నారు.ద

## చాతీలో కత్తితో పోలీస్ స్టేషన్‌కు బాలుడు.. పోలీసుల షాక్!

మొదటి పేజి తరువాయి

పోలీసుల కథనం ప్రకారం.. సెంట్రల్ ఢిల్లీలోని ఓ పాఠశాలలో చదువుతున్న 15 ఏళ్ల బాలుడు గురువారం మధ్యాహ్నం పహార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. అతడి చాతీలో కత్తి దిగి ఉండటం చూసి పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. పాఠశాల గేటు వద్ద తన ముగ్గురు స్నేహితులు తనపై దాడి చేసి కత్తితో పొడిచారని బాధితుడు పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు అతడిని వెంటనే తొలుత కళావతి శరణ్ ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు శస్త్రచికిత్స చేసి కత్తిని సురక్షితంగా తొలగించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు దాడి జరిగిన మరు సటి రోజు సాయంత్రం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వయసు 15, 16 ఏళ్లుగా గుర్తించారు. పోలీసుల దర్యాప్తులో ప్రతీకార దాడి కోణాన్ని గుర్తించారు. సుమారు 10-15 రోజుల క్రితం నిందితుల్లో ఒకరిని కొందరు అబ్బాయిలు కొట్టారని, ఆ దాడి వెనుక బాధితుడి హస్తం ఉందని నిందితుడు అనుమానించాడని సెంట్రల్ డీసీపీ నిధిన్ వల్సన్ తెలిపారు. ఈ అనుమానంతోనే పగ పెంచుకుని బాధితుడిపై ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారని పోలీసులు పేర్కొన్నారు. పథకం ప్రకారం స్కూల్ గేటు వద్ద బాధితుడిని అడ్డగించి వాగ్వాదానికి దిగారు. ఒకరు పగిలిన బీరు సీసాతో బెదిరించగా, మిగతా ఇద్దరు బాధితుడిని పట్టుకున్నారు. అదే సమయంలో మరొకరు కత్తితో చాతీలో పొడిచినట్టు విచారణలో తేలింది. నిందితుల నుంచి దాడికి ఉపయోగించిన కత్తిని, పగిలిన బీరు సీసాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై భారతీయ న్యాయ సంహిత కింద హత్యాయత్నం కేసుతో పాటు ఆయుధాల చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు.

## వినాయక నిమజ్జనాల్లో విషాదం.. నీటిలో పడి మొత్తం 17 మంది గల్లంతు

మొదటి పేజి తరువాయి

అలాగే నాందేడ్ జిల్లాలోని గడేగావ్ వద్ద నదిలో ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరిని రక్షించగా, మిగిలిన ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అలాగే నాసిక్‌లో నలుగురు వ్యక్తులు ఇలాంటి విషాదాన్ని ఎదుర్కొన్నారు. నలుగురు నీటిలో మునిగిపోగా.. ఒకరి మృతదేహాన్ని సిన్నార్‌లో కనుగొన్నారు. జల్గావ్‌లో వేర్వేరు సంఘటనల్లో ముగ్గురు వ్యక్తులు గల్లంతవ్వగా వారి కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. థానే జిల్లాలో విగ్రహ నిమజ్జనం సందర్భంగా ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారని, ఇప్పటివరకు వారిలో ఒకరి మృతదేహాన్ని వెలికితీశామని వారు తెలిపారు. మరో సంఘటనలో, అమరావతిలో నిమజ్జనం సందర్భంగా ఒక వ్యక్తి మునిగిపోయాడని భయపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో మొత్తం నలుగురు ప్రాణాలు కోల్పోగా మరో 13 మంది నీటిలో పడి గల్లంతయ్యాడు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తుంది.

## ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి



ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒవైసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఒవైసీ భాయ్‌కి ధన్యవాదాలు" అని రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి తనతో ఫోన్‌లో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరినట్లు ఒవైసీ వెల్లడించారు. హైదరాబాదీ అయిన సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒవైసీ పేర్కొన్నారు. వాస్తవానికి, ఎంఐఎం పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఈ మద్దతు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, "తెలుగు ఆత్మగౌరవం" నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అయితే, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఇంకా ఏ అభ్యర్థికి మద్దతిచ్చేది ప్రకటించలేదు. రాష్ట్రానికి యూరియా కొరతను తీరుస్తామని హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో వ్యాఖ్యానించారు. రాజ్యసభలో బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అధికార టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయేలో భాగస్వాములు కావడంతో తమ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ప్రకటించాయి. అదేవిధంగా, ఏ కూటమిలోనూ లేని వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ మీద శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా, తెలుగు రాష్ట్రాల్లోని పార్టీలు భిన్న వైఖరులతో ముందుకు సాగుతున్నాయి.

## స్థానిక సమరమే లక్ష్యం.. 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించాలని భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నారు. లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సభా నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క పాల్గొని జన సమీకరణ, సభా ఏర్పాట్లపై చర్చించారు. దీనికి కొనసాగింపుగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో మరో ముఖ్యమైన సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు సమీపంలోని కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొంటారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించనున్నారు.



కామారెడ్డి వేదికనే ఎందుకు ఎంచుకున్నారంటే?

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేశారు. ఆ [illegible]లో కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ సభలోనే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య 'బీసీ డిక్లరేషన్' ప్రకటించారు. అధికారంలోకి వస్తే కుల గణన చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఏ వేదికపై అయితే హామీ ఇచ్చారో, అదే వేదికపై నుంచి విజయోత్సవ సభ జరపడం ద్వారా బీసీ వర్గాలకు బలమైన సందేశం పంపవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

## 4 నెలల్లో 40 మంది మృతి.. తురకపాలెంలో మరణాల మిస్టరీ..

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. సోమవారం లోపు తురకపాలెం ఘటనపై పూర్తి స్థాయి నివేదిక కావాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో వైద్య శాఖ అధికారులు సైతం మరోసారి ఇంటింటి సర్వే చేపట్టారు. ప్రతి ఇంటి నుంచి బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేస్తున్నారు అధికారులు. అంతేకాకుండా తురకపాలెంలోని చెరువులో నీటి శాంపిల్స్ ను సేకరించారు.

వరుస మరణాలు.. గ్రామంలో భయం భయం..

తురకపాలెంలో రెండు నెలల వ్యవధిలో 38 మంది వరకు చనిపోయారు. దీంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామస్తులు ఎందుకు చనిపోతున్నారో ఎవరికీ అంతు చిక్కడం లేదు. మరణాల వెనక మిస్టరీ ఆందోళనకు గురి చేస్తోంది. ప్రభుత్వం ఈ మరణాలపై సీరియస్ గా దృష్టి సారించింది. మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయో తెలుసుకునే పనిలో పడింది. ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రంగంలోకి దిగారు. అటు ముఖ్యమంత్రి చంద్రబాబు తురకపాలెం మరణాలపై ఆరాతీశారు. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మరణాలపై సోమవారం లోగా తుది నివేదిక ఇవ్వాలని అధికారులతో చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో




అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామంలో శిబిరాలు ఏర్పాటు చేశారు. గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఇప్పటికే ఇళ్లకు వెళ్లి బ్లడ్ శాంపిల్స్ సేకరించారు. మెలిన్ అనే బ్యాక్టీరియా కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయని వైద్య అధికారులు తెలిపారు.

### అంతుచిక్కని మరణాలు... బొడ్రాయే కారణమా?

బొడ్రాయి కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, అది మూఢ నమ్మకమేనని, దాని వల్ల మరణాలు సంభవించడం లేదని అధికారులు స్పష్టం చేసినా.. గ్రామస్తుల్లో ఆందోళన మాత్రం తొలగడం లేదు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అధికారులు.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించే ప్రయత్నం చేశారు.

## రేవంత్ హామీలు గాలిమాటలే.. గురుకులాలపై హరీశ్‌రావు సూటి ప్రశ్న

మొదటి పేజి తరువాయి

: కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నేనే ఇకనుండి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయని విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని ఆరోపించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024 కి పెంచిన ఘనత





కేసీఆర్ ది అని తెలిపారు. కానీ కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని ఆరోపించారు. గురుకులాలంటే ఎందుకు మీకు అంత చిన్న చూపు రేవంత్ రెడ్డి.. అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడిదప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించాలన్నారు. తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించి, 2500 మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## పదేళ్లుగా వాళ్లను కాపాడుతుంది ఈసీనే.. ఖర్గే సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



కీలకమైన సమాచారాన్ని దాచి పెట్టిందని విమర్శించారు. 2023 కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నుండి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలమైన డేటాను ఇప్పటి వరకు కమిషన్ బయటపెట్టలేదన్నారు. 2023 ఎన్నికల ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టిందని పేర్కొన్నారు. అప్పట్లో దీనివల్ల వేల మంది ఓటర్లు ఓటు హక్కును కోల్పోయారన్నారు. దీనికి సంబంధించిన స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి ఓటు చోరీ వెనక ఉన్నవారిని ఈసీ సమర్థంగా రక్షించిందని చెప్పారు. ఓటు చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడడమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పనిచేస్తుందని తెలిపారు. దానికోసం చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదన్నారు. అప్పుడు కర్ణాటకలో చేసిన విధంగానే ప్రస్తుతం బిహార్‌లో కూడా ఓటు చోరీకి పాల్పడడానికి కేంద్రం, ఈసీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని ఓట్ల చోరీ ద్వారా గెలిచేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలోనే కాకుండా మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఓటు చోరి చేసిందని అన్నారు. త్వరలోనే ఎన్డీఏ డబుల్ ఇంజిన్ సర్కార్ కూలిపోతుందని, ఓటు చోరీకి వ్యతిరేకంగా బిహార్ లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందని అన్నారు.

## దేశ పరోక్ష పన్నుల విధానంలో సరికొత్త శకం

మొదటి పేజి తరువాయి



చివరి వరుసలో కూర్చొని అందరినీ ఆశ్చర్యపరిచారు. దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ప్రభుత్వం చేపట్టిన కీలక సంస్కరణలపై జరిగిన ఈ సమావేశంలో ఆయన ఒక సాధారణ ఎంపీలా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో జీఎస్టీ సంస్కరణలకు మద్దతుగా బీజేపీ ఎంపీలందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలతో దేశ పరోక్ష పన్నుల విధానంలో సరికొత్త శకం మొదలైంది. ఈ మార్పుల ప్రకారం, దేశవ్యాప్తంగా ఇకపై 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన పన్ను శ్లాబులు మాత్రమే ఉంటాయి. అయితే, సిన్ గూడ్స్ (హానికర ఉత్పత్తులు)పై 40 శాతం అధిక పన్ను వర్తిస్తుంది. ఈ సంస్కరణల ఫలితంగా పలు నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. కిరాణా సరుకులు, బట్టలు, పాదరక్షలు, ఎరువులు, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తులు వంటివి చౌకగా లభించనున్నాయి. గతంలో 12 శాతం, 28 శాతం పన్ను శ్లాబుల్లో ఉన్న అనేక వస్తువులను ఈ రెండు కొత్త శ్లాబుల్లోకి మార్చడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ, మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ కింద ఉపశమనం కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఈ మార్పుల వల్ల ప్రజల చేతిలో డబ్బు మిగిలి, కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా వినియోగం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి



జగన్నాథగట్టు వద్ద టిడ్కో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల నివాస అవసరాలతో పాటు సమగ్ర జీవన ప్రమాణాలు కల్పించేందుకే ఈ ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు.

కర్నూలు టిడ్కో గృహాలపై ప్రత్యేక దృష్టి:

జగన్నాథగట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న 3,056 గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఇక్కడ రూ.1 కోటి వ్యయంతో తాగునీటి వసతి, అదనంగా రూ.5 కోట్లు మౌలిక సదుపాయాల కోసం మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. పదెకరాల స్థలాన్ని పరిశ్రమల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా స్థానిక ఉపాధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.

## "అమరావతి మునిగిపోయింది.."

మొదటి పేజి తరువాయి



సీఆర్డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమరావతిలో ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం అమరావతిలో గెజిటెడ్ అధికారులకు 14 టవర్స్ లో 1440 ఇళ్లను నిర్మిస్తున్నారు. టైప్ -1లో 384, టైప్ -2లో 336 ఇళ్లు, గ్రూప్ - డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 లోగా అన్ని టవర్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని, అమరావతిలో రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపుగా పూర్తైందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అమరావతి మునిగిపోయిందని, అక్కడ ఇళ్ల నిర్మాణ పనులు జరగడం లేదని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏసీ రూముల్లో కూర్చుని చూసే వారికి నిర్మాణాల గురించి తెలియని, బయటకు వచ్చి చూస్తే నిజనిజాలేంటో తెలుస్తాయన్నారు. ఎంతమంది నిర్మాణాల్లో పనిచేస్తున్నారో, ఎన్ని కంపెనీలు రన్ అవుతున్నాయో కళ్లు తెరచి చూడాలని సూచించారు. అమరావతి గురించి అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీ కొడతారన్నారు. ఇక రాజధాని నిర్మాణానికి కావలసిన మిగతా భూమిని భూసేకరణ ద్వారా తీసుకునేందుకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు. భూ సేకరణ కంటే భూసమీకరణ వల్లే రైతులకు ఎక్కువ లాభమని తెలిపారు.

## త్రివేణి లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



ఖమ్మం, నేటి శుభోదయ ::: త్రివేణి ప్రైమరీ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను స్కూల్ కి పిలిపించి వారి విశిష్టతను, ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ పిల్లల ముందు వారి గ్రాండ్ పేరెంట్స్



ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ తాతలు, అమ్మమ్మలు, నానమ్మలకు, పిల్లలకు ఉండే బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి మధ్య ఉండే అనుబంధం ముచ్చట గొలుపుతుంది. మనవళ్లు, మనవరాళ్లను వారు చూసుకునే విధానం ముచ్చటేస్తుంది.వారు అల్లరి చేస్తే చాలా ఆనందపడతారు. వారితో కబుర్లు చెబుతారు. వారు చెప్పేది మొత్తం వింటారు. వారికి చిన్న గాయమైనా వారికే తగిలినంత బాధ పడిపోతుంటారు. పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో గ్రాండ్ పేరెంట్స్ తప్పక ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ అలాగే పిల్లల మధ్య ఎమోషనల్ బంధం ఉంటుందని చాలా అధ్యయనాలు వెల్లడించాయిని చెప్పారు. ఇది పిల్లలు అన్ని రకాలుగా ఎదగడానికి ఉపకరిస్తుందని తేల్చాయని వారి మధ్య ఉండే బాండింగ్ వల్ల ఇద్దరికీ ఎంతో ప్రయోజనం ఉంటుందని, చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ, ఆడుకునే వృద్ధుల్లో



వృద్ధాప్యం వల్ల వచ్చే కొన్ని సమస్యలు ఆలస్యంగా కనిపిస్తాయని పిల్లలు కొత్త విషయాలను నేర్చుకునేందుకు వృద్ధులు ఎంతో సాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వైభవం వెల్లటూరు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం





వినుకొండ :- నేటి శుభోదయం. బొల్లాపల్లి మండలం - వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు అయినా కల్వకుంట చంద్రశేఖర్ గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా స్థానికంగా ఉన్న పాత్రికేయులు సింహాచలం , చైతన్య , శివ , వాసవి క్లబ్ వైభవం వెల్లటూరు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైభవం వెల్లటూరు ప్రెసిడెంట్ గజవల్లి వెంకటసుబ్బయ్య , సెక్రటరీ అరవపల్లి వెంకట సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కోట శీను , మరియు వాసవి క్లబ్ సభ్యులైన కజ్జాయం లక్ష్మీనారాయణ , మరియు గజవల్లి చిన్న పేరయ్య , కోట వెంకటేశ్వర్లు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో ఉండవలసిన గ్రంధం ప్రతి ఒక్కరు చదవ వలసిన గ్రంధం సామాన్యుడి హక్కులు

### ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మనం నరసింహ మాదిగ.



రాజేంద్రనగర్,సెప్టెంబర్7(నేటి శు భోదయ):ప్రతి ఇంటిలో ఉండవలసిన గ్రంధం ప్రతి ఒక్కరు చదవ వలసిన గ్రంధం సామాన్యుడి హక్కులు పొందు పరచబడిన గ్రంధం మాట్లాడే హక్కు..భావ ప్రకటన హక్కు జీవించే హక్కు..వ్యాపారం చేసే హక్కు..దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు..చదువుకొనే హక్కు..ఉద్యోగం చేసే హక్కు..నడిచే హక్క ఉందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నరసింహ మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యమైన జీవితం అనుభవించే హక్కు.. ఇలాంటి ఎన్నో హక్కులను భారత దేశంలో ఉన్న పౌరులందరికి సమానంగా కల్పించబడ్డాయి.అవి ఏమిటి?.వాటిని ఎలా పొందాలని ఆయన సూచించారు.సామాన్యుడు తన మీద ఈ సమాజం చేస్తున్న దాడుల నుండి రక్షణ ఎలా పొందాలని ఆయన కోరారు.ఇలాంటి వివరాలు..విశ్లేషణలతో సమగ్రంగా మీకు అందిస్తున్న వారు "మన రాజ్యం పబ్లికేషన్స్ "పూర్తి వివరాలకు "9704256167 " కి కాల్ చెయ్యండి పోస్ట్ ద్వారా మీ ప్రతిని పొందలని ఆయన సూచించారు.



## ఖమ్మం నగరంలో ఒకే రోజు ఆర్.పి.వి. నాలుగు నూతన కమిటీల నియామకం

### యువతలో పెరిగిన జోష్, ఆర్పీవి సంస్థ ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ కి పెరుగుతున్న ఆదరణ

### వేణుగోపాల్ నగర్ 56 వ డివిజన్, నూతన కమిటీ నియామకం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ నూతన కమిటిల నియామకాల జోరు హోరెత్తు తోంది. ఓవైపు చిరుజల్లులు వర్షం, మరోవైపు ఇతర కార్యాల బిజి షెడ్యూల్ వున్నప్పటికీ నూతన కమిటీల నియామకాల జోరు తగ్గడం లేదు. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో కమిటీలు హోరెత్తుతున్నాయి. ముఖ్యంగా ముస్లిం మైనారిటీ యువత, ముస్లిం ప్రజానికం ఆర్ పి వి సంస్థలో తమ భాగస్వామ్యంతో సంస్థ శాంతియుత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో మేము సైతం అంటూ కదం త్రొక్కుతూ హమ్ సబ్ ఏక్ హై అంటూ ముందుకుసాగుతున్నారు.వేణుగోపాల్ నగర్ అధ్యక్షులుగా ఎండి అప్జల్ పాషా, కార్యదర్శిగా ఖాదర్, గౌరవ సలహాదారులుగా సయ్యద్ సుజా (సదర్), ఎస్ కె. ఖాదర్ భాయ్, ఏస్ కే మౌలాలి, ఉపాధ్యక్షులుగా జాకీర్, సహాయ కార్యదర్శిగా ఎస్ కే నాగుల్ పాషా, కోశాధికారిగా నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మౌలాలి, మీరా సాహెబ్, ఎస్కే ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై డ్వామా ఏపీడీగా శ్రీనివాస విశ్వనాథ్




కాకినాడ, నేటి శుభోదయ ::: పదోన్నతిపై మారేడుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ను అల్లూరు సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ డ్వామా ఏపీడీగా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం రంపచోడవరం ఎంపీడీఓగా కూడా శ్రీనివాస విశ్వనాథ్ సేవలు అందిస్తున్నారు. ఏలూరు జిల్లాకు డీపీఓగా సేవలు అందించి మారేడుమిల్లికి బదిలీపై వచ్చిన శ్రీనివాస విశ్వనాథ్ గత సంవత్సర కాలంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం విశేష సేవలు అందించి అందరు మన్ననలు పొందారు. ఎంపీడీఓగా విధులు జాయిన్ అయినా కాలం నుండి వరుసగా 12 నెలలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణిలో మారేడుమిల్లి మండలాన్ని జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిపి రికార్డు సృష్టించారు. దేశంలో ఆస్పిరేషన్ బ్లాకుకు ఎంపిక కాబడిన మారేడుమిల్లి మండలాన్ని విద్యా, వైద్యం, పౌష్టికాహారం, సుస్థిర ఆర్థిక ప్రగతి తదితర అంశాలలో రాష్ట్రంలో ప్రధమస్థానంలో, దక్షిణ భారతదేశంలో ఎనిమిదో స్థానంలో నిలిపి ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి కారణమైనందుకు "నీతి అయోగ్ జాతీయ పురాష్కారాన్ని" అందుకున్నారు. ఎంపీడీఓగా శ్రీనివాస విశ్వనాథ్ సేవా కాలంలో పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్స్ బలోపేతం, పీసా చట్టం అమలు, ఆది కర్మయోగి ఆదివాసీ గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారీ, జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు అందించడం, యోగాంధ్రా తదితర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు విశేష కృషి చేసి ఉన్నత అధికారుల నుంచి పురస్కారం అందుకున్నారు. మారేడుమిల్లి మండలంలో పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా గిరిజనులు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని 'హోమ్ స్టే ప్రణాళికలు' తయారీకి కృషి చేసిన శ్రీనివాస విశ్వనాథ్ ప్రజా అధికారిగా ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది నిరుపేదలకు ఇస్తున్న సామాజిక భద్రతా పథకానికి 'ఎన్టీఆర్ భరోసా' పేరును సూచించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్న శ్రీనివాస విశ్వనాథ్ మాజీ సైనికుడు కూడా. శ్రీనివాస విశ్వనాథ్ గతంలో పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలలో సేవలు అందించి వరదల సమయంలో రైతులకు దానా సహకారం, గ్రామాలలో మద్యపానం నిషేధం కోసం మహిళలకు ఉద్యమ సహకారం, ఉపాధి కల్పనలో యువతకు, ఎస్సీ ప్రాంతాలలో త్రాగునీరు, వర్షా కాలంలో వృత్తి కోల్పోతున్న నేతన్నలకు ప్రభుత్వ అండగా ఉండాలని, వాడబలిజలకు సముద్ర వర్తక వ్యాపారాలలో రాయల్టీ ఇవ్వాలని, వెనుబడిన కులాలు, మాజీ సైనికుల సంక్షేమం, పేదలకు కోసం ఇలా అన్నీ వర్గాల ప్రజలకు చేరువుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో విశేష సేవలు అందించి పిఠాపురం నియోజకవర్గం ప్రజల ప్రశంసలు పొందారు. అనంతరం పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల డీపీఓగా, ప్రకాశం, బాపట్ల జిల్లాల ఈడీ ఎస్సీ కార్పొరేషన్ గా అత్యుత్తమ సేవలు అందించి ప్రభుత్వ నుంచి ప్రశంసలు అందుకున్నారు.

# "తుదివరకు తుమ్మలే- అభివృద్ధే ప్రధానం"

### "తుమ్మల రాజకీయ జీవితానికి ప్రజల మనోగతం" సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్, ఖమ్మం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఐదు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని స్వాగతించారు ఖమ్మం జిల్లా ప్రజలు. పాలేరు నుండి పర్ణశాల వరకు తుమ్మల చేసిన అభివృద్ధే దీనికి ప్రధాన కారణం అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత, నాయకుల సమన్వయ లోపం,అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రజాసేకరణ చేపట్టగా అన్ని అంశాలు ప్రక్కన బెట్టి ప్రముఖంగా తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తావన చెప్పటం విశేషం. పార్టీ ఏదైన ప్రభుత్వం పనితీరు ఎలా ఉన్నా తుమ్మల అభివృద్ధి ఈ జిల్లా మరువలేనిది , విడదీయలేనిది అని అన్నారు. విచిత్రం ఏమిటంటే వయస్సు తో సంభందం లేకుండా జీవించి ఉన్నంత వరకు తుమ్మల ఖమ్మం జిల్లా పజలకు ప్రజాసేవలో ఉండాలని ప్రజలు కోరుకొంటున్నారు. అభివృద్ధి అంటే తుమ్మలతోటే అది సాధ్యం అని బలమైన ముద్ర ప్రజల మనస్సులో నాటుకుపోయింది. ఆ ముద్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంది. ప్రజల మాటలలో విశ్వాసం మెండుగా కనిపించింది. వారసత్వ రాజకీయం కంటే తుమ్మల శాశ్విత ప్రజానాయకుడిగా జిల్లా ప్రజలు తుమ్మలపై నమ్మకం పెంచుకొన్నారు. తుమ్మలకు ప్రత్యామ్నాయం కూడ ప్రజలు ఊహలోకి కూడ ఊహించటంలేదు.దీనికి బలమైన కారణం వారి ఐదు శతాబ్దాలు నిబద్ధతగల మచ్చ లేని రాజకీయ జీవితం. జిల్లా కోసం వారు తపించిన తీరు ,రైతాంగ నీటి మట్టివాసనను ముద్ధగా మలిచిన వైనం రైతుల గుండెల్లో తుమ్మల రహదారుల రహదారిని పరిచింది. ఎడారిలో నీటిని పుట్టించి నెర్రెలు చాచిన నేలను నీటితో కాలువలను పారించిన తీరు రైతు కళ్ళల్లోకి నీటి ధారను నింపింది. ఆ ఆనందమే ప్రజా అభిప్రాయ సేకరణలో తుమ్మలపై అభిమానం కట్టలు తెంచుకొని మాట్లాడేలా చేసింది. అభిమానం, గుండెల్లో గూటుకట్టుకొన్న తీరు బైటపడింది. ఇంతటి అభిమానానికి,ఆదరణకు చివరకు జీవించి ఉన్నంత కాలం తుమ్మల ఖమ్మం జిల్లా రాజకీయాలలో ప్రజా ప్రతినిధిగా ,ప్రజా సేవకుడిగా తుది శ్వాస వరకు ఉండాలని ప్రజలు కోరుకోవడానికి జిల్లా ప్రజలకు బలమైన కారణమే ఉంది. రాజకీయ ప్రభావితం యన్ టి ఆర్ అయినప్పటికీ చంద్రబాబు నాయుడు విజన్ తుమ్మల రాజకీయ జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. తుమ్మల అభివృద్ధి చంద్రబాబు నోట ఖమ్మం బహిరంగ సభలో చెప్పడం తెలుగు దేశం శ్రేణులను తుమ్మలపై అభిమానం పెంచుకొనేలా చేసింది.ఇది ఒక కారణమైతే తుమ్మల సుదీర్ఘ కాలం తెలుగు దేశం లో పనిచేయడం వలన తెలుగుదేశం అభిమానులు తుమ్మల నుండి ఆ బందాన్ని తెంచుకోలేక పోతున్నారు. వారు ఏపార్టిలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా తుమ్మల మావాడు అనే భావనతో ఇప్పటి కి ఉండటం ఇది తుమ్మల అదృష్టం గా భావించవచ్చు. రాజకీయ జీవితంలో ఇది ఒక కోణం అయితే మరొక కోణం అభివృద్ధి సత్తుపల్లి నుండి పాలేరు వరకు, పాలేరు నుండి పర్ణశాల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నలుదిక్కులా తుమ్మల కాలుమోపని నేల లేదు. కాలానుగుణంగా చేయని అభివృద్ధి లేదు.దాహం తీరడానికి బోరింగ్ పంపులనుండి ఓవర్ హెడ్ ట్యాంకుల వరకు ప్రజల గొంతు తడపటానికి తుమ్మల తపించిని తీరు మరవలేరు. అనేక పథకాలు ప్రజల చెంతకు చేర్చిన భగీరథుడు మన తుమ్మల అనే అభిప్రాయం కలిగి ఉన్నారు ప్రజలు. అంతే కాదు మట్టి రోడ్డు నుండి తారు రోడ్డువరకు డొంక రోడ్డులో పొలాకు హైవేలో తిరుగుతున్న తీరు ప్రజలకు కళ్ళకు కనిపిస్తుంది.నక్సలైట్ ప్రభావిత ప్రాంతం ఇల్లందు,గుండాల వరకు రోడ్డు వేసిన రాజకీయ నాయకుడు తుమ్మల. అంతే కాదు ఖమ్మం జిల్లా సుదీర్ఘ మార్గంలో చర్ల ,వెంకటాపురం, పేరూరు,ఛత్తీస్ గడ్ వరకు కారడవులను చీల్చుకుంటూ రహదారుల నిర్మాణం తుమ్మల ఆలోచనకు దర్పణం. భద్రాచలం ముంపు నుండి కరకట్టతో ప్రాణం పోసిన ధన్యజీవి తుమ్మల. చెంతనే చెరువు ఉన్న చింతతప్పని పాలేరు ప్రజలకు భక్తరామదాసుకు రూపకల్పన చేసి ఎడారిలో ఉన్నటువంటి తిరులాయపాలెం మండలం లో రోహిణి కార్తెలో చెరువు లు నింపిన అపర భగీరదుడు తుమ్మల.అంతటితో ఆగకుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు ప్రజల పాదాలు కడుగుతా ఉమ్మడి ఖమ్మంజిల్లా లో పది లక్షల ఎకరాలకు నీరందించి ఖమ్మం జిల్లా రైతాంగం కళ్ళలో ఆనందం చూడటమే నా జీవిత ఆశయం అని ఆదిశగా పావలు కదిపి దశల వారిగా నీటిని పరవళ్ళు తొక్కించి పొలాలకు నీటిని తరలిస్తున్న తీరు ప్రజల ఆనందం కళ్ళారా చూస్తున్నాము. ఇది రానున్న రెండు ఏళ్ళలో పూర్తి దశకు చేరుకొంటుంది . తుమ్మల జీవిత ఆశయం నెరవేరుతుంది అని ప్రజలు రైతులు ప్రగాఢ విశ్వాసం తో ఉన్నారు. పాలేరు లో చేసిన ప్రయత్నం మరోసారి ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం లో రూపకల్పన చేసి సుమారు 32 చెరువులు నింపే కార్యక్రమం నకు శ్రీకారం చుట్టి సఫలీకృతం అయి తన నియోజకవర్గ ప్రజల కళ్ళలో ఆనందం నిండేలా చేశారు.ఇది ఏరాజకీయ నాయకుడు చేయని భగీరథ ప్రయత్నం అందుకే తుమ్మల అపర భగీరథుడనే నామకరణం సొంతం చేసుకొన్నారు. ఖమ్మం పట్టణ రోడ్ల విస్తీర్ణం , మహానగరం దిశగా పట్టణ సందరీకరణ కొరకు ఖమ్మంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి. మున్నేరు, మెడికల్ కాలేజ్,జిల్లా కేంద్ర ఆసుపత్రిలో మెరుగైన సేవల కొరకు కృషి, ఇంటి గ్రేట్ పాఠశాల, స్వామి నారాయణ విద్యా సంస్థలు , తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్యాత్మిక కేంద్రం,ఖమ్మం పట్టణం చుట్టు రింగురోడ్డు వలయం రానున్న వందేళ్ళ ప్రజాఅవసరాలు తీర్చే విధంగా దూరదృష్టితో తుమ్మల దార్శికతకు దర్పణం. అందుకే కాబోలు జిల్లా ప్రజలు తుమ్మల నిండు నూరేళ్ళ బ్రతకాలి అని జీవితకాలం తుమ్మల ప్రజాసేవకుడని రాజకీయాలకు అతీతంగా ప్రజలు కోరుకొంటున్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి ఉచిత పాడే వితరణ



యాడికి సెప్టెంబర్ 07 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయం తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా తమ సేవలు కొనసాగిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి తన వంతు సహాయంగా స్టీల్ పైపులతో పాడెను దానం ఇవ్వడం జరిగిందని బండారు బాలకృష్ణ తెలియజేశారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి సభ్యులలో ఒకరైన నిచ్చెనమెట్ల చంద్రశేఖర్ 8000 రూపాయలతో ఈ పాడెను తయారుచేసి ఇవ్వడం జరిగింది. చుట్టుపక్కల పల్లెలకు వెళ్ళినప్పుడు అక్కడ చనిపోయిన వారు బంధువులు పాడే కట్టెల కోసం పడుతున్న ఇబ్బందులు చూసి స్టీల్ పైపులతో పాడె చేయించడం జరిగిందని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు నిచ్చెనమెట్ల చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ పాడె ను ఉచితంగా ఎవరైనా వాడుకోవచ్చని ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు చింతా నరసింహ పాల్గొన్నారు..

## ఓంకార్ చారి ట్రబుల్ ట్రస్టు సౌజన్యంతో!...

### జైహనుమాన్ బోట్ ద్వారా గోదావరి పరివాహక గ్రామాల్లో!...



వి.ఆర్.పురం,సెప్టెంబర్7(నేటి శు భోదయ ప్రతినిధి): వరరామచంద్రాపురం మండలంలోని చొక్కనపల్లి, (కొత్తూరు), కల్తూనూరు గ్రామాలలో జై హనుమాన్ బోట్ ద్వారా గోదావరి మీదుగావెళ్లి ఓంకార్ చారిట్రబుల్ట్రస్ట్ఆధ్వర్యంలో కూరగాయలు ఇవ్వడంజరిగిందని,ఓంకార్ ట్రస్టు చైర్మన్ ఎన్. బి.బాలస్వామి, తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సి.హెచ్,రాజేష్,సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, ఎం.పి.టి.సి, వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్పులి సంతోష్ కుమార్, పోడియం శ్రీరామూర్తి,ముత్యాల శ్రీనివాస రావు,సోడే మల్లయ్య,ఎస్ వెంకటేశ్వర్లు, వై ఆనంద్,పెట్టా శివ,తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శలు భవిష్యత్తు ప్రణాళికలు!...

### వై.సి.పి.పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ!...





వి.ఆర్.పురం,సెప్టెంబర్7(నేటి శుభోదయ ప్రతినిధి): ముంపు గ్రామాల సందర్శించి వరద బాధితులను పరామర్శించడం గత ప్రభుత్వంలో వరద బాధితులకు అందిన సహాయం సహకారాలు ప్రస్తుత పరిస్థితుల్లో వరద బాధితులసమస్యలు తెలుసు కొనేందుకు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఆనంతబాబు, సోమవారం 8 తారీకున వరరామచంద్రాపురం, మండలంలో మాజీ శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి తో కలిసి పర్యటిస్తారని జిల్లా నాయకులు చిక్కాల బాలకృష్ణ, ఒక ప్రకటనలో వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.అధికారంలో ఏంటో మనకు తెలుసు అధికారంలో ఉన్నప్పుడు మన సేవలు ఏలా చేశామో చూశారు. ప్రతిపక్షంలో ఉన్నాం. గట్టిగా మాట్లాడి కార్యకర్తలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. సోమవారం పరామర్శలు అనంతరం కార్యకర్తలతో,నాయకులతో ముఖ్యమైన అభిమానులతో సమావేశం ఉంటుందని తెలిపారు. చింతరేగుపల్లి, పత్తిపాక, గుండుగూడెం,తుష్టివారిగూడెం,గ్రామాల ప్రజలు కదిలిరావాలని పిలుపునిచ్చారు. శ్రీరామగిరి, అన్నారం,ఉమ్మడివరం, కార్యకర్తలు సమావేశంలో పాల్గొనాలని, మండల వ్యాప్తంగా ఉన్నవై.సి.పి, పార్టీ అభిమానులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈ ప్రచారకార్యక్రమంలో మండల కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలకు పెన్షనర్లు సిద్ధంకండి

### రేపు ఎస్టిపిఏటి జిల్లా సమావేశం -ఎస్టిపిఏటి నేత పరిశపుల్లయ్య



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యమాలు,పోరాటాలతో పెన్షనర్లు సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, రాబోయే కాలంలో ఉద్యమాలకు, పోరాటాలకు పెన్షనర్లు సిద్ధం కావాలని ఎస్టిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. ఆదివారం ఖమ్మం నగరంలో గల కృషిభవన్ లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి పరిశ పుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ మంగళవారం ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరం(దుగ్గినేని సత్యనారాయణరావు హాల్)లో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశం పెన్షనర్ల ప్రధాన సమస్యలను చర్చిస్తుందని, ఉద్యమాలు, పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను చిన్నచూపు చూస్తున్నదని, పెన్షనర్ల బకాయిల చెల్లింపు, పెండింగ్ డి. ఆర్. మంజూరు, పిఆర్సి అమలు, పెన్షనర్లకై ప్రత్యేక డైరెక్టరేటు, నగదు రహిత హెల్త్ కార్డులతో వైద్యం తదితర డిమాండ్లు గురించి జిల్లా కౌన్సిల్ చర్చిస్తుందని పరిశ పుల్లయ్య తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఉపాధ్యక్షులు బి కృష్ణకుమారి, పెదమళ్ళ సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, పి వీరభద్రరావు, పీవిఆర్కే ప్రసాదరావు, బెల్లం రాధాకృష్ణ, కామారపు శ్రీనివాసరావు, నాగెల్లి యుగంధర్, యం. మల్లిఖార్జున రావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగిన గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుంది

**- ఎఫ్ ఆర్ సి గౌరవాధ్యక్షుడు బెజవాడ రవిబాబు**



మధిర, నేటి శుభోదయ ::: మధిర ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ( ఎఫ్ ఆర్ సి) ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా ఎంపికైన వై ప్రభాకర్, సుగ్గల రామకృష్ణా రావులకు ఘనసన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఫ్ఆర్సి గౌరవాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి మాట్లాడుతూ మధిర మండల విద్యా రంగానికి విశేష సేవలు అందించిన ఎంఈఓ వై ప్రభాకర్, పాఠశాలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఎస్ రామకృష్ణారావుల సేవలు కొనియాడారు. నిరంతర శ్రమ, అంకితభావం ఉన్నట్లయితే ఎంతటి కఠిన లక్ష్యం అయినా సులువుగా చేరుకోవచ్చని తెలిపారు. ఎఫ్ఆర్సి కమిటీ సభ్యులు ఇరువురికి ఒకేసారి జిల్లాస్థాయి అవార్డులు రావడం ఎఫ్ఆర్సికే గర్వకారణంగా పేర్కొన్నారు. ఇండోర్ స్టేడియం నిర్వాహకులు వై చిన్ని మాట్లాడుతూ మధిరలో ఇండోర్ స్టేడియం తీసుకొని రావడంలో ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ కీలక పాత్ర వహించిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ గతంలో టీవీఎమ్ ఉన్నత పాఠశాలలో షటిల్ కోర్ట్ నందు పాల్గొన్న ఎఫ్ ఆర్ సి క్రీడాకారులందరూ తిరిగి ఇండోర్ స్టేడియంకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ జిల్లాస్థాయి అవార్డులు సాధించిన ప్రభాకర్, రామకృష్ణలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎఫ్ ఆర్ సి మెంబెర్స్ ఆధ్వర్యంలో ఎంఈఓ వై ప్రభాకర్ కు ఉపాధ్యాయులు రామకృష్ణలకు ఘన సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్సి సభ్యులు, ఉపాధ్యాయులు వీరయ్య ఎమ్మెస్సార్, వినయ్, రాకేష్, శ్రీధర్, రెడ్డి, లక్ష్మణ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## బారసాల కార్యక్రమం లో చిన్నారిని ఆశీర్వదించిన సత్తుపల్లి ఎమ్మెల్యే



నేటి శుభోదయ దినపత్రిక సెప్టెంబర్ 7 సత్తుపల్లి ప్రతినిధి సత్తుపల్లి పట్టణం - తోట వెంకట్రావు విధి లో కాకర్లపల్లి రోడ్ హరివిల్లు సత్యనారాయణ, హరివిల్లు రమణ గారి ముద్దుల మనవరాలు బారసాల వేడుక కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన.... ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు కమల్ పాషా, సుదీర్,సుజాత,హారిక, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు

## భద్రాచలం రామాలయం మూసివేత



భద్రాచలం, నేటి శుభోదయ ::: చంద్ర గ్రహణం కారణంగా భద్రాచలం రామాలయం తలుపులను ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు మూసివేశారు. గ్రహణానికి ముందే స్వామి వారికి నిర్వహించాల్సిన అన్ని సేవలను పూర్తి చేశారు. సోమవారం తెల్లవారు జామున ఆలయ తలుపులు తెరిచి, సంప్రోక్షణ అనంతరం సుప్రభాతం, ఆరాధన, నివేదన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 7.30 నుంచి స్వామి వారి దర్శనానికి భక్తులకు అనుమతి ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి దామోదర్ తెలిపారు.

## 9న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్**

**ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 25 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జెడ్పిటిసి వారీగా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల జాబితా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దీనిపై జిల్లా స్థాయిలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సెప్టెంబర్ 8న సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమావేశం ఏర్పాటు చేశామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లింగవరం మాజీసర్పంచ్ రామలింగారెడ్డి ఆకస్మిక మృతి



గుడివాడ, సెప్టెంబర్ 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) వైసీపీ నాయకులు లింగవరం గ్రామ మాజీ సర్పంచ్ గాదిరెడ్డి రామలింగారెడ్డి ఆకస్మిక మరణం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి కొడాలి నాని, కొడాలి నాని కుటుంబ సభ్యులు. వైసీపీ నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, పాలడుగు రాంప్రసాద్, గొర్ల శీను,పెయ్యల ఆదాము, కందుల నాగరాజు రామలింగారెడ్డి గారి మరణం పార్టీకి తీరని లోటు ఆయనతో అనుబంధం మర్చిపోలేనిది. ఆయన కుటుంబంలో నేను ఒకడిని పితృ సామానుడిని కోల్పోవడం చాలా బాధాకరం. పార్టీకి ఆయన చేసిన సేవలు ఏనలేనివని వారి కుటుంబ సభ్యులకు కొడాలి నాని ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# రైతులకు కావాల్సిన యూరియా అందిస్తాం ఆందోళన చెందాల్సిన అవసరంలేదు

**కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ**



మచిలీపట్నం సెప్టెంబర్ 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : జిల్లాలో రైతులకు అవసరమైన అంత యూరియాను సప్లై చేస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ రైతులతో అన్నారు.ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ , సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పామర్రు, గూడూరు, మండలాల్లో పర్యటించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రైతులతో మాట్లాడుతూ వారికి యూరియా సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడుగగా వల్లూరు పల్లి గణేష్, కాకి నాగేంద్రరావు తదితర రైతులు మాట్లాడుతూ యూరియా సరిపడా రావడం లేదని, ఎండలు కావడంతో వాతావరణం మారడంతో కలుపు మొక్కలు తీయుటకు ఒక కట్ట యూరియా వాడుతున్నామని, అందువలన ఎకరాకు కనీసం 3 కట్టల యూరియా అవసరం ఉందన్నారు. దీనిపై ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ శాస్త్రీయంగా ఎకరాకు 2 కట్టల యూరియా సరిపోతుందని, 3 కట్టల యూరియా కావాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేయలేదన్నారు. అధికంగా యూరియా వాడటం వలన పంట నష్టమే కాకుండా భూసారం కూడా దెబ్బతింటుందని రైతులకు హితవు చెప్పారు. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా గత సంవత్సరం కంటే ఒక లక్ష మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా రైతులకు సరఫరా చేశామన్నారు. యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బంది కలగకుండా గ్రామాల్లోనే పంపిణీ చేస్తున్నామని, ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సొసైటీల ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఇంకా ఎంత యూరియా కావాలి అని ప్రత్యేక కార్యదర్శి అడుగగా రైతులు సమాధానం చెబుతూ వరి పైరు చివరి దశలో ఉందని, ఇంకా ఒక ఎకరాకు మూడో డోసు ఒక బస్తా యూరియా అవసరముందన్నారు. ప్రస్తుతం 1,775 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇంకనూ 400 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని మండల వ్యవసాయ అధికారి శివ నాగమని కార్యదర్శికి వివరించారు. రైతులు ఈ మధ్య యూరియాని కలుపు మందుతో కలిపి ఎక్కువగా వాడడం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇటీవల చెప్పారని, ఎక్కువ వాడితే ఆరోగ్యంతో పాటు, భూసారానికి మంచిది కాదని స్పష్టం చేశారు. వచ్చే రబీ పంట కాలంలోనైనా కొంతవరకు రైతుల్లో మార్పు రావాలన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం అనేదే కాకుండా వరి పంట వేసే ముందు ఎరువుల రహిత సేద్యం చేపట్టాలని ఇదివరకు జీలుగా అనే ఒకే పంటను వేసే వారని, అలా కాకుండా 20 లేదా 30 రకాల విత్తనాలను చల్లి పంటలు పండిస్తే భూసారం పెరుగుతుందన్నారు. దాంతో రైతుకు ఆదాయం పెరగడమే కాకుండా ఎరువులు, నత్రజని వంటివి అవసరం లేదన్నారు. అనంతరం ప్రత్యేక ముఖ్య కార్యదర్శి గూడూరు మండలం ఆకులమన్నాడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సందర్శించి అక్కడి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా యూరియా ప్రభుత్వం సరఫరా చేసినప్పటికీ ఇంకా అవసరం ఉందంటున్నారు తేడా ఏమిటని రైతులను ప్రశ్నించగా రైతులు అంకం సోమరాజులు, శంకరు తదితరులు సమాధానం చెబుతూ గతంలో నాట్లు వేసేవారమని రెండు మూడు కట్టలు సరిపోయేదన్నారు. ప్రస్తుతం వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం, వర్షాలు లేకపోవడం, కలుపు ఎక్కువగా ఉండడంతో 4 కట్టల యూరియా అవసరం వస్తుందన్నారు. అంతేకాకుండా ఒకసారి నాటిన తర్వాత వర్షాలు లేక ఎదుగుదల లేదని పంట దెబ్బతినడంతో మరల నాట్లు వేయాల్సి వచ్చిందన్నారు. దీంతో అధికంగా యూరియా వాడకం జరిగిందన్నారు. ప్రస్తుతం ఒకసారి మాత్రమే యూరియా కట్టలు సరఫరా చేశారన్నారు. ఇంకా రెండు లోడ్ల యూరియా అవసరముందని సరఫరా చేయాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ రైతులందరికీ యూరియా సరఫరా చేస్తామని, ఎవరు కూడా మూడో డోసు కావాలని ముందుగానే తీసుకునేందుకు ఆత్రుత చూపవద్దని, ఎలాంటి ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. అనంతరం కార్యదర్శి రైతులతో ఇక వారికి నమ్మకం కలిగిందా అని అడగడంతో వారు మాట్లాడుతూ రైతులు మాట్లాడుతూ అధికారులందరూ వచ్చి చెప్పారు కాబట్టి తమకు పూర్తి నమ్మకం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. యూరియా పొందిన రైతులందరి నుండి ఈ కేవైసీ ఎలాంటి జాప్యం లేకుండా తీసుకుంటున్నారా లేదా అని, ఐఎఫ్ఎంఎస్ లో తాజాగా వివరాలు నమోదు చేస్తున్నారా లేదా అని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, సొసైటీ కార్యదర్శి పెన్నేరు రామకృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు రైతుల బయోమెట్రిక్ చేసుకుంటున్నామని కార్యదర్శి వివరించారు. ఈ పర్యటనలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, ఉయ్యూరు ఆర్డీఓ బి.ఎస్ హేలా షారోన్, డి ఎల్ డి ఓ రాజేష్, వ్యవసాయ శాఖ ఏడి మనిధర్, స్వర్ణలత, ఏవో శాంత, మండల వ్యవసాయ అధికారి శివ నాగరాణి, వి ఏ ఏ షబానా, ఆకులమన్నాడు గ్రామ సర్పంచ్ ఎండి రఫీ, సొసైటీ చైర్మన్ ఏ శివాజీ, కార్యదర్శి పెన్నేరు రామకృష్ణ, వి ఏ ఏ సుష్మ పలువురు రైతులు పాల్గొన్నారు.

# యూరియా నిరంతరం సరఫరా అవుతుంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ**



గన్నవరం, సెప్టెంబర్ 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : జిల్లాల యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని యూరియా నిరంతరం సరఫరా జరుగుతుందని రైతులు ఏమాత్రం ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులతో అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో వివిధ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా కలెక్టర్ ఎక్కడికక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడి యూరియా స్థితిగతులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. యూరియా నిరంతరం కొనసాగుతుందని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. ఇంకా యూరియా లోడ్లు వస్తున్నాయని, సరఫరా నిరంతరం కొనసాగుతుందని హామీ ఇస్తూ జిల్లా కలెక్టర్ వారిలో నమ్మకాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఇదే సమయానికి 27 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశామన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఇప్పటికే అంతకుమించి యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా గన్నవరం మండలం పురుషోత్తపట్నం లో రైతులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నక్క శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ తమ ప్రాంతంలో కొంతమంది ఇప్పటివరకు ఒక కోటా యూరియా కూడా రాలేదని, మరి కొంతమందికి రెండో కోటా రావాల్సి ఉందని కలెక్టర్కు వివరించారు. ఎకరాకు 3 కట్టల యూరియా అవసరముందని రైతులు కలెక్టర్కు తెలిపారు. కొంతమంది రైతులు కాని వారికి కూడా యూరియా పంపిణీ చేశారని ఫిర్యాదు చేశారనీ , ఒక ఎకరా ఉన్న రైతుకు 50 ఎకరాలు ఉన్న రైతుకు ఒకే విధంగా ఒక యూరియా బస్తాను ఇస్తే ఎలా సరిపోతుందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సోమ మంగళవారాల్లో యూరియా లోడ్ లు సరఫరా అవుతుందని, అందులో నుంచి వారికి కేటాయించడం జరుగుతుందన్నారు. రైతులందరికీ యూరియా తప్పకుండా సరఫరా చేస్తామని, ఎవరు కూడా ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా నిల్వ అందుబాటులో ఉన్నాయని ఇంకా అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు యూరియాను జిల్లాకు తెప్పిస్తున్నామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పినట్లుగా ఎకరాకు రెండు బస్తాల యూరియా సరిపోతుందనీ, అంతకుమించి వినియోగిస్తే పంట నష్టపోవడమే కాకుండా భూసారం కూడా దెబ్బతింటుందని కలెక్టర్ రైతులకు వివరించారు. కొండపావులూరు గ్రామం వెళ్లే మార్గంలో ఊర చెరువు నుండి నీరు పొంగి లో లెవెల్ కాజ్వేపై నీరుపారుతూ రాకపోకలకు ఇబ్బంది కలుగుతూ ద్విచక్ర వాహనాలు జారి పడిపోయి వాహనదారులకు దెబ్బలు తగులుతున్నాయని, ఈ ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పురుషోత్తపట్నంలో ముస్తాబాద్ వెళ్లే రహదారులు భవనాల రహదారి పక్కన ఉన్న కాలువ మట్టి కోతకు గురై మట్టి తొలగిపోతుందని రానున్న రోజుల్లో రహదారి దెబ్బ తినే అవకాశం ఉందని గ్రామానికి చెందిన నాయకులు మోహన్ రావు జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి యూరియా సరఫరా, వాడకంపై రైతులకు వివరిస్తున్నారా లేదా సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉంగుటూరు మండలం పెద్దఔటుపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎకరాకు ఎన్ని యూరియా కట్టలు వాడుతున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు మధు సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ తమకు ఎగరాకు మూడున్నర కట్టల యూరియా అవసరం ఉందని ఇప్పటివరకు ఒక కట్ట సరఫరా చేశారన్నారు. ఇంకా యూరియా సరఫరా చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఆదివారం రాత్రి సోమవారం మరో రెండు లోడ్లు యూరియా రానుందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. తదుపరి పెదవుటుపల్లె గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మెగా అవుట్రిచ్ కార్యక్రమం సజావుగా జరిగిందా లేదా అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇందులో భాగంగా రైతులకు యూరియా సరఫరాపై సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి వివరించి ఆందోళన చెందవద్దని చెప్పారా లేదా అని జిల్లా కలెక్టర్ కూడా ఇంటింటికి తిరిగి రైతులు మరీదు శివయ్య భార్య నాగమణి, పడమట శ్రీదేవి, సింహాద్రి సుబ్బారావు లతో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బంది వచ్చి చెప్పారని రైతులు జిల్లా కలెక్టర్ తో చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎకారాకు ఎన్ని బస్తాల యూరియా అవసరం ఉందని, ఇప్పటివరకు ఎన్ని బస్తాల యూరియా వేశారని కలెక్టర్ రైతులను అడుగగా వారు మాట్లాడుతూ తాము ఎకరాకు కనీసం 3 బస్తాల యూరియా వేస్తామని ఇప్పటివరకు ఒక బస్తా మాత్రమే సరఫరా చేశారని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఇంకా 2 యూరియా బస్తాలు సరఫరా చేయాలని వారు కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని సోమ, మంగళవారాల్లో మరో రెండు లోడ్లు వస్తున్నాయని ఎవరు కూడా ఆందోళన చెందవద్దనీ, ధైర్యంగా ఉండాలని, ఓపిగ్గా సమాధానం చెప్పారు. దీంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ బాపులపాడు మండలం వీరవల్లి, కానుమోలు గ్రామాల్లో కూడా ఇంటింటికి తిరిగి ఔట్రీచ్ కార్యక్రమాన్నీ సచివాలయ సిబ్బంది సరిగా నిర్వహించారా లేదా రైతులతో విచారించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, గన్నవరం వ్యవసాయ శాఖ ఏడి సునీల్ కుమార్, గన్నవరం, తహసీల్దారు శివయ్య, ఉంగుటూరు ఎంపీడీవో ప్రసాద్, బాబులపాడు తహసిల్దారు మురళీకృష్ణ, మండల వ్యవసాయ అధికారి శివప్రసాద్, పురుషోత్తం పట్నం సర్పంచ్ మాదాల రోహిణి, పెదవుటుపల్లి సొసైటీ కార్యదర్శి లోకేశ్వరి వి ఏ నాగేంద్రబాబు, తదితర అధికారులు, అనధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల అన్నదానానికి ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ 1,085 కేజీల బియ్యం వితరణ....



**జై బోలో మహారాజుకీ జై జై!....**

చింతూరు ఆగస్టు 7(నేటి శుభోదయ ప్రతినిధి): అన్నీ దానాల కెల్లా అన్నదానంగొప్పదని తనవంతు సహాయంగా విలీన ముంపు మండలాలలో గణేష్ ఉత్సవాలకు ప్రముఖఆయుర్వేద వైద్యులు జె.కె.సి.టి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు జమాల్ ఖాన్,1,0 85 కేజీల బియ్యాన్ని(25. కేజీల బియ్యం బ్యాగులు. 74) నాలుగు మండలాల్లో జరుగుతున్న వినాయక ఉత్సవాల అన్నదానానికి అందజేశారు. భాష ఏదైనా భావం ఒక్కటేనని కులమతాలకుఅతీతంగా భావించి అడిగిన వారికి లేదనకుండా అన్ని విధాల సాయం చేస్తూ అందరి మనోభావాలను గౌరవిస్తూ సమస్త జనులశాంతికి ప్రయోజన కారిగా ఉండే ఎటువంటి పనిలోనైనా తాను ముందు ఉంటానని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్, అనేక సందర్భాల్లో రుజువు చేశారు. చింతూరు మండలకేంద్రంలోని బి.సి కాలనీలో 25 కిలోల 8 బ్యాగులు,సినిమా హాల్ సెంటర్లో 8 బ్యాగులు, గొల్ల బజార్ లో 4 బ్యాగులు,కుమ్మూరు గ్రామంలో 2, కొత్తపల్లి 4,చట్టి ఆటో స్టాండ్ 3,పేగ పంచాయతీలో 4, శబరి ఒడ్డు 6, ఏడుగురాళ్లపల్లి 2, చూటూరు 1, ఎర్రంపేట 5, కల్లేరు 2, బొడ్డుగూడెం 2, ఏ.జీ కోడేరు 2, గూడూరు 2, ఎస్టీ కాలనీ 6, నిమ్మలగూడెం 6, విఆర్ పురం మండలం మెయిన్ రోడ్డు 2, హైస్కూల్ రోడ్డు 1, రాజుపేట కాలనీ 1, ధర్మ తాళ్లగూడెం 1, వడ్డీ గూడెం 2, ఎటపాక మండలం గుండాల ఎటపాకలో 6 బ్యాగులను అందజేశారు. మొత్తం 74 బ్యాగులను గణేష్ ఉత్సవానికి గాను అన్నదానానికి భక్తులకు సమకూరేలా అందజేశామని వివరించారు.జై బోలో మహారాజ్ కీ జై, జై,జై,!....



## కార్పొరేట్ శక్తుల మోజులో మోడీ : కొండపర్తి గోవిందరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్పొరేట్ శక్తుల మోజులో వ్యవసాయ రంగాన్ని దివాలా తీర్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. ఆదివారం ఖమ్మం స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా రైతు సంఘం సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. దిగుమతులు 11 శాతం సంకాన్ని రద్దు చేయటం భారతదేశ వ్యవసాయ రంగం లో ఉన్న రైతులను ఆర్థికంగా నష్టపోయే పరిస్థితిని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. పంటలకు చట్టబద్ధమైన మద్దతు ధర కోసం వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు దేశవ్యాప్తంగా ఎస్కేయం ఆధ్వర్యంలో రైతాంగం ఉద్యమాలకు సిద్ధమవుతున్నారని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఈనెల 10 వ తేదీన ఉదయం 10 గంటలకు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో ఎస్ కె ఎం ఆధ్వర్యంలో జిల్లా రైతుల సదస్సును నిర్వహిస్తున్నట్టు వారి పేర్కొన్నారు. ఈ సదస్సు కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నుండి రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ పద్మ లు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడికంటి వెంకటరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి, జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు ఏపూరి రవీంద్రబాబు, జిల్లా రైతు సంఘం కార్యదర్శులు, ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పావులూరి మల్లికార్జున్ రావు, పి వెంకట నరసయ్య, పుచ్చకాయల సుధాకర్, మార్గం శ్రీనివాసరావు, దొబ్బల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి

## రవాణా శాఖ కమీషనర్ సురేంద్రమోహన్




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చు కున్నప్పుడే జీవితములో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ పేర్కొన్నారు. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ అనుబంధ ప్రజ్ఞా వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో ఖమ్మం ట్రాస్మా సహకారంతో ఆదివారం విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జీవితంలో ఏ స్థాయిలో ఉన్న జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను ఎన్నటికి మర్చిపోకూడదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సమాజం పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలని తెలిపారు. ఇతర దేశాలతో పోల్చినప్పుడు మన భారతదేశంలో జీవన విధానానికి చాలా ప్రత్యేకత ఉందని మనమంతా కృతజ్ఞతా భావంతో ప్రత్యేక పౌరులుగా కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా జిల్లా అధ్యక్షులు జి కాంతారావు, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ బోర్డు సభ్యుడు దేవకి వాసుదేవరావు, ప్రజ్ఞా వికాస తరంగిణి సభ్యులు దేవకి రూపాదేవి, ట్రాస్మా బాధ్యుడు బోడేపుడి కిరణ్, సర్వజ్ఞ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ నాగేంద్ర కుమార్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికలో అవకతవకలు

## తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కోసం ఎంపిక చేసిన జాబితా తప్పులు తడకగా ఉందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విమర్శించింది. ఆదివారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంపిక ప్రక్రియ లోపభోయిష్టంగా ఉందని వైరా, కల్లూరు, సింగరేణి, వేంసూరు, ఖమ్మం అర్బన్,కామేపల్లి మండలాల్లో ఎంపిక ప్రక్రియ సరిగా జరగలేదని , గత సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించిన విద్యాశాఖ అవార్డులు ఇవ్వకుండా నిరుత్సాహానికి గురిచేసిందని, అవార్డుల కోసం దరఖాస్తు చేయుటకు అవకాశం కల్పించలేదని, 11 మంది దరఖాస్తు చేశారు వారికి కూడా అవార్డులు ఇస్తున్నామని ప్రకటించడంలోని హేతుబద్ధతను ప్రశ్నించారు. సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించలేదని, కనీసం ఉపాధ్యాయ సంఘాలను కార్యక్రమానికి ఆహ్వానించలేదని, జిల్లా విద్యాశాఖ ఒంటెత్తు పోకడలను విడనాడాలని జిల్లా కమిటీ సూచించింది. తప్పులు జరిగాయని గ్రహించిన విద్యాశాఖ తప్పులు సరిదిద్ది అవార్డులు ఇవ్వాల్సి ఉండగా వైరా మండల ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వక పోవడంలో ఉన్న ఔచిత్యమేమిటని ప్రశ్నించారు. కొన్ని పాఠశాలల్లో పాత వారికి, కొన్ని పాఠశాలల్లో నూతనంగా విధుల్లో చేరిన వారికి అవార్డులు ఇచ్చారని ప్రక్రియ అంతా లోపభూయిష్టంగా జరిగిందని తెలియజేశారు. ముఖ్యమైన ప్రాథమిక విద్యారంగం నుండి యస్జీటి, వ్యాయామ ఉపాధ్యాయులను తక్కువ సంఖ్యలో గుర్తించడం ఉపాధ్యాయులను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని, వివిధ గురుకుల పాఠశాలల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులను అవార్డుల ఎంపిక కోసం గుర్తించకపోవడం సరి కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షమీ, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్, ధర్మసోత్ నాగేశ్వరరావు, సురేష్, నరసయ్య, రామారావు, వలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ప్రజా ఉద్యమ నేత జియావుద్దీన్ ఆకస్మిక మృతి

## ఘన నివాళులర్పించిన టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలు





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయ ప్రజా ఉద్యమ నేత జియావుద్దీన్ ఆకస్మిక మృతికి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలు ఘన నివాళులర్పించి సంతాపాన్ని తెలియజేశారు. జియావుద్దీన్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా ,జిల్లా ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యులుగా ఉపాధ్యాయులకు, ప్రజలకు జీవితకాలం సేవలందించారని ,పేద ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని ఆయన సేవలను స్మరించనైనది. సంస్మరణ సభలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్ మాట్లాడుతూ బలమైన ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడంలో జియావుద్దీన్ కృషి అనన్యసామాన్యమైనదని తెలియజేశారు.ఆదివాసి గిరిజన బిడ్డలకు విద్య నందించి అనేకమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, గిరిజన సంక్షేమ శాఖలో అనేక పాఠశాలల్లో పనిచేసి గ్రామస్తుల అభిమానాన్ని చూరగొన్నారని, ప్రాజెక్టు అధికారులు సైతం జియా కృషిని గుర్తించి ఎక్కడ పాఠశాల బాగు చేయాలన్నా అక్కడికి జియా ను డిప్యూటేషన్ పై పంపించి పాఠశాలలను సరైన



దారిలో పెట్టే విధంగా కృషి చేశారని, రిటైర్ అయిన తర్వాత ప్రజా జీవితంలో అడుగుపెట్టి అనేక పోరాటాలు నిర్వహించారని, జెడ్పీ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని, మంచి ప్రజా ఉద్యమ నేతను కోల్పోవడం బాధాకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు దుర్గాభవాని, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ నాయకులు నున్నా నాగేశ్వరరావు, మచ్చ వెంకటేశ్వర్లు , పొన్నం వెంకటేశ్వరరావు, సోమయ్య విక్రమ్, సాయిబాబు ,సరళ, హైమావతి యుటిఎఫ్ నాయకులు రాజు, రాజశేఖర్ రెడ్డి ,మల్లారెడ్డి, శాంతి, రంజిత్ భద్రాద్రి, మహబూబాద్, జనగామ వరంగల్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల బాధ్యులు వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 10న జరిగే జిల్లా,రైతు సదస్సు ను జయప్రదం చేయండి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం



వైరా , నేటి శుభోదయం ::: బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలు ప్రతిఘటించేందుకు ఈనెల 10 న ఖమ్మంలో ఎస్ ,కే, ఎం ఆధ్వర్యంలో జరిగే జిల్లా రైతులు సదస్సును పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు దొబ్బల కృష్ణ , వైరా మండల రైతు సంఘం అధ్యక్షులు కొండా రామకృష్ణలు పిలుపునిచ్చారు. రెబ్బవరం గ్రామంలో బండారుపల్లి ముత్తయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతుల పంటలకు సరిపడా సంపూర్ణంగా యూరియా ఎరువు ను కేంద్ర ప్రభుత్వం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వలంకొండ శ్రీనివాసరావు, తాటికొండ ల సూర్యం, మేడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్కే ఇమాంబి ,ఎస్.కె కాసిం తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా గణేష్ నిమజ్జనాలు

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర

## నృత్యాలతో ఆనందోత్సవాలతో నిమజ్జనం



వైరా, నేటి శుభోదయ ::: నవరాత్రులు ముగిశాయి ఘనంగా పూజలందుకున్న బొజ్జ గణపయ్య గంగమ్మ గుడికి చేరాడు శనివారం ఆదివారం వైరా మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన వేడుకలు కన్నులు పండుగ జరిగాయి శోభాయాత్ర అట్టహాసంగా సాగగా భాజా భజంత్రీలు డప్పు చప్పుడు భజనలతో వీధులు మారుమోగాయి. భక్తులు బాణాసంచా కాలుస్తూ రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనంద ఉత్సవాలతో గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. భక్తులు తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న గణపయ్య గంగమ్మ గుడి లోకి చేరాడు వైరా మండలంలో గ్రామాల్లో వైరా మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నిమజ్జనం శోభాయాత్ర అత్యంత ఘనంగా కోలాహలంగా జరిగింది. వైరా గాంధీ చౌక్ శ్రీ



వరసద్ధి వినాయక మందిరం గాంధీ నగర్ బ్రాహ్మణపల్లి శాంతినగర్ లీలా సుందరయ్య నగర్ షిరిడి సాయిబాబా మందిరం రేచర్ల బజార్ హనుమాన్ బజార్ బీసీ కాలనీ మండల ప్రజా పరిషత్ ఫిషెస్ కాలనీ ప్రాంతంలోని ప్రతి వార్డులో దాదాపు 47 విగ్రహాలను శోభాయాత్రతో నిమజ్జనం చేశారు. వైరా పట్టణంలో శనివారం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం వినాయక విగ్రహాలను ఆయా గ్రామాల్లో చెరువుల్లో నిమజ్జనం చేశారు. లడ్డు పాటలు నిర్వహించారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారు. వినాయక సమితి పర్వదినం సందర్భంగా గణపతినవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షించాలని 8 అడుగులఎత్తైన మట్టిబాల గణపతికి 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా పూణేవాయిద్యాలతో కోలాటం నృత్యాలతో శోభాయాత్ర చేపట్టారు . శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఆర్యవైశ్య సంఘం వనమా విశ్వేశ్వరరావు, ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డుపాటను ఒకలక్ష5వేలరూపాయలకుప్రముఖ వ్యాపారులు కొల్లారాంబాబు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాసవియూత్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ 8 అడుగుల ఎత్తైన మట్టిబాలగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టిగణపతులను పూజించాలని కోరారు. 11రోజులపాటు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలు నిర్వహించి శోభాయాత్ర ద్వారా నిమజ్జనం చేయటం మంచి శుభ పరిణామాన్ని అన్నారు. ప్రజలు సిరి సంపదలతో పాడి పంటలతో సిరి సంపదలతో సుభిక్షంగా ఉండాలని ఆ గణపయ్య దీవెనలతో రాష్ట్రం సర్వోత్ర ముఖాభివృద్ధితో నిలవాలని రాందాస్ నాయక్ అన్నారు. గణపతి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు కమిటీ నిర్వాహకులకు అందాలని కోరారు వైరా సోమవారం నల్లచెరువు ప్రాంతంలో ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాటును వైరా ఎస్పై సీఐ మున్సిపల్ కమిషనర్ అధికారులు నిమజ్జనం కోసం తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు సూచనలతో శోభాయాత్ర నిర్వహించారు. వైరాలో నిమజ్జన కార్యక్రమం మతసామరస్యంతో శాంతియుత వాతావరణంలో పరిపూర్ణంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘంమండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఎంద్రపూడి శంకర్, కొణతాలపల్లి సుజిత్, నూకల అన్నపూర్ణ, రాయల అన్నపూర్ణ, మిట్టపల్లి మహాలక్ష్మి, మిట్టపల్లి అనురాధ, మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదరావు, కొప్పు రావూరి ఝాన్సీ, రాయపూడి రజిని, రాయల రోజా, రంగ సింహాద్రి, రంగా ఝాన్సీ, దొడ్డ సుధాకర్, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి వెంకటరమణ, కొనతాలపల్లి సుబ్బారావు, సుజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, సెక్రెటరీ రంగా సత్యనారాయణ, రంగా వాసవి, గజ్జల కృష్ణమూర్తి, గజ్జల మణి, నాళ్ళ నాగమల్లేశ్వరి, నాగేశ్వరరావు, కోశాధికారి మాదినేని లక్ష్మణరావు, విగ్రహ దాతలు వనమా శేఖర్ సునీత దంపతులు, వై బుచ్చి రామారావు, వై శ్రీదేవి, షేక్ పాషా, మోదుగు లక్ష్మయ్య, షిరిడి సాయిబాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, సెక్రటరీ లగడపాటి బోస్, కోశాధికారి తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, మిద్దే సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్







మాదినేని సునీత నిమజ్జనం చివరి రోజు అన్ని మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ ఆర్యవైశ్య మండల సంఘం ఆర్యవైశ్య యూత్ ప్రముఖులు పాల్గొన్నారు.

# పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం తప్పనిసరి

## విశ్వ శాంతికి మనమంతా పునాది వేద్దాం

## ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి

## ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి, ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మి, మస్జిద్ నిర్మాణ నిర్వాహకులు సయ్యద్ షఫీ, పెద్దలు ఘని లకు ఘన సత్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం తప్పనిసరి అని, ప్రతి ముస్లిం కుటుంబం పవిత్ర గ్రంథం ఖురాన్ ను ప్రేమించాలని, అల్లాహ్ కే ప్యారే నబీ, ప్రవక్త మహమ్మద్ (స . అ. ) చూపిన మార్గంలో పయనిస్తూ తల్లిదండ్రులకు సేవలు చేయాలని ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి అన్నారు. ఖురాన్ ను చదవడం, నేర్చుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి ఇహ, పరలోక సాఫల్యం పొందుతాడని, ఎదుటి



వారికి ఆదర్శంగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. నగరంలోని రఘునాథ పాలెం మండలం పువ్వాడ ఉదయం ఉదయ్ నగర్ ప్రాంతంలో గల నూతన మస్జిద్ ఎ అబ్బాస్ మస్జిద్ ప్రారంభోత్సవం, ఇస్లాం ధార్మిక అంశంలో రెండు రోజుల ఇస్లాం ధార్మిక వర్క్ షాప్ లో



వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన మస్జిద్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో ప్రతి ఒక్కరు, యువత 5 పూటల నమాజును ఆచరించాలని, విశ్వశాంతి కోసం మనమంతా పునాది వేద్దామని కోరారు. నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటుపడుతున్న సందర్భాలను మనం గమనిస్తున్నామని, చెడు, వ్యసనాలను పారద్రోలాలంటే కేవలం నమాజులతో, ఆధ్యాత్మిక చింతనతో కూడిన ప్రవక్త చూపిన మార్గాలతోనే సాధ్యం అవుతుందని వారన్నారు. ప్రవక్త చూపిన సంప్రదాయాలను నిర్లక్ష్యం చేయకూడని, ప్రతి వ్యక్తి తన జీవిత చరమాంకాన్ని గుర్తెరిగి ఇకపై ఇస్లాం సూచించిన పద్ధతుల ప్రకారం జీవించడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నేటితరం పిల్లలకు ఉర్దూ మీడియం పాంత్యాంశాల బోధన తప్పనిసరి అని వారన్నారు. ఇస్లాం మదర్సాలను ప్రోత్సాహించి, అరబ్బీ, ఉర్దూ బోధనలను విశ్వవ్యాప్తం చేయడంలోనూ, వారికి శిక్షణను అందింప చేయడంలో చిన్నారుల తల్లిదండ్రులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఇస్లాం మదర్సాలు, నూతన మస్జిద్ ల నిర్వాహకుల కృషి వారి త్యాగం వృథా కాదని, అల్లాహ్ తాలాహ్ వద్ద కచ్చితంగా తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి ప్రసంగాలు, సందేశాలు తిలకించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు జిల్లాలైన మహబూబాబాద్ సూర్యాపేట నల్గొండ, పొరుగు రాష్ట్రంలో గల వత్సవాయి, నందిగామ, జగ్గయ్యపేట హైదరాబాద్ ప్రాంతాల నుంచి ముస్లిం మైనార్టీ ప్రజలు తండోపతండలుగా తరలివచ్చి రెండు రోజులపాటు జరిగిన వర్క్ షాప్ లో పాల్గొన్నారు..

ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హర్షద్ అలీ కాస్మి ప్రసంగానికి ముస్లిం మైనారిటీ ప్రజలు మంత్రముగ్ధులై మహమ్మద్ ప్రవక్త చెప్పిన మార్గంలో పయనించేందుకు సంసిద్ధమై కంకణ బద్దులమవుతామని ముక్తకంఠంతోనే నినదించారు.

ధార్మికవేత్త పెద్దలకు ఆర్ పి వి. ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శు భాకాంక్షలు

ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి, ముఫ్తీ అబ్దుల్ రాహుఫ్ ఖాన్ ఖాస్మి, మస్జిద్ నిర్మాణ నిర్వాహకులు సయ్యద్ షఫీ, పెద్దలు ఘని లకు ఘన సత్కారం

ఇస్లాం ధార్మిక రెండు రోజుల వర్క్ షాప్ ను పురస్కరించుకొని పువ్వాడ ఉదయ్ నగర్ ప్రాంతంలో నూతన మస్జిద్ ఎ అబ్బాస్ మస్జిద్ ప్రారంభోత్సవం సందర్భంగా ధార్మిక వేత్తలకు, ముఫ్తీలకు, మస్జిద్



నిర్మాణ నిర్వాహకులను శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం నాలుగో డివిజన్ పాండురంగాపురం నాలుగవ డివిజన్ ప్రాంత మస్జిద్ ఎ ఫర్హాన్ గౌరవ సలహాదారులు యాసీన్, టూ టౌన్ కమిటీ బాధ్యులు అల్లా బఖష్, మోమినన్ ప్రాంత అధ్యక్షులు నూరుల్ హక్ , మోమినన్ ప్రాంత గౌరవ సలహాదారులు ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.



## చైతన్య యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి నిమజ్జనం

**ముఖ్య అతిథులుగా యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి. ఎస్ఐ మధు.**

**అన్నదాన కార్యక్రమం**

**పెద్ద లడ్డు 50 వేల 616 రూపాయలు కైవసం.**

**చిన్న లడ్డు 20వేల ఒక వంద రూపాయలు పలికింది.**



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 7: యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో వినాయకుని నిమజ్జన అన్నదాన కార్యక్రమం పాల్గొన్న సిఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల జ్ఞానం వస్తుంది. యువత వినాయకుడిని ఆదర్శంగా తీసుకొని చెడు అలవాట్లవైపో వెళ్లకూడదని సూచించారు. ప్రజలందరూ సుభిక్షంగా వినాయకుడి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని భగవంతుడిని కోరారు. అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాద దాతలుగా మస్కు సత్తయ్య కుటుంబ సభ్యుల సమేతంగా గణేష్ ని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు వినాయకుడి యొక్క అన్నదాన మహా ప్రసాదంగా భక్తులు మండపం వద్ద పలహారాన్ని తీసుకొని సంతోషించారు. వినాయకుడి చేతిలోనే పెద్ద లడ్డు వేలంపాటలో మస్కు రాములు 50వేల 616





రూపాయలకు కైవసం చేసుకున్నారు, అదేవిధంగా చిన్న లడ్డు 20వేల 1వంద రూపాయలకు, చెక్క ఎల్లయ్య వేలంపాటలో దక్కించుకున్నారు. తదనంతరం గణేశుడి నిమజ్జన యాత్ర సుభిక్షంగా సాగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గణేష్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పులగల శ్రీను, మచ్చ అరుణ్, కొండ్ర శివ, జోగు సత్యం, గండు మహేష్, కుంటూర శంకర్, తొట్ట కృష్ణ, కొండ్ర క్రాంతి కుమార్, వినోద్, జోగు మహేష్, కోండ్ర శంకర్, మస్కు శేఖర్, కొండ్ర శీను, మస్క సురేష్ ,చెక్క రమేష్ ,కొండ చిన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఛలో కందుకూర్... ఎర్ర గణేష్ మాదిగ

**పెన్షన్ దారుల సన్నహాక మహాసభను విజయవంతం చేద్దాం**

**మహేశ్వరం మండల్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ పిలుపు**




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 8వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కందుకూరు నియోజకవర్గ కేంద్రంలో పెన్షన్ పెంచాలి, అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభ విజయవంతం కోసం మహేశ్వరం మండలం, గట్టుపల్లి , కల్వకోల్ గ్రామలలో గ్రామపంచాయతీ ఆవరణ ముందు పెన్షన్ దారుల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ అధ్యక్షత వహించగా, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ మాదిగ పాల్గొని ప్రసంగించడం జరిగింది. పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పెంచరు..? అడగాల్సిన వాళ్లు అడగరు.. ఇదెక్కడి అన్యాయం చేయూత పెన్షన్ 4వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి 22 నెలలు కావోస్తున్న ఇచ్చిన మాటను అమలు చేయకుండా పెన్షన్ దారులైన పేద వర్గాలకు ద్రోహం చేస్తున్నాడని ప్రకటన.పెన్షన్ పై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నెరవేర్చకపోతే లక్షలాది మంది చేయూత పెన్షన్ దారులతో ప్రభుత్వంపై ప్రత్యేక్ష యుద్ధాన్ని కొనసాగిస్తామని, వారినీ 21 నెలలుగా మోసం చేస్తున్న వారికి పెన్షన్ దారుల శక్తి ఏంటో ఉద్యమ రూపంగానే చూపిస్తామని హెచ్చరిక. ఈ కార్యక్రమంలో గ్రామ పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మహేందర్ మాదిగ,

గ్రామ పెన్షన్ దారుల పేర్లు:

పెంజర్ల నరసింహ, శివరాజ గౌడ్, బక్కని సత్తయ్య, శాంశిరీ సునీల్, ఎర్ర యాదమ్మ, కొండని భూదేవి, పెంజర్ల సాయిలమ్మ, కటికే అండాలు భారీఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పాల్గొన్నారు

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి ఘనంగా వీడ్కోలు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 7: మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొన్న గణపయ్యకు 9 నవరాత్రులు పూర్తి చేసుకున్న, సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు.యూత్ సభ్యులు మాట్లాడుతూ,గత 19 సంవత్సరాల నుండి ఫ్రెండ్స్



యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని పెట్టడం జరుగుతుంది.రాబోయే సంవత్సరం ఘనంగా గణపతిని నెలకొల్పి బ్యాండ్ బజాలతో ఊరేగించనున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం లడ్డు కొట్టంల నరసింహ 40 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు.చిన్న లడ్డు ఆసన్న గారి భాష 17 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కొట్టంలో మహేందర్ ,జి శ్రీకర్ సాయి,శివ,చింటూ,సతీష్, బన్నీ,ఈ శ్రీనివాస్,నగేష్ ,సృజై,సన్నీ,మహి,శంకర్ ఆంజనేయులు,ప్రవీణ్ ,రాకేష్ ,సిద్ధు,వంశీ ,మహేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వివి పాలెం కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాక



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథ పాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామంలో సోమవారం జరిగే అభివృద్ధి పనులకు శంకుస్థాపన కు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు రానున్నట్లు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. ఆదివారం వి వి వెంకటాయపాలెం గ్రామంలోని మూడు కోట్లతో బీసీ వెల్ఫేర్ హాస్టల్, రూ 30 లక్షలతో పశు సంవర్ధక శాఖ హాస్పిటల్ పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన స్థలాలను మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శంకుస్థాపన భూమి పరిశీలన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాపా భూచక్రం, కిల్లారి రమణ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వృతుల కంటే ఉన్నతమైన వృత్తి విద్యే

## అవార్డుల్లో జిల్లా అధికారులనే తప్పు దోవ పట్టించిన వైనం

ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాజంలో అన్ని వృతుల కంటే ఉన్నతమైన వృత్తి విద్యే అని చెప్పక తప్పదు. అయితే ఇటీవల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇచ్చే అవార్డులలో జిల్లా స్థాయి అధికారులనే తప్పు దోవ పట్టించిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంవత్సరం విద్యా శాఖలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలను ఎప్పటి వలే కాకుండా గత విద్యా సంవత్సరం లో పదవ తరగతిలో ఫలితాలను పరిగణనలోకి తీసుకొని ఏక్కువ రిజల్ట్, ఎక్కువ మార్కులు, విషయ వారిగా ఆరు సబ్జెక్టు లలో అందరి విద్యార్థుల సరాసరి మార్కుల ఆధారంగా మండలానికి ఒకరు చొప్పున మొత్తం ఎనిమిది అవార్డులకు ఎంపిక చేయాలని సంకల్పించింది. అంతేకాకుండా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకోవడానికి కృషి చేసిన వారికి కూడా ఆ విభాగంలో అవార్డులు ఇవ్వాలని నిర్ణయం చేసి, అన్ని మండలాలలోని విద్యాశాఖాధికారును లిస్ట్ లు పంపాలని ఆదేశించారు. ఆ వెంటనే మండల విద్యాశాఖాధికారులు, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ సందేశాన్ని చేర్చి, వారి పాఠశాలలలో గత విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్టు లలో సరాసరి మార్కులను పంపమని కోరారు. సమాచారం ఆయా పాఠశాలలలోనే ఉండటం వలన ఖమ్మం జిల్లా వైరా మండలం గల గరికపాడు ప్రధానోపాధ్యాయుడు ఇక్కడే అక్రమాలకు తెర లేపాడు. తమ పాఠశాలలోని విద్యార్థులకు వచ్చిన సరాసరి మార్కులను (అక్రమంగా అవార్డులను పొందాలని) పెంచి చూపించాడు.

ఈ రకంగా చేయడం వలన తమ పాఠశాలకే అవార్డులు వస్తాయని కుతంత్రం చేసాడు.

అన్ని ఉన్నత పాఠశాలల నుంచి వచ్చిన రిపోరను కన్సాలిడేషన్ చేసి మండలం నుండి జిల్లాకు పంపారు. రెండు రోజుల తరువాత జిల్లా విద్యాశాఖాధికారి మండలాల వారీగా అవార్డుల లిస్టును పెట్టారు.లిస్ట్ విడుదల అయన తరువాత వివిధ ఉన్నత పాఠశాల లోని విషయ ఉపాధ్యాయులు జరిగిన అన్యాయాన్ని గమనించారు. వెంటనే గమనించి జిల్లా అడిషనల్ కలెక్టర్, విద్యాశాఖాధికారి డాక్టర్ శ్రీజ దృష్టికి తేవడం జరిగింది. కానీ తను ఈ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా, వైరా మండల విషయోపాధ్యాయులకు అవార్డులు ఇవ్వనని చెప్పారు. అన్యాయం చేసిన వారికి ఇబ్బంది ఏమీ లేకపోయినా, సంవత్సరం అంతా కష్టపడి అవార్డు రావలసిన వారికి అన్యాయం జరిగింది. జిల్లా అధికారులకు తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన వారిని శిక్షించాలి కానీ, అర్హులకు అవార్డు ఇవ్వక పోవడం సరైన నిర్ణయం కాదు. ఆ ప్రధానోపాధ్యాయుడు వేలమంది ఉపాధ్యాయులకు గత ఇరవై సంవత్సరాలుగా శిక్షణా కార్యక్రమాలు ఇస్తూ వస్తున్నారు. స్టేజి ఎక్కితే సుద్దులు చెప్పే వీరు, తమ దాకా వచ్చే సరికి సుద్దులు మరచిపోయారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లనే తప్పుదారి పట్టించిన వారి మీద క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలి కానీ, ఏ తప్పు చేయని ఉపాధ్యాయులకు ఆవేదన మిగిలించ కూడదు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, విద్యాశాఖాధికారి సత్వరమే నిర్ణయం తీసుకొని అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలతో పాటు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటేనే, మిగిలిన అక్రమ మార్గంలో పయనించే ఉపాధ్యాయులుకు హెచ్చరిక జారీ చేసిన వారు అవుతారు అని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నేడు పులిచెర్ల మండలంలో యూరియా పంపిణీ

పులిచెర్ల, సెప్టెంబర్ 7,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం, పులిచెర్ల, కల్లూరు,దేవలంపేట, వెంకటదాసరపల్లి, దిగుపోకలవారిపల్లి, కావేటిగారిపల్లి రైతు సేవ కేంద్రాలలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేయనున్నట్లు ఏవో లీలాకుమారి తెలిపారు. యూరియా కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు మరియు భూమి పట్టాదారు పాసు పుస్తకము జిరాక్స్ తీసుకొని సమీప రైతు సేవా కేంద్రం వద్దకు రావాలని ఆమె కోరారు.

## కన్నుల పండుగగా చండీశ్వర్ యూత్ గణేష్ నిమజ్జనం.

**ఆరుట్లలో ఒగ్గు కళాకారుల విన్యాసాలతో నిమజ్జన ఉత్సవాలు.**

**లడ్డు వేలంలో రూ.82 వేలు మొదటి లడ్డు రూ.41 వేలు రెండవ లడ్డు పలికిన ధర.**





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 7: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన చండీశ్వర్ యూత్ వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి, తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారులు, సంప్రదాయ వేషాధారణతో వినూత్న విన్యాసాలతో కళాకారుల, ఆట పాటలతో జనాలను అలరించారు.లడ్డు వేలంపాటలో మొదటి లడ్డును రూ 82 వేలు,రావుల బీరప్ప తీసుకోగా ,రెండవ లడ్డు 41 వేయి చిందం బుచ్చయ్య తీసుకున్నారు. ఉత్సవాలను తిలకించడానికి ప్రజలు వేలాదిగా తరలి రావడంతో ప్రధాన రోడ్లు స్థంభించాయి.

## రాక్ స్టార్ యూత్ గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కోలాన్ గూడా గ్రామంలో.. లంబోధరుకి శోభాయాత్రలో ఆడపడుచుల సందడి**

**రాక్ స్టార్ యూత్ గణపయ్య ఆశీస్సులు కొలన్ గూడ ప్రజాల అందరిపై ఉండాలి**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలనుగూడ గ్రామం లో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ గణపతి స్వామి మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నవరాత్రి పూజలు అందుకున్న గణపతి స్వామి నిమర్జనం వేడుకలు ఈ సందర్భంగా యువకులు ఆటపాటలతో గణపతి స్వామి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో 2025 లడ్డు గ్రహిత, రసూరి జ్యోతి కరణ్ గొరికల అనిత - బీరప్ప (మాజీ వార్డు మెంబర్)2025 విగ్రహ దాతలు కొంపల్లి సంధ్య- బాల్ రాజు 2024 లడ్డు గ్రహిత, గౌర మాధురి బీరప్ప 2025 లడ్డు దాతలు రాక్ స్టార్ యువజన సంఘం పి.ప్రశాంత్ గౌడ్, ఆర్.వేణుకుమార్, బి. శ్రీకాంత్,జి.శ్రీను,ఆర్ శ్రీధర్, బి.ప్రశాంత్,ఆర్.సాయికిరణ్, జి.అరవింద్, ఎస్డి.జమాల్ బి.సాయిరెడ్డి, ఎ.శివకుమార్,ఎ.రఖీ గ్రామ గోరికెళ్ల బీరప్ప, రాసూరి కరణ్, గౌర బీరప్ప,పోతురాజు మహేష్ గౌడ్, కోడూరి జంగయ్య, గౌర శ్రీశైలం, బండ శ్రీసెల్లం,పోతురాజు యాదయ్య, పోతురాజు లక్ష్మయ్య, గౌర శేఖర్, రాసూరి శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి,పోతురాజు శేఖర్ గౌడ్,మదునూరి రావేంద్ర,రసూరి శ్రీను,బుడెడ్డ శ్రీశైలం,కోపెల్లి బాలూరాజ్, జ్యోతి. రసూల,అనూష. పోతురాజ్,రితిక రసూల,గిరిజ రసూల,లావణ్య గౌర,అనూష గౌర,మాధురి గౌర,అనూష పోతురాజ్,సబిత బుదిధ,పద్మ కోడూరి,శ్రీలత మధునూరి, మానస. గోరికలా, కేతమ్మ,. తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## పామాయిల్ ఫ్యాక్టరీ బ్రేక్ డౌన్ పై తుమ్మల ఆరా

**ఫ్యాక్టరీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లోని ఆయిల్ ఫెడ్ కి చెందిన పామాయిల్ ఫ్యాక్టరీ తరచుగా ఫ్యాక్టరీ బ్రేక్ డౌన్ పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆరా తీశారు. ఆదివారం ఉదయం 7 గంటలకే మంత్రి ఫ్యాక్టరీ నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరుచు గా యంత్రాలు ఎందుకు మరమ్మత్తులకు గురవుతున్నాయి అని అధికారులను అడిగితెలుసుకున్నారు. పామాయిల్ రైతుల లుతీసుకొచ్చే గెలలు దిగుమతికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. బ్రేక్ డౌన్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్టం లోని 31 జిల్లాల్లో ఇరవై లక్షల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు కు అనుకూలమైన వాతావరణం ఉందని తెలిపారు.ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాలు చొప్పున పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్ పెట్టుకున్నట్టు తుమ్మల తెలిపారు. సిద్దిపేట లో కొత్త గా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నీ త్వరలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్టు మంత్రి తెలిపారు.పామాయిల్ గెలలు టన్ను పాతిక వేలు రూపాయలు ఉండేలా ప్రోత్సహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి స్వయంగా కలిసి వివరించిన్నట్టు తెలిపారు. ఆత్మ గౌరవం తో ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమేనని అన్నారు.రానున్న రోజుల్లో రైతులకు మంచి భవిష్యత్ ఉండ బోతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు లో తెలంగాణ రాష్ట్రం భారత దేశానికి



హబ్ గా మారనుంది అని తెలిపారు. ఆయిల్ ఫామ్ లో అంతర పంటల సాగు, రైతులకు అదనపు ఆదాయం తెచ్చి పెడుతుందన్నారు. ఆయిల్ ఫెడ్ తో పాటు ప్రైవేట్ రంగంలో పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీ లు ఏర్పాటు తో ఆయిల్ ఫామ్ రైతులకు దీర్ఘకాలిక మేలు జరుగుతుందని తెలిపారు.మంత్రి వెంట ఆయిల్ ఫెడ్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పామాయిల్ రైతులు ఉన్నారు.

## ఆత్మైస్థైర్యానికి కరాటే ముఖ్యం - చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య




చేవేళ్ల నేటి శుభోదయ ప్రతినిది సెప్టెంబర్ 07: శంకర్ పల్లి మండలం మొకిల గ్రామంలోని పట్లోల్ల రవీందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో (11%ష్త్ర% స్టేట్ లెవల్) సక్సెస్ షోటో కాన్ కరాటే దు-ఇండియా



ఛాంపియన్షిప్-2025 ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కరాటే ఆత్మైస్థైర్యానికి, మనోధైర్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి సమాజంలో ప్రతిఒక్కరూ ఆత్మైస్థైర్యంతో తమను తాము కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కరాటే మాస్టర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల కు. శివాజీ యూత్ గణనాథుని లడ్డుని కైవసం చేసుకున్న కళ్లెం విక్రం గౌడ్

**తుక్కుగూడ కొత్త బస్టాప్ లోని శివాజీ యూత్ గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ లోని కొత్త బస్టాప్ లోని శివాజీ యూత్ గణనాథుని యొక్క లడ్డు వేలం పాటలో రెండు లక్షల రూపాయలకు లడ్డు నీకు కైవాసం చేసుకున్న కళ్లెం విక్రమ్ గౌడ్ మరియు కళ్లెం నాగేష్ గౌడ్ యొక్క వేలంపాటలో పాల్గొని లడ్డుని కైవసం చేసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## మండలంలో ఆగని గజ దాడులు



పులిచెర్ల, సెప్టెంబర్ 7,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం 106 రామిరెడ్డి గారి పల్లి పంచాయతీ పరిధిలో శనివారం రాత్రి ఏనుగులు పంట పొలాలపై బీభత్సం సృష్టించి తీవ్రంగా నష్టపరిచాయి. గ్రామానికి చెందిన పలువురు రైతులు సాగుచేసిన వరి, మామిడి, కొబ్బరి,టమాట తదితర పంటలను ధ్వంసం చేశాయి. మండలంలో ఏనుగులు ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్నడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం సకాలంలో స్పందించి ఏనుగుల దాడుల నుంచి పంటను రక్షించాలని అదేవిధంగా నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం అందించాలని రైతులుకోరుతున్నారు.

## విద్యార్థులతో భేటీ అయిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని



ఆదివారం సాయంత్రం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు కలిశారు. అశ్వారావుపేట సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులు మంత్రి తుమ్మలతో వ్యవసాయంలో అవలంబిస్తున్న విధి విధానాలు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి అధిక దిగుబడి సాధించే మెలకువలు తో పాటు పలు విషయాలపై మంత్రి తుమ్మలతో విద్యార్థులు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలోస్థానిక కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, డీన్, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం గణనాథుని లడ్డుని కైవసం చేసుకున్న శ్రావణ్

### గౌడ సంఘం గణనాయతుని..వేలంపాటలో..

### ఒక లక్ష యాభై ఐదువేల రూపాయలకు కైవసం చేసుకున్న పల్సా శ్రావణ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గౌడ సంఘం గణేష్ ని వద్ద వేలంపాటలో పల్సర్ శ్రావణ్ కీర్తిశేషులు మధుకర్ లడ్డు వేలం పాటలో ఒక లక్ష యాభై ఐదు వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్న శ్రావణ్ గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, సెప్టెంబర్ 7,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా సదుం కొత్తపల్లి శ్రీ భూదేవి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు ఆలయం వార్షికోత్సవం శుభ సందర్భంలో ఆలయంలో స్వామివారికి



ప్రత్యేక పూజలు నిర్వహించి విశేష అలంకరణ జరిపారు.. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు స్వామివారి కల్యాణ ఉత్సవాన్ని వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా జరిపించి కల్యాణ విశిష్ట గురించి భక్తులకు వివరించారు.ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధమైనది. ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడిలో

## పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



యాడికి సెప్టెంబర్ 07 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శు భోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో భాద్రపద శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక



అలంకరణలు చేశారు. అర్చన, అభిషేకాలు , కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి పౌర్ణమి లాగానే శ్రీశ్రీశ్రీ రమ సత్యనారాయణ స్వామి వ్రతం 11 దంపతుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలన్నీ ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన

### మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి




మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నేటి శుభోదయ సెప్టెంబర్ 7: వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా రూ. 81 లక్షల, 97 వేలు విలువ చేసే నగదు చెక్కులను పంపిణి చేసిన మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం లోని ప్రజలు ఎవరైతే అనారోగ్యం తో ఇబ్బంది పడుతున్నారో వారికీ హాస్పిటల్ ఖర్చులు కోసం ప్రవేశ పెట్టిన పథకమే ఈ సిఎం సహాయనిది పథకం దీనిని ఎవరైతే బాగాలేని స్థితి లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడే ప్రతి ఒక్కరు ఇపథకాన్ని సద్వినియోగం చేసువాలని తెలిజెస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమం లో సిఎం సహాయనిది లబ్ధిదారులు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన గణనాథుల నిమజ్జనం

### కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార యంత్రాంగం, నిర్వాహకులకు ధన్యవాదాలు: కేఎల్ఆర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ సహా దేశవ్యాప్తంగా మహా గణపతుల నిమజ్జనాలు ప్రశాంతంగా ముగిశాయని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.హైదరాబాద్ లో ఖైరతాబాద్, బాలాపూర్ గణేషులకు ప్రపంచస్థాయి విశిష్టత ఉండటం వల్ల... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా లోటుపాట్లు లేకుండా శోభాయాత్రకు పోలీసులు, అధికార యంత్రాంగం కృషి చేసిందని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా విఘ్నేశ్వరుల నిమజ్జనాలకు ప్రత్యేక నిఘా పెట్టి బందోబస్తు ఏర్పాట్లకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారు. స్వయంగా ట్యాంక్ బండ్ వద్ద గంగమ్మ ఒడికి చేరుతున్న లంబోదరుల రద్దీని పర్యవేక్షించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. శోభాయాత్ర, నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో చేసేందుకు సహకారించిన ప్రజలకు, పోలీసులు, ట్రాఫిక్, మున్సిపల్ సిబ్బంది, పలు అధికార యంత్రాంగాలకు కిచ్చెన్న కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఏ పండుగనైనా... ఐకమత్యంగా జరుపుకుని శాంతికి కృషి చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి - విజ్ఞప్తి చేశారు.

## ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గా చలమయ్య ఎన్నిక



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గా పసుపులేటి వెంకట చలమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల ఆటో ట్రాలీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గా వెన్నపూసల సీతారాములు, అధ్యక్షుడు గా పీ.వీ.చలమయ్య, ఉపాధ్యక్షుడు గా సీహెచ్.గోపి, ప్రధాన కార్యదర్శి గా జాలా సాయి, కార్యదర్శిగా మాలోత్ శివ, కోశాధికారి గా మామిడి ఉపేందర్, ప్రచార కార్యదర్శి గా జాలారి, కార్యవర్గ సభ్యులు గా వెంకన్న. మామిడి లవన్ సైదులు, నాగరాజు, రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం పలు తీర్మానాలను అమోదించింది. ఈ సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదు

### రైతుల ఇబ్బందులను గమనించి ప్రత్యేకంగా 34 కేంద్రాలు ఏర్పాటు

### నేడు పాలేరు డివిజన్ కు 240 మెట్రిక్ టన్నుల యూరియా రాక

### 37 కేంద్రాల ద్వారా రైతుల కు అందించేందుకు చర్యలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: రైతులు యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ అన్నారు. మండలం లోని నాచేపల్లి, నేలకొండపల్లి, రాజేశ్వరపురం, రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా ను ఆదివారం పరిశీలించారు. పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు... పాలేరు డివిజన్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పాలేరు డివిజన్ 17 సొసైటీలు ఉండగా...రైతులకు యూరియా ను సకాలంలో అందించాలనే ఉద్దేశ్యంతో కొత్తగా 34 ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు కేంద్రాలకు కేటాయించిన గ్రామపంచాయతీల రైతులు ఆ కేంద్రం.కు వెళ్లి యూరియా ను తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత ఏడాది 25,176 టన్నులు కాగా... ఈ సీజన్ లో ఇప్పటి వరకు 25,261 అందించినట్లు తెలిపారు. గత సీజన్ కంటే ఈ సీజన్ ఇప్పటి వరకు దాదాపు 85 మెట్రిక్ టన్నుల యూరియా ను అధికంగా అందించినట్లు తెలిపారు. రైతులు నానో యూరియా దాదాపు 80 శాతం వినియోగం ఉంటుందని... యూరియా మాత్రమ కేవలం 30 శాతం మాత్రమే వినియోగం ఉంటుందని పేర్కొన్నారు. కావునా రైతులు నానో యూరియా ను పిచికారి చేసే విధానం. ను అలవర్చుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కి సహకరిస్తున్న అధికారులు, రైతులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో అవినాష్, సొసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, కనపర్తి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెం పాఠశాలకు అవార్డుల పంట

### వివిధ విభాగాలలో ఆరు అవార్డులు పొందిన టీచర్లు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అవార్డుల పంట పండింది. ఒకటి.. కాదు రెండు కాదు ఏకంగా ఆరు అవార్డులను అందుకున్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుంది. ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో వివిధ కేటగిరిలో అవార్డులను సొంతం చేసుకున్నారు. పాఠశాలలో 32 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 66 మంది ని చేర్పించి..నమోదు లో అత్యధిక మార్కులతో అవార్డు ను సొంతం చేసుకున్నారు. అదే విధంగా పదో తరగతి ఫలితాలలో నూరు శాతం సాధించిన విభాగం. మరియు తెలుగు లో 80 శాతం అత్యధికంగా మార్కులు సాధించిన



విభాగంలో, ఇంగ్లీషు లో 75 శాతం మార్కులు 'సాధించిన విభాగంలో. అదే విధంగా బడి బాగు కోసం విద్యార్థుల కు ప్రత్యేక ఆటో సౌకర్యం, మరియు ట్యూటర్ ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అవార్డులను సొంతం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఒకే పాఠశాల కు ఆరు అవార్డులను . సొంతం చేసుకోవటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జై శ్రీరామ్ కాలనీ వినాయక లడ్డు వేలం ఉత్సాహం

### - 66,500కి నవీన్ గౌడ్ కైవసం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామం జై శ్రీరామ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం తొమ్మిది రోజులుగా భక్తుల పూజలు అందుకుని,అందరి కోరికలు తీర్చిన అనంతరం గంగమ్మ తల్లి ఒడికి బయలుదేరే ముందు గణనాథుడి మహాప్రసాదం (లడ్డు)ను వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.లడ్డు వేలం వేదిక ఉత్సాహభరిత వాతావరణంతో మార్మోగి,భక్తులు హోరా హోరీగా పోటీపడారు.ఈ సందర్భంగా దేవుడి ప్రసాదాన్ని తుకుగుడ్డ వాసులు,సీతారాములు గౌడ్ అల్లుడు పాశం నవీన్ గౌడ్ 66,500 రూపాయలకు కైవసం చేసుకున్నారు.వేలం పాటలో స్థానిక ప్రజలు,గ్రామ పెద్దలు,గౌరవ అతిథులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జై శ్రీరామ్ కాలనీ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు,భక్తి గీతాలు,నృత్యాలు,హారతుల వాతావరణం భక్తులను ఆకట్టుకున్నాయి.భక్తి శ్రద్ధలతో జరిగిన లడ్డు వేలాల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులందరికీ మహా గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కాలనీ ప్రజలు,కమిటీ సభ్యులు,వినాయక మండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలి



మాచర్ల ఆర్సి ఇంచార్జి నేటి శు భోదయ సెప్టెంబర్ 7: దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి మాచర్ల తహాశీల్దార్ కార్యాలయం చేరుకొని తహాశీల్దార్ వారికి వినతిపత్రం ఇవ్వటం జరుగుతుందని మహాకవి గుర్రం జాషువా పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రాగడ్డ పాడులో జన్మించారని మహాకవి గుర్రం జాషువా ఆధునిక తెలుగు కవులలో ఒకరని తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను,ఔనత్యాన్ని దేశానికి చాటిచెప్పిన మహాకవి గుర్రం జాషువా అని తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని తన కవిత్వం రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పినటువంటి మహాకవి గుర్రం జాషువా అని అలాంటి మహాకవి గుర్రం జాషువా పేరును పల్నాడు జిల్లాకు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఆదివారం మాచర్లలో మీడియాతో మాట్లాడారు. కావున కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, కవులు రచయితలు ,స్వచ్ఛంద సంస్థలు జాషువా అభిమానులు మహిళలు సోమవారం జరిగే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటలో కోరారు.

## రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

### పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు

### తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా




ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట



నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికె జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ భూ సేకరణపై వ్యతిరేక పోరాటం

### ఆర్ఆర్ఆర్ తొమ్మిదిరేకుల గ్రామ మార్గం గుండా వెళ్ళకుండ రీ అలైన్మెంట్ చేయాలి

### మా ప్రాణాలైనా ఇస్తం కానీ.. భూములు మాత్రం ఇవ్వం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామ రైతులు అందరు వ్యవసాయం పై పాడి పంటల పై ఆధారపడి రైతులు



అందరు జీవనోపాధి పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఆర్ఆర్ఆర్ రోడ్డు రావడంతో తమకున్న ఎకరా రెండు ఎకరాల పొలంలో నుండి రోడ్డు రావడంతో ఆందోళన చెందుతున్నారు.నా ప్రాణాలైనా ఇస్తాం కానీ భూమిని మాత్రం ఇవ్వలేమని అన్నారు. ఆర్ఆర్ఆర్ గ్రామ మార్గం గుండా వెళ్ళకుండ రీ అలైన్మెంట్ చేయాలి కాబట్టి ప్రభుత్వం దయచేసి మా భూములు మాకు ఉన్న పొలమే జీవనోపాధి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగయ్య, మాజీ సర్పంచ్ భీమయ్య, మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్, కర్ణకార్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి మాజీ డిప్యూటీ రాంరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణ రెడ్డి, బుచ్చి రెడ్డి, బాలయ్య,శివకుమార్, సుజీవాన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, కల్వాకోలు తిరుపతి, నరేష్, కుమార్, శ్రీను, శేఖర్, శ్రీశైలం, పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

### వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గారావు



మాచర్ల ఆర్సి ఇన్చార్జి నేటి శుభోదయ సెప్టెంబర్ 7: మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణానికి చెందిన టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమర దుర్గారావు ను రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు, మాచర్ల పట్టణంలోని వడ్డెర సంఘం



నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వడ్డెర ఓబన్న విగ్రహానికి ఆ సంఘం నాయకులు పూల మాలేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి,మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వడ్డెర కులస్తులకు అన్ని విధాలుగా గుర్తింపు లభించిందని వారు పేర్కొన్నారు. దానిలో భాగంగానే తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమర దుర్గారావు కు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించిందని వారు కొనియాడారు. అనంతరం కెమెరా దుర్గారావు ను,జనసేన నాయకులు బత్తుల బాబురావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, టిడిపి సీనియర్ నాయకులు అనంతరాములు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు దుశ్యాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కోకాపేట,గండిపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను

## పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



రాజేంద్రనగర్,సెప్టెంబర్7(నేటి శుభోదయ): కోకాపేట,గండిపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,జలమండలి ఎండి అశోక్ రెడ్డి,రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ తదితరులు కలిసి పర్యటించడం జరిగిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు.సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కోకాపేట ఔటర్ రింగ్ రోడ్ ట్రంపెట్ను ప్రారంభించి అనంతరం



గండిపేటలోని జలమండలి గోదావరి జలాల తరలింపు పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు.అనంతరం నిర్వహించే బహిరంగ సభలో మాట్లాడనున్న ముఖ్యమంత్రి అని సూచించారు.



ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లను ఘనంగా చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు.నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు ముమ్మర ప్రయత్నం చేయాలని నాయకులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరారు.

# అంధకారంలో రోడ్డుపై రాత్రి భోజనం చేస్తున్న విద్యార్థులు

### కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

### ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు




రాథోడ్,బోనకల్, నేటి శుభోదయ సెప్టెంబర్ 07 :: మండల కేంద్రంలో మహాత్మా జ్యోతీ భాపులే సాంఘీక సంక్షేమ బాయ్స్ హాస్టల్ నందు విద్యార్థులకు రాత్రి భోజనం పాఠశాల ఆవరణంలో గల రోడ్డుపై చాలీచాలని వెలుతురులో విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ భోజనం పెట్టడం చూసి తల్లిదండ్రులు తీవ్ర అసహ్యం వ్యక్తం చేస్తున్నారు,వెలుతురు లేని ప్రదేశంలో భోజనం పెట్టడం చూస్తే అధికారులకు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు,విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ ఉండగా రాత్రి 8 గంటల సమయంలో బయట పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించటమే కాకుండా, విద్యార్థులు నైటు కాలకృత్యాలకు వెళ్లాలంటే బయట ఆవరణంలో వీధి దీపాలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తున్నారు,ఇదే విషయమై ఉపాధ్యాయులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటూన్నారన్నారు,వర్షాకాలం కావడంతో రాత్రి వేళల్లో పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉందని విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా అధికారుల నిర్లక్ష్యంగా వివరించడం పట్ల వారు తీవ్ర అసహ్యం వ్యక్తం చేస్తున్నారు,మండల కేంద్రంలో ఉన్న ఈ హాస్టల్లో అధికారులు నామ మాత్రంగా పర్యవేక్షణ చేసి వదిలేస్తున్నారని,ఇప్పటికైనా మండల ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేసి విద్యార్థులకు సరైన వసతులు అందేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

# మాచర్ల మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నేటి శుభోదయం సెప్టెంబర్ 7: పల్నాడు జిల్లా మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి. పాప కుమారి మాచర్ల మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ మాచర్ల మండలంలో 152 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలియచేశారు. యూరియా ఎమ్ ఆర్ పి ధరలకే అమ్మకాలు జరుపుతున్నట్లు తెలియచేశారు. ఎక్కడైనా అధిక ధరలకు అమ్మితే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతర జిల్లాలకు, అంతర రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయరాదని, అలా చేసే వ్యాపారులు లేదా వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలియచేశారు. రైతులు నానో యూరియా మరియు నానో డి ఎ పి వాడకం పై దృష్టి సారించాలని, దీని వలన పంటలకు పోషకాలు అధిక మొత్తంలో అందుతాయని తెలిపారు. మాచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న జీడీసీఎమ్ ఎస్ నందు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు తనిఖీ చేసి, రైతులకు వారి విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు పంపిణీ చేశారు. రైతులు పంటలలో 3 దశలలో యూరియా వినియోగించాలని, అలా కాకున్నా మొత్తం ఒకేసారి వినియోగించడం వలన, పర్యావరణం మరియు భూమి కలుషితం అవుతాయని తెలిపారు. మండలం లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలియచేశారు.

# జంభవంతుని యూత్ అసోసియేషన్ లడ్డు శ్రీనివాస్ కైవసం



రాజేంద్రనగర్,సెప్టెంబర్07(నేటి శుభోదయం): మైలర్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడ గ్రామ దళిత బస్తికి చెందిన జంభవంతుని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన వినాయకుడి లడ్డు వేలంపాట అత్యంత ఆసక్తిగ కొనసాగింది.జంభవంతుని యూత్ అసోసియేషన్ మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఘననాథుని లడ్డువేలం పాట ఆసక్తిగ కొనసాగింది.లడ్డును సొంతం చేసుకునేందుకు ఆరంభం నుంచి భక్తులు అధికాశంఖ్యలో పాల్గొన్నారు.గతేడాదికంటే ఈ సంవత్సరం స్వామివారి లడ్డు ప్రస దాన్ని సొంతం చేసుకునేందుకు పోటీపడ్డారు.వేలంలో పాల్గొన్న లడ్డు నిదా నాద అన్నరీతిలో ఉగిశాలాడుతూ చివరకు 1,12లక్షల వద్ద గౌరిగే శ్రీనివాస్ ను వరించింది. లడ్డుప్రసాదం తనసొంతం ఐనందుకు శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.తొమ్మిది రోజులపాటు నిత్యపూజలు అందుకున్న ఘననాథుని లడ్డు సొతం చేసుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయని ప్రజల ప్రగాఢ విశ్వాసం. ఈ సంవత్సరం జాంబవంతుడి యూత్ అసోసియేషన్ మండప వినాయక లడ్డు ప్రసాదం తనను వరించినందుకు ఎంతగానో అదృష్టంగా భావిస్తున్నట్లు గౌరిగే శ్రీనివాస్ అన్నారు.ఎలాగైనా స్వామివారి లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో సొంతం చేసుకోవాలన్న కోరికతో వేలంపాటలో పాల్గొన్నానని శ్రీనివాస్ తెలిపారు.చివర ఆఖరికి స్వామి వారి ప్రసాదం తన సొంతమయ్యిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ వేలం పాట కార్యక్రమంలో మండప నిర్వాహకులు దేవులపల్లి గిరిబాబు,కే జగదీష్, దేవులపల్లి సికిందర్,కే.అశోక్ కుమార్,దేవులపల్లి హరి బాబు,ఎన్ సాయి కుమార్,డి,పవన్,తదితరులు పా

# సిపిఎం నేత జియావుద్దీన్ కు నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: యుటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జెడ్పి కోఆప్షన్ నెంబర్ సిపిఎం మాజీ మండల కార్యదర్శి ఎస్ డి జియావుద్దీన్ ఆకస్మిక మృతి మృతదేహంపై జెండా కప్పి




నివాళులర్పించిన నాయకత్వం అనంతరం సంతాప సభ జరిగింది. ఈ సభలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ జియావుద్దీన్ లేని లోటు పార్టీకి తీరని లోటు అని గ్రామాల్లో పార్టీని విస్తరించడం కోసం ఆహోర నిశలు కృషి చేసిన మహనీయుడని జెడ్పి కోఆప్షన్ మెంబర్ గా మండల సమస్యలపై గల మెత్తి వాటి పరిష్కారం కోసం పనిచేసిన నాయకుడని గ్రామ గ్రామాన పార్టీని విస్తరించటం కోసం అహర్నిశలు కృషి చేశాడని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణబద్దులు కావాలని కష్టపడి పనిచేసే పార్టీని ముందుకు నడిపే దాంట్లో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు, అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్, దాసరి మహేందర్, కొలుచలం స్వామి, కాంపాటి బాబురావు, దొండేటి నిర్మల్ రావు, వశపొంగు వీరన్న ,వెంకన్న గుండమల్ల ఉపేందర్, నిరుసుల వెంకటేష్, మోర ఉపేందర్ రెడ్డి, రావుల కృష్ణారెడ్డి, రావుల వెంకటరామిరెడ్డి, దొండేటి సుగుణమ్మ, దిండు మంగపతి, ఎర్ర పుష్పవతి, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# జియా సర్‌కు జోహార్లు

- యూటీఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కోశాధికారి జియావుద్దీన్ ఆకస్మిక మృతి
- ఉపాధ్యాయుడు మొదలు సంఘం నేత, ప్రజాప్రతినిధిగా ప్రస్థానం
- టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ
- కుటుంబ సభ్యులు, కుమారుడు 'నవతెలంగాణ' ఖమ్మం ఆర్ఎం జావీద్‌కు సానుభూతి
- నివాళ్లు అర్పించిన ఎస్టీఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి చావా రవి, మాజీ ఎమ్మెల్సీ
- అలుగుబెల్లి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, 'నవతెలంగాణ' సీజీఎం ప్రభాకర్, సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, నున్నా
- మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని, ఏఐఏడబ్ల్యూఏ జనరల్ సెక్రటరీ బి.వెంకట్ సంతాపం

ఖమ్మం, నేటి శుభోదయ ::: యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోశాధికారి, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్, సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు సయ్యద్ జియావుద్దీన్ (76) గుండెపోటుతో శనివారం అర్ధరాత్రి సమయంలో ఆకస్మికంగా మృతిచెందారు. ఖమ్మం ముస్తఫానగర్‌లోని ఆయన స్వగృహంలో ఉండగా గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా మరణించారు. జూన్ 8, 1950లో జియావుద్దీన్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడులో జన్మించారు. ఆయనకు భార్య ముస్తారీబేగం, కుమారుడు జావీద్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు జావీద్ నవతెలంగాణ దినపత్రిక ఖమ్మం రీజినల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. జియావుద్దీన్ భౌతికకాయాన్ని ఉపాధ్యాయ, వామపక్షాలు, వివిధ పార్టీల నేతలు, జర్నలిస్టులు, అధికార అనధికారులు సందర్శించారు.



### పలువురి సంతాపం

ముస్తఫానగర్‌లోని స్వగృహంలో జియావుద్దీన్ భౌతికకాయం ఉండగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సందర్శించి నివాళులు అర్పించారు. ఉదయం 10 గంటల సమయంలో సందర్శనార్థం భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యాలయానికి తీసుకుని రాగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి పార్టీ జెండాతో పాటు యూనియన్ జెండాలను కప్పారు. కుమారుడు జావీద్, ఇతర



కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ బి.వెంకట్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ తదితరులు సంతాప సందేశాలను పంపారు. జడ్పీ కోఆప్షన్‌మెంబర్‌గా, ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయసంఘం నేతగా, సీపీఐ(ఎం)



తిరుమలాయపాలెం మండలం మాజీ కార్యదర్శిగా జియావుద్దీన్ సర్ అందించిన సేవలను కొనియాడుతూ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రంజాన్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు.

### సమస్యలపై గళమెత్తిన జియావుద్దీన్

ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయసంఘం నేతగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసీ విద్యార్థులకు అందుతున్న మెనూపై జియావుద్దీన్ సర్ ఆందోళనలు చేపట్టారని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ ఆలిండియా కోశాధికారి ఎం.సాయిబాబు, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఖిలభారత కార్యదర్శి చావా రవి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని తదితరులు పేర్కొన్నారు. ఐటీడీఏ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన



భోజనంతో పాటు విద్య అందేలా కృషి చేశారని తెలిపారు. టీచర్‌గా, ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్‌గా, వార్డెన్‌గా చింతూరు మండలం గూడూరు మొదలు వీఆర్‌పురం మండలం సోములగూడెం, భద్రాచలం మండలం కొత్తూరు నారాయణపురం వరకు ఏజెన్సీ



ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేశారని చెప్పారు. సీపీఐ(ఎం) తిరుమలాయపాలెం మండల కార్యదర్శిగా ఏడు పంచాయతీలు, ఓ ఎంపీటీసీ ఆ పార్టీకి దక్కేలా కృషి చేశారన్నారు. జడ్పీ కోఆప్షన్‌మెంబర్‌గా పనిచేసి సమావేశాల్లో ప్రజా సమస్యలపై గళమెత్తారని, అందరి మన్ననలు చూరగొన్నారని తెలిపారు. ఆదర్శ కమ్యూనిస్టుగా నిబద్ధతతో వ్యవహరించారన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోశాధికారిగా ఆడిట్ రిపోర్టు నిర్వహణలో అద్భుత ప్రతిభ చూపారన్నారు. సంతాప సభలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖరరెడ్డి, మల్లారెడ్డి, శాంతి, జ్ఞానమంజరి, రాజు, కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, వివిధ జిల్లాల బాధ్యులు ఎం.వెంకటేశ్వర్లు, సైదులు, వెంకటేశం, అనీల్, రంజిత్‌కుమార్, యాకూబ్, వెంకటేశం, శ్యాంబాబు, ఖమ్మం జిల్లా ఆఫీస్‌బేరర్లు బుర్రి వెంకన్న, వల్లంకొండ రాంబాబు, బి.రామదాసు, బి. నాగేశ్వరరావు, ఎం. నర్సయ్య, బి.ప్రశాంతి, నాగుల్‌వలీ, రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర నాయకులు మొహ్మద్ మౌలానా, సైబర్ క్రైం ఏసీపీ ఫణీంద్ర, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.సోమయ్య, బత్తుల హైమావతి, ఎం.సుబ్బారావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుగ్గవీటి సరళ, రాజారావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, అన్నవరపు సత్యనారాయణ, బ్రహ్మచారి, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, యర్రా



శ్రీనివాస్, మాదినేని రమేశ్, బంతు రాంబాబు తదితరులు పాల్గన్నారు.

### సీజీఎం సహా 'నవతెలంగాణ' నివాళి

జియావుద్దీన్ సర్ భౌతికకాయంపై నవతెలంగాణ దినపత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు జావీద్‌ను ఓదార్చారు. ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. జియావుద్దీన్ సర్ ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయసంఘం నేతగా ఆయన చూపించిన పట్టుదల, కృషిని కొనియాడారు. సర్ ఆశయాలు కొనసాగించటమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సీజీఎం వెంట జీఎంలు వెంకటేశ్, రఘు, మొఫిసిల్ ఇన్‌చార్జి వేణుమాధవ్, పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ కృష్ణారెడ్డి, ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి కె.శ్రీనివాసరెడ్డి, డెస్క్ ఇన్‌చార్జి వీరేష్, సమన్వయ కమిటీ సభ్యులు నారాయణ, కృష్ణ, కె.శివారెడ్డి, ఇతర సిబ్బంది, విలేకరులు ఉన్నారు.

# భూసరిహద్దుల వివాదంపై రైతుల ఫిర్యాదు

తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామ రైతులు పుల్లబూడు రాధ, విజయ భూపాల్ తమ పొలాలకు సంబంధించిన భూమి సరిహద్దుల వివాదంపై తహసీల్దార్‌కు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వారి వాదన ప్రకారం, సర్వే నంబర్లు 75/1, 75/2, 75/3, 181లో తమకు వారసత్వంగా వచ్చిన భూములు ఉన్నప్పటికీ, సరిహద్దులు సరైన విధంగా గుర్తించకపోవడంతో పొరుగువారు అక్రమంగా సాగు చేస్తున్నారని దీనిపై తహసీల్దార్ ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 6న తాము పంట పొలాల్లో పని చేస్తుండగా పొరుగువారు అడ్డుకుని గొడవకు దిగారని, తహసీల్దార్ వెంటనే సరిహద్దులు చూపించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామని. ఈ సంఘటనతో రైతులు ఆందోళనకు గురవుతుండగా, సరిహద్దుల సమస్యను పరిష్కరించకపోతే మరింత పెద్ద గొడవలు తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పలు శుభకార్యాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

### పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్ నగర్,సెప్టెంబర్7)నేటి శుభోదయ):షాద్ నగర్ పట్టణంలోని ఏవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన పుట్టినరోజు వేడుకలో,కొందుర్గు మండలానికి చెందిన బిజెపి కార్యకర్త శివ కుమార్ జన్మదినం




సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు విజయ్ బాస్కర్,ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,చేగు సుధాకర్ అప్ప,శ్యామ్ సుందర్ రెడ్డి,అనిల్ కుమార్ గౌడ్, గణేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నేత, సీపీఎం రాష్ట్ర నాయకులు జియావుద్దీన్ మృతి పట్ల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర సంతాపం



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్ డీ.జియావుద్దీన్ హఠాన్మరణం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదివాసీ పిల్లలకు మంచి విద్యాబోధనకు కృషి చేసిన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్ డీ.జావీద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో మరింత ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# నేటిఆక్రమణలపై సమగ్ర విచారణకు ఆదేశాలు..

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నేటి శుభోదయ సెప్టెంబర్ 7: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో ఉన్న పేదల వాడల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం వెల్దుర్తి లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. మాచర్ల మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంలో భాగంగా ముందస్తుగా రూ.5 కోట్ల నిధులతో రోడ్లు ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. అలానే వచ్చే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మాచర్ల మండలం, మేకలగొంది వద్ద జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.1200 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వాటర్ గ్రిడ్ శంకుస్థాపన మహోత్సవం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదిగా నిర్వహించి, పనులు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. విజయపురిసౌత్ లో దాదాపు రూ. 5 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుదుతున్నట్లు వెల్లడించారు.

### కబ్జాకోరులపై ఉక్కుపాదం..!

దేవాలయ భూములను అక్రమించుకొని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గడిచిన 15 సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో వందల ఎకరాల దేవాదాయ శాఖ భూములు కబ్జాలకు గురైయ్యాయని, కబ్జాకోరులపై ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. గతంలో జరిగిన అనేక భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపి,బాధితులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, పాలువాయి గ్రామ సర్పంచ్ హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేశెట్టి రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలి



మంథని, సెప్టెంబర్-07 (నేటిశుభోదయ): మంథని ఓపెన్ జిమ్ సభ్యులు ఉప్పట్ల గ్రామ నివాసి శ్రీ కేశెట్టి రమేష్ ఇటీవల స్వర్గస్తులయ్యారని తెలుపుటకు చింతిస్తున్నాము. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆదివారం ఓపెన్ జిమ్ ప్రాంగణంలో సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. వారి జ్ఞాపకాలను సభ్యులు నెమరు వేసుకోవడం జరిగింది. రమేష్ మృధు స్వభావి క్రమం తప్పకుండా ఓపెన్ జిమ్ కు మరియు కట్ట మీద వాకింగ్ కు వచ్చేవారు.ఆయన జిమ్ లో కూర్చుని యోగ చేసేవారు.అందరితో కలుపుగోలుగా స్నేహంగా మాట్లాడేవారు. రోజువారి జీవితంలో ఆహారం, ఆరోగ్యం విషయంలో చాలా క్రమశిక్షణతో మెలిగేవారు. అయినా చిన్న వయసులో ఆయన మన మధ్య నుంచి దూరం కావడం చాలా బాధగా ఉంది అని తెలుపుతూ వారి కుటుంబానికి ఓపెన్ జిమ్-మంథని సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.



## తొండుపల్లి వినాయకుడి లడ్డు లక్షా నలభై ఏడు వేలు వరుసగా తొమ్మిదవ సారి కైవసం చేసుకున్న లావణ్య శ్రీనివాస్ గౌడ్



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 7(నేటి శుభోదయ):వినాయక చవితి పండగ నుంచి నేటి వరకు అంగరంగ వైభవంగా విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహించాలంటే ఎంతో అదృష్టం కలిగి ఉండాలని మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆదివారం శంషాబాద్ మున్సిపాలిటీ తొండుపల్లి పోచమ్మ గుడిలో ఏర్పాటుచేసిన వినాయకుడు మొదటి లడ్డు లక్ష నలభై ఏడు వేల రూపాయలకు స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ కైలాసం చేసుకోవడం జరిగిందని ఆమె సూచించారు.వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నవరాత్రి పూజల అనంతరం నిర్వహించిన వేలంపాటలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ వినాయకుడి లడ్డూను సొంతం చేసుకోవడం వరుసగా ఇది తొమ్మిదవ సారి కావడం విశేషం అని తెలిపారు.రెండవ లడ్డు వద్దేరి వినయ్ కుమార్ 95 వేల రూపాయలకు అష్టగతం చేసుకున్నాడు.ఈ సందర్భంగా గ్రామస్తులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వినాయకుడిని తొండుపల్లి గ్రామంలో బ్యాండు మేళాలతో ఊరేగించారు.ధూంధాంగా ఊరేగింపు నిర్వహించిన అనంతరం తొండుపల్లి చెరువులో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం జరిగింది అన్నారు.



## శివపురి కాలనీకి చెందిన మహేష్ గౌడ్ 2 లక్షల.20 వేలకు లడ్డు కైవసం



రాజేంద్ర నగర్,సెప్టెంబర్7(నేటి శుభోదయ): శివపురి కాలనీ కమిటీ గణేష్ ని లడ్డు వేలం వేలం పాటలో శివపురి కాలనీకి చెందిన మహేష్ గౌడ్ 2 లక్షల.20 వేల రూపాయలకు చేజిక్కించుకోవడం జరిగిందన్నారు.ఆ గణనాథుని ఆశీస్సులు వారి కుటుంబా సభ్యులకు ఎల్లవేళలా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## అందరి సహకారంతోనే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతం..

### రాజేంద్రనగర్ సర్కిల్లో గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు అధికారుల పూర్తి సహకారం..

### హర్షం వ్యక్తం చేసిన భాగ్యనగర్ గణేష్ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్.



రాజేంద్రనగర్,సెప్టెంబర్7(నేటి శుభోదయ): అందరి సహకారంతోనే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంత మయ్యాయని, నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా పూర్తయ్యిందని. భాగ్యనగర్ గణేష్ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ మాట్లాడుతూ..నెల రోజులకుపైగా ఏర్పాట్ల కోసం శ్రమించిన జీహెచ్ఎంసీ, ఎలక్ట్రికల్,పోలీస్,ట్రాఫిక్, ఆర్అండ్‌బీ,వాటర్ వర్క్స్,హెల్త్, ఐఅండ్‌పీఆర్,శానిటేషన్ తదితర అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా నిర్వహించడంలో అధికారులు చూపిన చొరవ మరువలేనిదని వై.శ్రీధర్ తెలిపారు.ఈ మేరకు అన్ని శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట,పల్లె చెరువు వంటి ప్రధాన చెరువులతో పాటు ఇతర ప్రాంతాలలో నిమజ్జన ఏర్పాట్లను అధికారులు నిర్వహించడం లో సఫలీకృతం అయ్యారని అన్నారు.ఈ మేరకు సర్కిల్,జలమండలి, విద్యుత్,రెవెన్యూ,పోలీసు వంటి ప్రధాన శాఖలతో పాటు ఇతర అధికారులు సైతం పూర్తి సహాయ సహకారాలను అందించడంలో అధికారులు చూపిన చొరవను కొనియాడారు.ఇదే స్ఫూర్తితో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి సంవత్సరం ఇదే స్ఫూర్తితో ఉత్సవాలను జరుపుకుంటామని అన్నారు.ఈ మేరకు ప్రతి ఏడాది అధికారులు సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.ప్రధానంగా పోలీసు శాఖ నుంచి అన్ని రకాల సహాయ సహకారాలను అందించి ఉత్సవాలను ఘనంగా శాంతియుతంగా పూర్తిచేసేలా సహాయ సహకారాలు అందాయని కొనియాడారు.ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి,డిసిపి శ్రీనివాస్,లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదవశాత్తు ఆపరేటర్ మృతి



నేటిశుభోదయ తలకొండపల్లి: తలకొండపల్లి మండలం శ్రీ వెంకటేశ్వర మినరల్స్ కంపెనీలో పనిచేస్తున్న బాషామోని మహేష్ ప్రమాదవశాత్తు ఆపరేటర్ మృతి చెందిన ఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటు చేసుకోవడం జరిగింది. ఎస్సై ఎ.శ్రీకాంత్ కథనం ప్రకారం..తలకొండపల్లి గ్రామానికి చెందిన బాషామోని మహేష్ (25) గత నాలుగు సంవత్సరాల నుండి శ్రీ వెంకటేశ్వర మినరల్స్ కంపెనీ లో ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం కూడా విధుల్లో ఉండగా ఒక లారీ లో పౌడర్ ను లోడ్ చేసి తిరిగి వెనకకు వచ్చే క్రమంలో లారీ యొక్క డ్రైవర్ నిర్లక్ష్యంగా ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా లారీని ముందుకు తీయగా ప్రమాదవశాత్తు ఫోర్క్ లిఫ్ట్ క్రింద మహేష్ పడిపోగా తలకు బలమైన రక్త గాయం అవడంతో అక్కడే మృతి చెందినాడు.సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి దవాఖానకు తరలించారు. నిర్లక్ష్యంగా లారీ నడిపిన వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సినీ నిర్మాత అల్లు అరవింద్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కోరుకొండ, నేటి శుభోదయం ప్రతినిధి: ప్రముఖ సినీ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ ను రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పరామర్శించారు. ఇటీవల మాతృవియోగంతో బాధపడుతున్న అల్లు అరవింద్ ని, వారి కుటుంబ సభ్యులను హైదరాబాద్ లో వారి స్వగృహానికి వెళ్లి.. మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పరామర్శించారు. కొంతసేపు వారి కుటుంబ సభ్యులతో గడిపారు. ఈ సందర్భంగా స్వర్గీయ అల్లు రామలింగయ్య స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావులకు ఉన్న సన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజా వెంట ఆయన స్నేహితులు, సన్నిహితులు పాల్గొన్నారు.

## మాణిక్యమ్మ కాలనీ లడ్డు వేలంలో ఎస్ఆర్ కె టీం 45 వేలకు కైవసం



రాజేంద్రనగర్,సెప్టెంబర్7(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ లోని మాణిక్యమ్మ కాలనీ లోని ఇంద్రారెడ్డి యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవాల కమిటీ లోని గణేష్ విగ్రహం దగ్గర ఉన్నటువంటి లడ్డు వేలంలో ఎస్ ఆర్ కె టీం 45000 దక్కించుకుంది.



ఈ కార్యక్రమంల ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామదేవత గంగాలమ్మ తల్లి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు..



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో గ్రామ దేవత గంగాలమ్మ తల్లికి



ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున భాజ భాజంత్రీలు, మంగళ వాయిద్యాలు నడుమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వచ్చే సంవత్సరం గంధ అమావాస్యకు గంగాలమ్మ తల్లి గావు సంబరం అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

## లేమూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జనారెడ్డి



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07:): మహేశ్వరం నియోజకవర్గం లేమూరు గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ పంచాయతీ రాజ్ – గ్రామీణ నీటి సరఫరా మంత్రి,మొదటి తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కుందూరు జనారెడ్డి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,భక్తులు కూడా ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చూడ చక్కని మణికొండ మణికొండ మున్సిపాలిటీలోని సెక్రటేరియట్,శ్రీరామ్ నగర్ కాలనీల దుస్థితి




రాజేంద్రనగర్,సెప్టెంబర్7(నేటి శుభోదయ): మణికొండ సెక్రటేరియట్ శ్రీరామ్ నగర్ కాలనీలోని పాదాచారులు,వాహన దారులు ఇంటి నుండి బయటకు వెళ్లి రావడానికి జంకుతున్నారని,తిరిగి ఇంటికి వచ్చే లోపు రహదారి పరిస్థితిని బట్టి శరీరంలోని ఎముకల స్థితి గతులు ఎలా ఉంటాయో అని బెంబేలు పడుతూ,నానా అవస్తలు పడుతున్నారని స్థానికులు వాపోయారు.కాలనీ చివరలో కూడా నీటి సరఫరా వ్యవస్త బాగుండాలనే సదుద్దేశంతో కొంత మేర స్థలాన్ని కేటాయించి అక్కడ నీటి ట్యాంక్ కట్టడం వరకు సబబుగా ఉన్నను,అధికారుల అశ్రద్ధ వలన నీటి ట్యాంక్లో నీటిని నింపి సరఫరా చేయకుండా ఖాళీగా పెట్టడంతో పరిసర ప్రాంతాలలో స్థానికులు చెత్త చెదారం వేయడం పరిపాటి కాగా,ఖాళీ స్థలంలో చెత్తా చెదరంతో పాటు కార్లు పార్కింగ్ చేయడంతో మొదలుపెట్టి ప్రస్తుతం తడకలతో కుటీరం కట్టడం ముస్ముందు అది కాస్త ఖబ్జాకు గురయ్యే ప్రమాదం ఎంతైనా ఉందని పరిష్కారంగా తడకలతో కట్టిన కుటీరంను తొలగించి చెత్త కుప్పలను తీసివేయాలని స్థానిక ప్రజలు తెలియ పరుస్తున్నారు.మణికొండలో దాదాపు అన్ని పుర వీధులు చెత్త కుప్పలతో ఉండడం సర్వసాధారణ విషయమని,సంబంధిత అధికారులెమో తమకు ఏమి పట్టనట్టు గమ్మున ఉండడం విచిత్రం కాగా స్థానిక ప్రజలు తమ బాధలను ఎవరికి చెప్పాలో తెలియడం లేదని వాపోతున్నారు.కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి రహదారుల మరమ్మత్తులు చేపట్టండి అని,చెత్త కుప్పలను వెంట వెంటనే తరలించి పిల్లల వయోజనుల ఆరోగ్యాలు దెబ్బతినకుండా చూడవలసిన కనీస బాధ్యతలని సక్రమముగా నిర్వర్తించాలని స్థానికు ప్రజలు విన్న వించుకొంటున్నారు.












## ప్రవక్త మొహమ్మద్ ( స ) జీవితం సందేశం సభ పోస్టర్ల ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 20 తేదీన ఖమ్మం నగరం లోని భక్త రామ దాసు కళాక్షేత్రం లో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యం లో నిర్వహించనున్న భారీ ధార్మిక బహిరంగ సభ పోస్టర్లను శని వారం మధిర నియోజక వర్గ వ్యాప్తం గా ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతి, సంఘం తెలంగాణ జనరల్ సెక్రటరి షేక్ మొహమ్మద్ గౌసోదీన్, ఉపాధ్యక్షులు షేక్ హుసేన్ లు మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథులుగా ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర రాంపూర్ ఎంపీ మౌలానా ముహిబుల్లా నద్వి , పంజాబ్ షాహి ఇమామ్ మౌలానా మొహమ్మద్ ఉస్మాన్ , జె ఎన్ టీ యూ ప్రొఫెసర్, సూఫీ శాంతి సంఘం వ్యవస్థకులు డాక్టర్ హాఫీజుర్ రెహమాన్ హాజరు అవుతున్నారని తెలిపారు. వీరితో పాటు తెలుగు ప్రసంగికులు మౌలానా అబ్దుల వస్తా ఆన్ ,మదర్సా దారుల్ ఉలుమ్ కరస్పాండెంట్ మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖా స్మి , ముఫ్తీ అత్ హర్ ఖా స్మి ( కోదాడ ) లు విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో మధిర మండల అధ్యక్షులు షేక్. గాలిబ్ నాయకులు బాసిత్ అలీ, మహబూబ్ పాషా, అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున కాలనీ అభివృద్ధి కమిటీ ఎంపిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా బర్మలి జంగయ్య, మంచన్ పల్లి రమేష్ గౌడ్



షాద్ నగర్,సెప్టెంబర్7(నేటి శుభోదయ): పట్టణంలోని పరిగి రోడ్డులో గల మల్లికార్జున కాలనీలో నూతనంగా కాలనీ అభివృద్ధి కమిటీనీ కాలనీ వాసులు ఎంపిక చేసుకున్నారు.మల్లికార్జున కాలనీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు ఈ నూతన కమిటీ పనిచేస్తుంది.రెండు సంవత్సరాలు కొనసాగనున్న ఈ కమిటీ అధ్యక్షుడిగా బర్మలి జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా మంచన్ పల్లి రమేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా ఆగిరు శ్రీనివాస్,పురుషోత్తం,ఉపాధ్యక్షులుగా కరుణాకర్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,బెన్నూరి రాజేష్,గుర్రంపల్లి మల్లేష్,కోశాధికారిగా రఘు నాయక్,కార్యదర్శులుగా పరమేశ్వర్ రెడ్డి,రమేష్ గౌడ్, మల్లారెడ్డి,హరీష్,కార్యవర్గ సభ్యులుగా సాయి కుమార్, మధు సుధన్ రెడ్డి,దొంతుల సురేష్,జగన్ ముదిరాజ్, వెంకటేష్,ప్రవీణ్ రెడ్డి,కావలి శ్రీనివాస్,గండి మహేష్, కొటేష్,నర్సింలు,సలహా దారులుగా బద్రప్ప,రామచంద్రాచారి,శేఖర్ గౌడ్,చెగురి రాఘవేందర్ గౌడ్,నిజలిగం,సంజీవ్ రెడ్డి,బలవంత రెడ్డి తదితరులు ఎంపికయ్యారు.ఆదివారం ఎంపికైన నూతన కమిటీ కార్యవర్గాన్ని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు.



## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి కలిసి క్షీరాభిషేకం




నేటిశుభోదయ/తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బిజెపి నాయకులు.భారత ప్రజలను దృష్టిలో ఉంచుకుని బలుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీఎస్టీ టాక్స్ తగ్గించి పేద ప్రజల అభివృద్ధి కి నిత్యం పాటు పడుతున్న నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు.ప్రజలతో కలిసి బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు. కల్వకోలు యాదగిరి.సి ఎచ్.రాము అధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చెయ్యటం జరిగింది.అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.రాష్ట కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మైనారిటి జిల్లా అధ్యక్షుడు సాదక్ అల్లీ,పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు పల్లి వెంకటయ్య. మల్లేష్ గౌడ్,ఎం డి ఆరీప్,రాఘవేందర్ గౌడ్.అశోక్ చారి,శరత్ చారీ. సతీష్ చారి శివ,అంజనేయులు గౌడ్,రాజు,బిజెపి కార్యకర్తలు,అభిమానులుగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా వైఎస్సార్సీపీ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




కాకినాడ జిల్లా ప్రత్తిపాడు/కిర్లంపూడి (నేటి శుభోదయ) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దగా చేయడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ పెద్దాపురంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విమర్శించారు. ఆదివారం కిర్లంపూడి లో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో ఈ నెల 9వ తేదీన జరిగే అన్నదాత పోరు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నదాత పోరు పోస్టర్లను వైసిపి నాయకులు ఆధ్వర్యంలో గిరిబాబు ఆవిష్కరించారు. గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు కారణంగా యూరియా కొరత నెలకొని రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే బస్తా యూరియా ఇస్తామంటూ నిబంధన పెట్టడం దుర్మార్గమన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి నేతలపై చంద్రబాబు విచిత్రంగా స్పందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో యూరియా కొరత ఉన్నప్పటికీ అధికారులు యూరియా అందుబాటులో ఉందని ఎక్కడా కొరత లేదని అధికారులు చే కూటమి ప్రభుత్వం చెప్పించడం సిగ్గుచేటు అన్నారు. ఈనెల తొమ్మిదో తేదీ పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర జరిగే అన్నదాత పోరు యాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పార్టీ శ్రేణులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌతు స్వామి, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి, గొల్లు దివానం, శిడగం వెంకటేశ్వరరావు, కాకి నాని, రామిశెట్టి నాని, నరాల శ్రీను, గొల్లపల్లి కాశి తదితరులు పాల్గొన్నారు.



## ముదునూరికి వైసీపీ నేతలు సంఘీభావం..

### రామరాజు పై అక్రమ కేసు పెట్టడంపై అండగా ఉంటామని భరోసా..



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శు భోదయ): ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు తండ్రి రామరాజు పై ఇటీవల రాజకీయ కక్షలో భాగంగా మహిళతో అక్రమ కేసు బనాయించడంపై ఉభయగోదావరి జిల్లాల నుండి వైసీపీ నేతలు ఆదివారం మురళి రాజు స్వగ్రామం ధర్మవరంలో ఆయన నివాసం వచ్చి సంఘీభావం తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్ని రాజకీయ కుట్రలు చేసిన పార్టీ తరఫున అండగా నిలుస్తామని మురళి రాజుకు భరోసా కల్పించారు. ఈ పరిణామంపై అమలాపురం కు చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జొన్నూరి బాబి ముఖ్య నాయకులు, పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి శ్రీ గుడాల హరి గోపాలరావు ( గోపి ) , రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి మరియు కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఇన్చార్జి కర్రా జయ సరిత, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్, సివియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు తదితరులు కలిసి ముదునూరి మురళీకృష్ణ రాజు నివాసానికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. కష్ట కాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి మురళీ రాజు కృతజ్ఞతలు తెలిపారు



## రాచపల్లి అపీత కుచాంబ అరుణాచలేశ్వరుని దర్శించుకున్న దత్త పీఠం ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ..



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి శ్రీ అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామిని ఆదివారం అవధూత దత్త పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి దివ్య ఆశీస్సులతో అవధూత దత్తపీఠం ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ ప్రతిపాడు మండలం రాచపల్లిలోని అరుణాచలేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించారు. ఆలయ విశేషాలు తెలుసుకున్నారు. అరుణాచలేశ్వర వైభవాన్ని కళ్ళకు కట్టిన రాచపల్లిలోని క్షేత్రాన్ని చూసి ఆయన మంత్రముగ్ధులయ్యారు. అనంతరం అరుణాచలేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక సభలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆలయ వ్యవస్థాపకులు స్వామి రామానంద ఇతర ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వినాయక నిమజ్జననికి సహకరించిన అధికారులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



రాజేంద్రనగర్,సెప్టెంబర్7(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ ఉపాధ్యక్షులు నారగుడం మల్లారెడ్డి,శ్రీధర్, బొక్క బాల్ రెడ్డి,పి మల్లేష్ యాదవ్,జగన్,రఘు,మాల్ల రెడ్డి,వేణు, వై.గోపాల్,బాలకృష్ణ,సభ్యులు మగాని శివ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులకు,అధికారులకు,ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## జనసేన పార్టీ జిల్లా జాయింట్ కార్యదర్శి మేడిశెట్టి శివరాంని పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





కోరుకొండ, నేటి శుభోదయం ప్రతినిధి: ఇటీవల ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న సీనియర్ నాయకుడు, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ మేడిశెట్టి శివరాంని కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామంలో వారి స్వగృహంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పరామర్శించారు. శివరామ్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనల ప్రకారం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సూచించారు. కొద్దిసేపు వారి కుటుంబ సభ్యులు, పిల్లలతో గడిపారు. శివరాం త్వరలోనే కోలుకొని ఎప్పటి లాగానే తన దైనందిన జీవితం, వ్యాపార కార్యకలాపాలు, పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గ్రామంలోని పలు కుటుంబాల వారిని కూడా ఎమ్మెల్యే బలరామకృష్ణ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి



## ప్రశాంతంగా గంగమ్మ వడికి గణనాథులు

### రాష్ట్రవ్యాప్తంగా ముగిసిన మహా గణపతుల నిమజ్జనం



నేటిశుభోదయ/తలకొండపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార యంత్రాంగం,నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.ఏ.అజీజ్ మాట్లాడుతూ తెలంగాణ సహా దేశవ్యాప్తంగా మహా గణపతుల నిమజ్జనాలు ప్రశాంతంగా ముగిశాయి.ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేక చొరవతో ఎక్కడా,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదు.హైదరాబాద్ లో ఖైరతాబాద్,బాలాపూర్ గణేషులకు ప్రపంచస్థాయి విశిష్టత ఉండటం వల్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా లోటుపాట్లు లేకుండాశోభాయాత్రకుపోలీసులు,అధికార యంత్రాంగం కృషి చేసింది.రాష్ట్రవ్యాప్తంగా విఘ్నేశ్వరుల నిమజ్జనాలకు ప్రత్యేక నిఘా పెట్టి బందోబస్తు ఏర్పాట్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారు.స్వయంగా ట్యాంక్ బండ్ వద్ద గంగమ్మ ఒడికి చేరుతున్న లంబోదరుల రద్దీని పర్యవేక్షించారు.శోభాయాత్ర, నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో చేసేందుకు సహకారించిన ప్రజలకు,పోలీసులు,ట్రాఫిక్,పంచాయతీ సిబ్బంది,పలు అధికార యంత్రాంగాలకు కృతజ్ఞతలు గ్రామాల్లో ఏ పండుగనైనా..ఐకమత్యంగా జరుపుకుని శాంతికి కృషి చేయాలని తెలిపారు.

## హైదరాబాద్ స్టైల్ లో గోదావరి జిల్లాలోనూ ఒకేసారి వైభవోపేతంగా గణేష్ నిమజ్జన మహోత్సవాలు







కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: హిందువుల అతి పవిత్రంగా జరుపుకునే గణపతి నవరాత్రి మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. తదుపరి నిర్వహించే గణేష్ నిమజ్జన మహోత్సవాలు గోదావరి జిల్లాలో ఈసారి కన్నుల పండుగ కొనసాగాయి. స్వామి వారు ఉత్సవాలు 9 రోజులు ముగియడం.. వెను వెంటనే 7వ తేదీ ఆదివారం రాత్రి చంద్రగ్రహణం ఉండడంతో నిమజ్జనోత్సవాలు వేగవంతంగా జరుపుకున్నారు. పల్లెలు, పట్టణాలు, నగరాలు వ్యత్యాసం లేకుండా గణపతి శిబిరాల వద్ద నుంచి శని, ఆదివారాల మధ్యాహ్నానికే స్వామివారి ఊరేగింపులు, నిమజ్జనాల ప్రక్రియ పూర్తి గావించారు. అదేవిధంగా రాజమహేంద్రవరం, రాజానగరం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలోనూ గణేష్ నిమజ్జనోత్సవాలు జోరుగా కొనసాగాయి. ప్రత్యేక రథాలపై వినాయక విగ్రహాలను అతి సుందరంగా అలంకరించి, బ్యాండ్ మేళాలు, మంగళ వాయిద్యాలు, తీన్మార్ డప్పులు, బాణాసంచా కాల్పులతో స్వామివారి ఊరేగింపులు విజయవంతంగా నిర్వహించారు. దాదాపు అన్ని ఉత్సవ శిబిరాల వద్ద నుంచి వినాయక విగ్రహాలు ఒకేసారి బయలుదేరడంతో హైదరాబాద్ తరహా నిమజ్జోత్సవాలు తలపింప చేశాయని, భక్తులు సందర్శకులు వాక్యానిస్తున్నారు. స్వామి వారి రథాల ఊరేగింపులతో నగరాలు పట్టణాలు పల్లెలు సైతం పండగ వాతావరణం సంతరించుకుంది.

# చల్లా పై కేసు నమోదు

కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలోని బసవయ్య రమేశ్, ఇంటి వద్ద గణేష్ నిమజ్జనం జరుగుతున్న సందర్భంలో చల్లా మోహన్ రావు, మరికొంతమంది చట్టవిరుద్ధంగా సమావేశపరిచి బసవయ్య రమేశ్ ఇంట్లోకి నేరపూరితంగా ప్రవేశించి , అసభ్యకరమైన పదజాలం తో తిడుతూ ,రాళ్లను బసవయ్య , రమేశ్ ఇంటిపై విసిరారు. ఫలితంగా బసవయ్య , రమేశ్ కుమార్తె నిహారిక ముఖంపై గాయాలు అయ్యాయి. బసవయ్య , రమేశ్ సోదరుడు మంగపతి, అతని మామ కుమారుడు రామారావును రాళ్లతో కొట్టి, వారి చేతులను పిడికిలితో కొట్టి, కిటికీ అద్దాలను రాళ్లతో ధ్వంసం చేసి, చంపుతామని బెదిరించారు. బసవయ్య, రమేశ్ పిర్యాదు మేరకు కొణిజర్ల ఎస్ ఐ చల్లా మోహన్ రావు, మరికొంతమంది పై రెండు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## జాతి ఘర్షణల తర్వాత, తొలిసారి మణిపూర్‌కు ప్రధాని మోడీ.!

**న్యూఢిల్లీ,:** 2023లో మణిపూర్‌లో కుకీలు, మైయితీలకు మధ్య జాతి ఘర్షణలు ప్రారంభయ్యాయి. అప్పటి నుంచి ఆ రాష్ట్రం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. ఇప్పుడిప్పుడే శాంతి నెలకొంటోంది. ఘర్షణలు ప్రారంభమైన రెండేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్రమోడీ మణిపూర్ పర్యటనకు వెళ్లుతున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ సెప్టెంబర్ 13న ఇంఫాల్‌కు చేరుకుని, చారిత్రాత్మక కాంగ్లా కోట లోపల జరిగే సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత చురచంద్‌పూర్‌కు వెళ్లనున్నారు. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో, ఇంఫాల్ అంతర్జాతీయ విమానాశ్రయం లోపల సుందరీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. డివైడర్లకు పెయింట్ వేస్తున్నారు. రోడ్డు పక్కల ఉన్న పొదల్ని కత్తిరిస్తున్నారు. భద్రత పెంచడం వల్ల ప్రయాణికులు ముందుగానే ఎయిర్ పోర్టుకు చేరుకోవాలని అధికారులు ప్రయాణ సలహా కూడా జారీ చేశారు. ఇంఫాల్ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో కాంగ్లా కోటకు చేరుకుని, 15000 మంది ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించనునన్నారు. ఇప్పటికే వేదిక వద్ద ఉన్న హెలిప్యాడ్‌ను పునరుద్ధరించే పనిలో అధికారులు వేగంగా పనిచేస్తున్నారు. భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. 24 గంటలు నిఘా పెడుతున్నారు. అనధికారికంగా ఫోటోలు తీయడం నిషేధించబడింది. ఈ కార్యక్రమం తర్వాత, చూరచంద్‌పూర్‌లోని పీస్ గ్రౌండ్‌లో జరిగే సమావేశంలో ప్రధాని ప్రసంగించనున్నారు. మైదానంలో 9000 మంది హాజరయ్యే అవకాశం ఉంది. ప్రధాని మణిపూర్ పర్యటన నుంచి అక్కడి ప్రజలు చాలా ప్రకటనలు ఆశిస్తున్నారు. చురాచంద్‌పూర్‌లోని ప్రజలు ప్రధానికి వ్యక్తిగతంలో మెమోరాండం ఇవ్వాలని యోచిస్తున్నారు.

## తిరుమల వెళ్లే భక్తులకు షాక్.. ఆలయం మూసివేత

**అమరావతి,:** తిరుమల వెళ్లే వారికి బిగ్ షాక్. సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయాన్ని టీటీడీ మూసివేసింది. ఆలయ ద్వారాలు తిరిగి రేపు తెల్లవారు జామున 3 గంటలకు తెరవనున్నట్లు అధికారులు తెలిపారు. ద్వారాలు తెరవగానే ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు, పూజా కైంకర్యాలను అర్చకులు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తామని టీటీడీ వెల్లడించింది. అయితే, అన్నప్రసాద సముదాయాన్ని రేపు ఉదయం 8:30 గంటల వరకు మూసి వేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు తెలిపారు. ఈ సమయంలో భక్తులకు పంపిణీ చేయడానికి 30 వేల ఆహార ప్యాకెట్లను రెడీ చేసినట్లు వెల్లడించారు. అలాగే, రేపు సిఫార్సు లేఖలపై జారీ చేసే వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. చంద్రగ్రహణం కారణంగా ఆలయంలో జరిగే ఈ మార్పులను భక్తులు గమనించాలని సూచనలు జారీ చేసింది.

# ఉపాధి కి అర్హులుగా ఐదు కుటుంబాలకే ప్రాధాన్యత

### గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఏమాయె 44వ డివిజన్ లో వీధి వ్యాపారుల ప్రాంగణంలో అతిగా వ్యవహరిస్తున్న పరిస్థితి మంత్రి తుమ్మల, కమీషనర్ కు ఫిర్యాదు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 44వ డివిజన్ లో గల వీధి వ్యాపారుల ప్రాంగణంలో చిరు వ్యాపారం పేరుతో అక్కడి చిరు వ్యాపారులు అతి చేయడంతో అనేక మంది కి ఇబ్బందులు తప్పడం లేదు అనడానికి ఎలాంటి సందేహం అవసరం లేదు మరి. గత ప్రభుత్వంలో వీధి వ్యాపారుల ప్రాంగణం కోసం 2020 ఆగస్ట్ 27న అప్పటి ప్రభుత్వం ఇచ్చిన లైసెన్సు లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందని, ఆనాటి నుండి నేటి




వరకు 44వ డివిజన్లోని ఓ వర్గం లోని కేవలం ఐదు కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు, బంధువులు, వారికి సంబంధించి వారికి మాత్రమే వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఇష్టారాజ్యంగా వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ టెక్స్టైల్స్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్, మేయర్ పునుకొల్లు నీరజ కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిసింది. ఈ వీధి వ్యాపారుల ప్రాంగణంలో సుమారు 200 మంది లైసెన్సు లేకుండా వారి ఇష్టారాజ్యంగా, ఆంధ్రా నుండి వచ్చిన వారి బంధువులను తీసుకోచ్చి వ్యాపార కార్యకలపాలు కొనసాగిస్తున్నారన్నారు. మంత్రి, కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని పేద ప్రజలకు లైసెన్సు ఇప్పించాలని కోరారు. డ్రా పద్దతిలో షాపులను మంజూరు చేయాలని, వీధి వ్యాపారస్తుల షాపులు కేటాయించే సమయంలో వారి యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు పరిగణలోకి తీసుకొని, గతంలో ఇచ్చిన షాపులు మినహా కొత్తగా లైసెన్సులు మంజూరు చేసేవారికి యస్సి. యస్టి. బిసి, మైనారిటి, వికలాంగులకు అవకాశం ఇవ్వాలని కోరారు. గత 5 సంవత్సరాల నుండి మున్సిపాలిటికి వీధి వ్యాపారుల ప్రాంగణం నుండి ఎటువంటి ఆదాయం లేనందున, ఇప్పటి నుండి అయిన షాపులకు ప్రతి నెల మున్సిపాలిటికి ఆదాయం కొరకు ప్రతి షాపుకు రెంటును నిర్ణయించగలరని కోరారు. వ్యవసాయ మార్కెట్ నిర్ణయించిన ధరలకే అమ్మకాలు కొనసాగించాలని, వ్యాపారులకు తెలియజేయాలని, ధరల పట్టికను వీధి వ్యాపారుల ప్రాంగణంలో అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. మార్కెట్ కమిటి నిర్ణయించిన ధరలు కాకుండా ఇష్టారాజ్యంగా అమ్మిన యెడల చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలని, గతంలో వ్యాపారులకు కొనుగోలు దారులకు మధ్య గొడవలు జరిగి టూ టౌన్ పియస్ లో అనేక ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వీధి వ్యాపారుల ప్రాంగణంలో అధికార పార్టీ కి చెందిన డివిజన్ నేత ప్రమేయం తో వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాథుడే కరువైందనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఈ వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న ఆగడాలపై పలు మార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఈ వీధి వ్యాపారుల ప్రాంగణంలో కొంతమంది సబ్ లీజు పేరుతో సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇక్కడ ఉన్న చిరు వ్యాపారులు రాజకీయ నాయకుని అడ్డు పెట్టుకొని పలు కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంబంధించిన అధికారులు స్పందించిక పోవడం శోచనీయం. తక్షణమే మంత్రి, కలెక్టర్, మార్కెట్ అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే అర్హులకు దుకాణాలను కేటాయించాలని ఎస్ సి, ఎస్ టి, బి సి, వికలాంగులు, డ్వాక్రా సంఘాల బాధ్యులు కోరుతున్నారు. తక్షణమే మార్కెట్ ఆధ్వర్యంలో ఎస్టేట్ ఆఫీసర్ ను నియమించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అసలైన లబ్ధి దారులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరుతున్నారు.

# 'షాంఘై'లో భారత్ సాధించిందేమిటి?



చైనాలోని తియాన్‌జిన్‌లో జరిగిన షాంఘై సహకార సదస్సు ప్రపంచ దేశాలను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ సదస్సు ఫోటోలు వెల్లువలా వైరల్ అయ్యాయి. అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్‌కు గట్టి సందేశం పంపడమే ఈ సదస్సు లక్ష్యం. కానీ ఈ ప్రతీకవాదానికి అతీతంగా భారత దేశానికి సంబంధించి ఏదైనా నిజమైన ప్రాముఖ్యతను కలిగి ఉందా? భారతదేశం తన లక్షాలను ఏవైనా సదస్సులో ప్రస్తావించగలిగిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతర్జాతీయ సంస్థలు చాలా తక్కువగా పాల్గొనే సదస్సుల్లో షాంఘై ఒకటి. అమెరికా టారిఫ్‌ల షాక్‌కు గురవుతున్న భారత్‌కు ఈ పరిస్థితుల్లో అనుకూల ప్రత్యామ్నాయ అవకాశం చైనా అనిపించింది. చైనా ఆతిథ్యంలో షాంఘై సదస్సులో భారత్ అమితాసక్తితో పాల్గొనడం భారత్‌కు ఇతర అవకాశాలు ఉన్నాయని అమెరికాకు గట్టి సందేశం ఇచ్చినట్టయింది. భారత దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి పర్యాయ వేదికలుగా షాంఘై, బ్రిక్స్ సదస్సులు ఉంటున్నాయి. కొంతమందికి అవి భారత సార్వభౌమత్యాన్ని, ఆత్మాభిమానాన్ని నొక్కి చెబుతాయి. భారత దేశం రష్యా, చైనా వంటి గొప్పశక్తుల వైపు మొగ్గు చూపుతోందనే సందేశం అందిస్తోంది. భారత్ భౌగోళిక రాజకీయ, ఆర్థిక భవిష్యత్ అవసరాల దృష్ట్యా షాంఘై సదస్సు ప్రయోజనాన్ని ప్రశ్నించడానికి ఇదే సరైన సమయం. షాంఘై సదస్సు యురేసియా దేశాల కూటమి. ఇందులో రష్యా, చైనా, ఇరాన్, మధ్య ఆసియా దేశాల భాగస్వామ్యం ఉంటోంది. ఈ కూటమిలో భారత్, పాక్ కూడా ఉన్నాయి. భారత్ వలె కాకుండా ఈ దేశాలన్నీ అప్రజాస్వామికమైనవి. మానవ హక్కులపై ప్రశ్నించే రికార్డు వీటికి ఉంది. ఇవి తమ విదేశీ విధానంలో పశ్చిమదేశాలపై వ్యతిరేకత ప్రతిబింబిస్తుంది. పశ్చిమదేశాలపై ఇవి తిరుగుబాటు సభ్యదేశాలుగా ప్రచారం పొందాయి. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ఈ మూడు దేశాలను మరింత సన్నిహితం చేశాయి. భారత్ మాత్రం పశ్చిమదేశాలకు వ్యతిరేకం కాదు కానీ, పశ్చిమేతర దేశం. ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి భారత్ చాలా కష్టపడుతోంది. అయితే షాంఘై సదస్సు తన వైఖరిలో పశ్చిమదేశాలపై వ్యతిరేకతను స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ దేశాల వ్యవహారాల్లో అమెరికా ఆధిపత్యం పెరిగిపోతున్న కాలం లోనే ఈ షాంఘై సదస్సు ఆవిర్భవించింది. అమెరికా విధానంలో మార్పులపై భారత్ ఆందోళన చెందుతున్నప్పటికీ, టెహ్రాన్, మాస్కో, బీజింగ్ దేశాల వారితో భారత్ సహజంగా పొత్తు పెట్టుకోలేదు. చైనా తప్ప ఈ దేశాలేవీ భారత్‌కు ప్రధాన ఆర్థిక భాగస్వాములు కావు. 2022లో ఉక్రెయిన్‌పై దాడి తరువాత రష్యా ఒక్కటే భారత్‌కు మిత్రదేశంగా నిలిచింది. భారత్ రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం ద్వారా రష్యా నుంచి మనం చమురు తీసుకుంటున్నా మొత్తం వాణిజ్యం గణాంకాలు చాలా సూక్ష్మమైనవే. యురేసియన్ ఎకనామిక్ యూనియన్‌లో భారత ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ బ్రిటన్, దక్షిణ కొరియా, వంటి ప్రధాన ఆర్థిక దేశాల స్వేచ్ఛా వాణిజ్యంతో సరిపోల్చలేం. అందువల్ల షాంఘై సహకార సదస్సు వినియోగం ఆర్థిక రంగంలో పరిమితమే. ఇది ప్రధానంగా రాజకీయ భద్రతా కూటమిగా కొనసాగుతుంది. ఆ కోణంలో చూసినా భారత్ ఏం పొందగలుగుతుంది? భద్రతాపరంగా చైనా, పాకిస్తాన్ దేశాల నుంచే సవాళ్లను భారత్ ఎదుర్కొంటోంది. ఈ దేశాల సవాళ్లలో ఏదైనా పరిష్కరించడానికి షాంఘై సదస్సు సహకరిస్తుందా? అన్నది ప్రశ్నార్థకం. తూర్పు లద్దాఖ్ సరిహద్దు ప్రతిష్టంభన లేదా ఆపరేషన్ సిందూర్‌లో కానీ చైనా నుంచి భారత్‌కు మద్దతు లేదా సానుభూతి ఏదీ లభించడం లేదు. ప్రస్తుతం భారత్ చైనా సంబంధాలు మళ్లీ పెనవేసుకుంటున్నప్పటికీ భారత్‌కు వ్యతిరేకంగా తమ విధానాలను అనుసరించడమే చైనా, పాకిస్థాన్ లక్షాలుగా గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నాయి. షాంఘై సదస్సు నుంచి పహల్గాం ఉగ్రదాడిపై నిరసన ప్రకటన వెలువడినప్పటికీ, అలాంటి సంయుక్త ప్రకటన పాకిస్థాన్ లోని జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి విషయంలోనూ వెలువడిన విషయం గుర్తుంచుకోవాలి. అందువల్ల పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సదస్సులో ప్రతీకాత్మక ప్రస్తావన ఒక స్వల్ప ఎత్తుగడ మాత్రమే. ఈ సదస్సు రాజకీయంగా భారీ సంకేతాలు అందించినా, అసలు వాస్తవ విషయాల ప్రస్తావన మాత్రం కంటితుడుపుగా మిగిలాయి. పశ్చిమ దేశాల నుంచి పెట్టుబడులు రాబట్టడం, సాంకేతిక సహకారం పొందడం, వాణిజ్యాభివృద్ధి ఇవే భారతదేశ పరివర్తనకు కీలకం. ఇవి సాధించాలంటే అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలు పెంపొందించుకోవడం తప్పనిసరి. ఈ దేశాలతో షాంఘై సదస్సు సభ్యదేశాలకు పోలిక ఏమాత్రం లేదు. టారిఫ్‌ల అస్తవ్యవస్త ప్రపంచంలో భారత్ ఐరోపా యూనియన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య బంధాలను వేగంగా పెంపొందించుకోవడమే ప్రత్యామ్నాయం. అలాగే ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఆర్థిక మైత్రీ బంధాలు పటిష్టం కావలసి ఉంది. చైనాపాకిస్థాన్ సంబంధాలు మరింత గాఢంగా బలపడడం, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో పాకిస్థాన్‌కు చోటు కల్పించడం భారత్‌కు మంచి పరిణామాలు కావు. అయినప్పటికీ అమెరికా నుంచి భారత్ దూరం కావాలనుకోవడం సరైన వ్యూహం కాదు. అలాగే భారత్ ఎదుర్కొంటున భౌగోళిక రాజకీయ, ఆర్థిక సమస్యల విషయంలో షాంఘై సదస్సు ఉపయోగపడుతుందని భావించడం ఎండమావి వంటిది. కానీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి చైనా వెళ్లడం ఉత్పాదక ప్రయోజనం కలిగించిందని భారత ప్రధాని మోడీ అభివర్ణిస్తున్నారు. కానీ మోడీ పర్యటన కొన్ని అవకాశాలను కోల్పోయిందన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.

# ఎరువులకు ఎందుకీ కరవు?




భూమి మీద మానవుని జీవనం సాగుతో ముడిపడి ఉంది, సాగుకు సారవంతమైన నేలలు కీలక పాత్రపోషిస్తాయి. కావున భూమిపై సాగుకు సారవంతమైన నేలలు ఇంధనం లాటివి. సాధారణంగా ఒక సెంటిమీటర్ సారవంతమైన నేలల తయారీకి వివిధ రకాల వాతావరణ పరిస్థితులలో అనేక వందల సంవత్సరాలు పడుతుంది. మన దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ రకాల నేలలు ఉన్నాయి. భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసిఎఆర్) ప్రకారం మన దేశంలో ఉండే ముఖ్యమైన నేలలు ఒండ్రు, నలుపు, ఎరుపు, లాటరైట్, శుష్క/ఎడారి, అడవి/పర్వత, పీటీ/చిత్తడి, లవణ/ఆల్కలీన్ లాంటి నేలలు ఉన్నాయి. తెలంగాణలో ఎర్రనేలలు, నల్ల నేలలు, ఒండ్రు నేలలు, లాటరైట్ నేలలు ప్రధానమైనవి. మొక్కలు వృద్ధి చెందడానికి అనేక పోషకాలు అవసరం అందులో నత్రజని (ఎన్), భాస్వరం (పి), పొటాషియం(కె) లు మొక్కల ఎదుగుదలకు ముఖ్యమైన పోషకాలు. అయితే నేటికీ దేశ నేలలలో మొక్కలకు అవసరమైన ప్రధాన పోషకాల లోపం వుంది. నేలల సారవంతాన్ని నిర్ధారించడానికి నేలల ఆరోగ్య పట్టి (ఎస్‌హెచ్‌సి) పథకం కింద సేకరించిన (2015-2019) నేల నమూనాల పరిశీలించగా వెలువడ్డ ఫలితాల ప్రకారం మన దేశ నేలల్లో చాలా రాష్ట్రాల్లో నత్రజని స్థాయి చాలా తక్కువగా ఉంటుంది, భాస్వరం స్థాయి అనేక రాష్ట్రాలలో తక్కువగా లేదా మధ్యస్థంగా ఉంది. పొటాషియం స్థాయి వివిధ రాష్ట్రాల్లో మధ్యస్థంగా ఉంది. సాధారణంగా నేలలు వాటి ఉత్పాదకతలో విభిన్నంగా ఉంటాయి. పెరుగుతున్న దేశ జనాభాకు సరిపడా ఆహారం ఉత్పత్తి చేయాలంటే సాగు దిగుబడి పెరగాలి. అందుకు ఆరోగ్యకరమైన పంటలకు సరిపడా ఎరువులు ముఖ్యం. అయితే, గత కొన్ని సంవత్సరాలనుండి ఎరువుల కొరత గమనిస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడ చిన్న ఘర్షణలు జరిగినా దేశ ఎరువుల ఉత్పత్తి, సరఫరపై ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి. తెలంగాణలో మళ్లీ ఎరువుల గందరగోళం కొనసాగుతున్నది. ఎరువుల కోసం రైతులు రేయింబగళు వరసలో చెప్పులు, పాసు పుస్తకాలు లేదా స్వయంగా రైతులే మండుటెండలో నిల్చొని పడిగాపులు గాస్తున్నారు. ఇక రాష్ట్రంలో ఎరువుల అమ్మకాల్లో అక్రమాలు కొనసాగుతున్నాయి. రైతుల అవసరాలను ఆసరా చేసుకొని కొందరు డీలర్లు షరతులతో కూడిన యూరియా అమ్మకాలను కొనసాగిస్తున్నారు. యూరియా కొనుగోలు చేస్తున్న రైతులకు గడువు ముగిసిన, నకిలీ పురుగు మందులను అంటగట్టుతున్నారు. మరోవైపు రాయితీ మీద సాగుకై రైతులకు ప్రభుత్వం కేటాయించిన యూరియాను రాజకీయ నాయకులు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన రెసిన్ తయారీ, ఫెవికాల్, పశువుల దాణా లాంటి పరిశ్రమలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఎరువుల నియంత్రణ ఉత్తర్వు-1985, ఎరువుల (అక్రమ రవాణా నియంత్రణ) ఉత్తర్వు-1973 ప్రకారం వ్యవసాయేతర ప్రయోజనాల కోసం ఎరువుల మళ్లింపును, నిబంధనలను ఉల్లంఘించి ఎరువులను బ్లాక్ మార్కెటింగ్/ అక్రమ రవాణాలో పాల్గొన్న ఏ వ్యక్తి / ఎరువుల కంపెనీపైనా శిక్షార్హమైన చర్యలు తీసుకోవడానికి ఎఫ్‌సిఒ కింద రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన అధికారం ఉంది. ఎరువుల సరఫరాలో అక్రమాలను అరికట్టడానికి పోలీసుల, వ్యవసాయ అధికారుల సమక్షంలో ఫర్టిలైజర్ ఫ్లయింగ్ స్క్వాడ్ల ద్వారా అక్రమ యూరియా అమ్మకాలు, రవాణా, నిల్వలను కొంతమేరకు అడ్డుకుంటున్నప్పటికీ, ఇంకా ఆశించిన లేదా అవసరమైన స్థాయిలో తనిఖీలు జేరగట్లేదు దానికి తోడు రాజకీయ వత్తిళ్లు వల్ల పూర్తీ స్థాయిలో అడ్డుకోలేకపోతున్నారు. దేశంలో ఎరువుల వినియోగం గత కొన్ని సంవత్సరాలనుండి పెరిగింది. దేశంలో ఎరువుల వినియోగం చూసినట్లైతే భారత ఎరువుల సంఘం, ప్రకారం 202324లో ప్రధాన ఎరువుల (ఎన్‌పికె) వినియోగం 30.64 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా, మన దేశంలో ఉత్పత్తి అయిన ఎరువులు సుమారుగా 50.50 మిలియన్ మెట్రిక్ టన్నులతో ప్రపంచంలోనే ఎరువుల వినియోగంలో రెండవ స్థానంలో, ఉత్పత్తిలో మూడవ స్థానంలో కొనసాగుతోంది. 2022- 23 తో పోలిస్తే వినియోగంలో 2.7% పెరుగగా, ఉత్పత్తి కూడా 3% పెరిగింది. అయినప్పటికీ తెలంగాణలో ఎరువుల కొరతతో రైతులు అల్లాడుతున్నారు. మన రాష్ట్రంలో ఎరువులు సరైన సమయంలో అందడంలేదు. అందుకు కేంద్ర ప్రభుత్వం చెప్తున్నా కారణాలు రాష్ట్రంలో రైతులు ఎరువులు ఎక్కువగా వినియోగం చేస్తున్నారని, అది నేలల సారవంతతకు ప్రమాదమని, ప్రపంచంలో కొనసాగుతున్న ఘర్షణలవల్ల కూడా ఎరువుల సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరణ ఇస్తున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో ఎరువుల వినియోగం పెరిగిన మాట వాస్తవమే. అయితే, అందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో వరిసాగు పెరగడం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, తెలంగాణ రైతాంగం కష్టం వల్ల 2023-24లో దేశంలో మొత్తం బియ్యం ఉత్పత్తిలో సుమారు 16.87 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి చేసి తెలంగాణ అగ్రగామిగా ఉంది. రాష్ట్ర సాగు, రాష్ట్రం ఏర్పడిన ప్రారంభం నుండి వరి సాగు మొగ్గు చూపించి అందుకనుగుణంగా అధికార రాష్ట్ర ప్రభుత్వాలు సాగు సంక్షేమ పథకాలను రూపొందించబడ్డాయి. అందుకు తగు ఫలితాలు కూడా ఆశించదగ్గ లభించాయి. దానికి నిదర్శనం రాష్ట్ర వరిసాగు విస్తీర్ణం, ఉత్పత్తిలో రెండు కూడా ఉమ్మడి రాష్ట్రంలో కంటే పెరిగాయి. ఈ విధంగా సాగు సస్యశ్యామలంగా సాగుతున్న తెలంగాణ రైతాంగంపై ఎరువుల కొరత, కోతలు భవిష్యత్ సాగుకు భయాందోళనకు గురిచేస్తున్నాయి. దానికి తోడు మరోవైపు సాగు ప్రారంభంలోనే వరిసాగుకు కనీసం మద్దతు ధరలు తెలంగాణ రైతులు ఆశించినంత పెంచకపోవడంతోపాటు అరకొరకు ఎరువులతో రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు. దేశంలో ఎరువుల ఉత్పత్తి పెరిగింది. కాని అది రైతులకు సరిపడినంత లేదా సరైన సమయానికి తగినంతకు చేరలేదు. దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు సమాచార, సాంకేతికత, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, తయారీ, టెలికమ్యూనికేషన్లు, వినియోగ వస్తువులు, ఆరోగ్య సంరక్షణ రంగాలకే పరిమితమవుతున్నాయి. కానీ నేటికీ ఎరువుల ఉత్పత్తిలో ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు చాలా తక్కువగా వున్నాయి. దేశంలో ఎరువుల ఉత్పత్తిలో ప్రభుత్వ రంగం వాటా దాదాపు 17.43 %, సహకార రంగం వాటా 24.81%, ప్రైవేట్ రంగం వాటా కేవలం 57.77 శాతంగా ఉంది. ఇక ప్రస్తుతం నెలకొన్న ఎరువుల సమస్యలకు మూల కారణాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన దేశంలో ఎరువుల వినియోగం, ఉత్పత్తి, ఎరువుల రాయితీలు, పంటల సాగు విధానం లాంటి అనేక అంశాలతో ముడిపడివున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన ఎరువుల (ఎన్‌పికె) వినియోగం 1950- 51 లో 69.8 వేల టన్నులు మాత్రమే ఉండగా, 2023 -24 నాటికి 30.64 మిలియన్ టన్నులు చేరుకుంది. అయితే వినియోగానికి అనుగుణంగా ఎరువుల ఉత్పత్తి కుడా పెరిగింది. మొత్తం అన్ని రకాల ఎరువుల ఉత్పత్తి 1950 -51లో 201. 6. వేల టన్నుల ఉండగా, 2023 -24 లో 50.50 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దేశంలో ఎరువుల వినియోగం అధికమవడానికి ప్రధాన కారణాల్లో సాగు వంగడాల్లు కూడా కారణమవుతున్నాయి. దేశంలో హరిత విప్లవం తర్వాత స్వదేశీ సాగు రకాలను స్థానంలో హరిత విప్లవంలో భాగంగా రూపొందించిన సంకర సాగు రకాలు సాగు చెయ్యడం అధికమైంది. ఈ నూతన వంగడాలు మారిన వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడులు సాధించాలంటే ఎరువుల వినియోగం తప్పనిసరైంది. అదే విధంగా ఎరువులపై రాయితీ ప్రకటించడం వల్ల కూడా ఎరువుల వినియోగం పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలో ఎరువుల వినియోగం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నిస్తుంది.అందులో భాగంగానే అధికంగా ఎరువులు వినియోగిస్తున్న రాష్ట్రాలపై ఎరువుల సరఫరాలో కోత పెడుతుంది. ఈ తరుణంలో ప్రస్తుత ఎరువుల గందరగోళాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే రైతుల అవసరాలను రాజకీయాలు చేయకుండా అర్హులైన ప్రతిరైతుకు ఎరువులు అందించాలి. ఉత్పత్తిలో ముందున్న రాష్ట్రాలకు అధికంగా వినియోగిస్తున్నారు అన్న కారణంతో ఎరువుల కోత ఆయా రాష్ట్రాల రైతులను నిరుత్సాహపరిచినట్లే. అక్రమ ఎరువుల సరఫరా, నిల్వను అడ్డుకొని సాగుకై కేటాయించిన ప్రతి ఎరువు బ్యాగ్ రైతుకే చేరేటట్లు చేస్తే ఎరువుల కొరత అనేది ఉండదు.

## ప్రధాని మోడీకి సవాలు విసిరిన కేజ్రీవాల్



గాంధీనగర్ : ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ప్రధాని మోడీకి సవాలు విసిరారు. ట్రంప్ టారిఫ్‌లకు ప్రతిస్పందనగా ప్రధాని మోడీ ధైర్యముంటే.. అమెరికా దిగుమతులపై 75 శాతం టారిఫ్ విధించాలని పేర్కొన్నారు. సురేంద్రనగర్ జిల్లా చోటిలాలో జరగాల్సిన 'కిసాన్ మహాపంచాయిత్'లో పాల్గనేందుకు కేజ్రీవాల్ ఆదివారం గుజరాత్‌కు చేరుకున్నారు. అయితే భారీ వర్షం కారణంగా ఈకార్యక్రమం వాయిదా పడింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా నుండి పత్తి దిగుమతులపై ఈ ఏడాది డిసెంబర్ వరకు 11 శాతం సుంకాన్ని మినహాయించాలంటూ కేంద్రం తీసుకున్న నిర్ణయం భారత పత్తి రైతులను దెబ్బతీస్తుందని అన్నారు. ఇది అమెరికా రైతులను ధనవంతులుగా మరియు గుజరాత్ సాగుదారులను పేదలుగా మారుస్తుందని అన్నారు. ప్రధాని ధైర్యం చూపాలని కోరుకుంటున్నామని, దేశం మొత్తం మీ వెనుక ఉందని అన్నారు. భారతదేశ ఎగుమతులపై ట్రంప్ విధించిన 50శాతం సుంకానికి ప్రతిస్పందనగా అమెరికా నుండి వచ్చే దిగుమతులపై మీరు 75శాతం సుంకాన్ని విధించాలని, దేశ ప్రజలు ఆ భారాన్ని భరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అప్పుడు ట్రంప్ తలవంచుతారో లేదో చూడండి అని కేజ్రీవాల్ అన్నారు. అమెరికా నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11శాతం సుంకం విధించాలని డిమాండ్ చేశారు. అలాగే పత్తికి కనీస మద్దతుధర నిర్ణయించాలని, 20 కిలోలకు రూ.2,100 చొప్పున పత్తిని కొనుగోలు చేయాలని, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమెరికా భారత్‌పై విధించిన 50శాతం సుంకాలతో వజ్రాల కార్మికులను తీవ్రంగా ప్రభావితం చేసిందని, కానీ మోడీ ప్రభుత్వం ట్రంప్ ముందు మోకరిల్లిందని కేజ్రీవాల్ మండిపడ్డారు.

## ఓట్ల చోరీకి పాల్పడిన నిందితులను కాపాడుతున్న ఇసి



న్యూఢిల్లీ : ఓట్ల చోరీ కుట్రకి పాల్పడిన నిందితులను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) కాపాడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. కీలక సమాచారాన్ని బయటపెట్టకుండా ఇసి కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ముందు, నకిలీ ఫారమ్ 7 ద్వారా ఓటర్లను తొలగించే ప్రయత్నం చేసిన నివేదికను ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ నివేదిక నిందితులను పట్టుకునేందుకు కీలకమైన ఆధారమని.. కానీ ఇసి ఇప్పటికీ వెల్లడించలేదని అన్నారు. ఓట్లు చోరీ చేసేందుకు ఇసి బిజెపికి బ్యాక్ ఆఫీస్‌లా మారిందా అని ప్రశ్నించారు. "2023 మేలో కర్ణాటక ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ ఆలంద్ నియోజకవర్గంలో భారీగా ఓటర్ల తొలగింపును బహిర్గతం చేసింది. ఫారమ్ 7 దరఖాస్తులను నకిలీవిగా మార్చడంతో వేలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారు" అని పేర్కొన్నారు. 2023 ఫిబ్రవరిలో ఒక కేసు నమోదైందని, దర్యాప్తులో 5,994 నకిలీ దరఖాస్తులు లభించాయని, ఇది ఓటర్లను మోసం చేయడానికి భారీ కుట్ర జరిగిందనడానికి స్పష్టమైన రుజువని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సిఐడి దర్యాప్తుకు కూడా ఆదేశించిందని గుర్తు చేశారు. ఈ ఫోర్జరీని వెల్లడించేందుకు అవసరమైన పత్రాల్లో కొంత భాగాన్ని ఇసి గతంలో పంచుకుందని, కానీ ఇప్పుడు ఇసి కీలక సమాచారాన్ని బహిర్గతం చేయకుండా ఓట్ల చోరీ వెనుక ఉన్న వారిని సమర్థవంతంగా రక్షిస్తోందన్నారు. ఓట్ల చోరీకి పాల్పడిన వారిని రక్షించడమే లక్ష్యంగా ఇసి పదేళ్లుగా పనిచేస్తోందన్నారు. అందుకు అవసరమైతే చట్టాలను కూడా మార్చేందుకు వెనకాడట్లేదన్నారు. కర్ణాటకలో మాదిరిగా బీహార్‌లోనూ ఓట్లను చోరీ చేసేందుకు ఇసి, బిజెపి కుట్ర పన్నుతున్నాయని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడాలని, తద్వారా భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## రేవంత్ హామీలు గాలిమాటలే



**హైదరాబాద్, :** రాష్ట్రంలోని గురుకుల విద్యావ్యవస్థపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గురుకులాల్లో పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా మారిందని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు ప్రకారం, గురుకులాల్లో విద్యార్థులు విషజ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్ వంటి కారణాలతో ఆసుపత్రుల పాలవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. అదేవిధంగా, గురుకులాల్లో పనిచేస్తున్న 2,500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. "ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబర ప్రకటనలు చేసే ముందు, వారికి సకాలంలో జీతాలు చెల్లించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన హామీలు వాస్తవంలో నీటి మూటలయ్యాయని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. "కల్తీ ఆహారం పెడితే జైలుకే పంపిస్తామని ఇచ్చిన ప్రకటనలు కూడా అమలు కావడంలేదు" అని ఆయన విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఆ సమయంలో 294 గురుకులాలను 1,024కి పెంచిన ఘనత కేసీఆర్ ది అని హరీశ్ రావు గుర్తుచేశారు. అలాగే, విద్యార్థుల సంఖ్యను 1.90 లక్షల నుంచి 6.5 లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారని చెప్పారు. "కానీ కాంగ్రెస్ పాలనలో 22 నెలల్లోనే గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారింది" అని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి గురుకులాలపై చిన్న చూపు చూపడం ఆపాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, గురుకుల విద్యా వ్యవస్థకు శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

తాడేపల్లి: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని ప్రధానితో లేదా ఉక్కు మంత్రితో కూటమి ప్రభుత్వం చెప్పించాలని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ నిలదీశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఈనెల 12న రౌండ్ టేబుల్ సమావేశంలో తాను పాల్గొంటున్నానని పేర్కొన్నారు. టిడిపి నేతలు కూడా వచ్చి ప్రైవేటీకరణ జరగదని చెప్పాలని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలన్నారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ%%% "దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రైవేట్ మనిషే.. గతంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేశారు. కట్టిన కాలేజీలను కూడా ప్రైవేట్‌కు ఇవ్వడం.. మెడికల్ సీట్లు తిరస్కరించిన ప్రభుత్వం ఇదే. ఈ ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. యూరియా అడిగితే సిఎం చంద్రబాబు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అవినీతి కారణంగానే యూరియా కొరత వచ్చిందని ఆయన అన్నారు. దేశంలోని బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా?. ఇక్కడే ఎందుకు వస్తుంది..? అని ప్రశ్నించారు. 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# సివిల్స్‌పై సర్వే తప్పనిసరి!

### యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో 0.1 శాతమే సక్సెస్ రేటు
### తొలి ప్రయత్నంలోనే సత్తా చాటేవారు 7 శాతమే
### ఒకటి కంటే ఎక్కువ ప్రయత్నాల్లోనే 93 శాతం మంది విజయం... లక్షల్లో అభ్యర్థులు
### పెరుగుతున్నా ఖాళీల సంఖ్య స్వల్పమే
### ఏటా 1,000కి మించి పెరగని పోస్టులు
### ప్రిపరేషన్‌కు సుదీర్ఘకాలం వెచ్చించాలి



(మహేశ్వర్ పెరి, ఫౌండర్ చైర్మన్ కెరీర్స్ 360) : దేశంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ పరీక్షలను 'మదర్ ఆఫ్ ఆల్ ఎగ్జామ్స్'గా భావిస్తారు. సివిల్ సర్వీస్ పరీక్షల ద్వారానే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), తదితర సర్వీసుల్లో పోస్టులను భర్తీ చేస్తారు. దేశంలోనే అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లక్ష్యంగా ఏటా లక్షలాది మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఏటా దాదాపు వెయ్యి ఖాళీలు మాత్రమే అందుబాటులో ఉంటున్నా సుమారు 11 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అంతటి పోటీపరీక్షలో నెగ్గాలంటే పట్టుదల, అకుంఠిత దీక్ష, కఠోర శ్రమ, జనరల్ స్టడీస్, సంబంధిత సబ్జెక్టులపైన పట్టు తప్పనిసరి. చాలా తక్కువ సక్సెస్ రేటు మాత్రమే ఉన్న ఈ పరీక్షల్లో విజయం కోసం ఏళ్ల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. మొదటి ప్రయత్నంలోనే ఏదో ఒక సర్వీసును దక్కించుకుంటున్నవారు కేవలం 7 శాతం మాత్రమే ఉంటున్నారు. మిగతా 93 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ప్రయత్నాలు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుదీర్ఘ కాలం కొనసాగే ఈ పరీక్షల ప్రిపరేషన్ యువతపై అధిక భారాన్ని మోపుతూ వారు నేర్చుకునే సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. 'యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే లక్షలాది మంది యువత కృషి, సమయం వృథా




అవుతోంది. వారిపై ఒత్తిడి, వ్యయప్రయాసలు పెరుగుతున్నాయి. ఏళ్ల తరబడి సుదీర్ఘ ప్రిపరేషన్ యువత నేర్చుకునే సామర్థ్యాన్ని, వారి విమర్శనాత్మక ఆలోచనను హరించివేసే ప్రమాదముంది. దరఖాస్తులు పెరుగుతున్నప్పటికీ ఆ మేర పెరగని ఖాళీలు యూపీఎస్సీని ప్రెషర్ కుక్కర్‌గా మార్చాయి. అంతిమంగా ఈ స్థితి కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు లాభం చేకూర్చుతోంది. యూపీఎస్సీ పరీక్ష విధానంపై దేశవ్యాప్తంగా తప్పనిసరిగా చర్చ జరగాలి. దేశంలో యువతతోపాటు అన్ని వైపుల నుంచి అభిప్రాయాలు స్వీకరించాలి. దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలి' అని నిపుణులు, విద్యావేత్తలు కోరుతున్నారు.

### ఖాళీలు కొన్నే.. అభ్యర్థులు లక్షల్లో..

ఐఏఎస్, ఐపీఎస్ తదితర సర్వీసుల్లో చేరి ప్రజాసేవ చేయాలనుకునే అభ్యర్థులు సివిల్స్‌ను ఒకప్పుడు కఠినమైన పరీక్షగా భావించేవారు. కానీ ఇప్పుడు ఈ పరీక్షలు యుద్ధాన్ని తలపిస్తున్నాయి. కేవలం కొన్ని ఖాళీల కోసం ఏటా లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 2000 సంవత్సరంలో ఒక్కో ఖాళీకి 365 మంది పోటీపడేవారు. ఇటీవల ఈ పోటీ మరింత అధికమైంది. 2020-23 మధ్య ఏటా దాదాపు 11.3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఖాళీలు మాత్రం ఏటా దాదాపు వెయ్యి మాత్రమే ఉన్నాయి.

### చాలా తక్కువ విజయశాతం

అత్యంత కఠినమైన పరీక్ష అయిన యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు విజయం కోసం కొన్నేళ్లపాటు వేచిఉండాల్సి వస్తోంది. 2013కు ముందు ప్రతి 365 మంది అభ్యర్థులకు ఒకరిగా ఉన్న సక్సెస్ రేటు ఆ తర్వాత ప్రతి 1,215 మంది అభ్యర్థులకు ఒకరికి పడిపోయింది. అంటే.. సివిల్స్ సర్వీస్ పరీక్షల్లో విజయ శాతం 0.1%, వైఫల్య శాతం 99.9%. ఇదంతా ఒక దశాబ్దంలో జరిగింది.

### సుదీర్ఘ ప్రిపరేషన్..

సివిల్స్ పరీక్షల్లో ప్రయత్నాల పెంపు అభ్యర్థులకు మేలు చేయడానికి బదులుగా వారిని సుదీర్ఘ కాలం పాటు పరీక్షల ప్రిపరేషన్‌కే పరిమితమయ్యేలా చేసింది. 2014కు ముందు చాలామంది 2 లేదా 3వ ప్రయత్నంలోనే యూపీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణులయ్యేవారు. ప్రయత్నాల సంఖ్య పెంచాక ఈ సగటు 3-4కు పెరిగింది. సివిల్స్‌లో విజయం సాధించడానికి 93% మంది విద్యార్థులు ఒకుటి కంటే ఎక్కువ ప్రయత్నాలు తీసుకుంటుండటం గమనార్హం. తొలి ప్రయత్నంలో విజయం సాధించేవారు 7 శాతమే ఉంటున్నారు. అభ్యర్థులు తమ తొలి ప్రయత్నానికి ముందు రెండేళ్ల ప్రిపరేషన్ కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే.. ఈ పరీక్షల కోసం అభ్యర్థులు ఆరేళ్లకు పైగా తమ విలువైన సమయాన్ని కేటాయించాల్సి వస్తోంది. దీంతో సివిల్స్ ప్రతిభ పరీక్ష కంటే ఓర్పు పరీక్షగా మారిందని చెప్పొచ్చు. అభ్యర్థులు ఎంత ఎక్కువ సమయం, డబ్బు, మానసిక బలాన్ని పెట్టుబడిగా పెట్టగలిగితేనే పరీక్షలో అంతగా అవకాశాలు మెరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

### టాప్ ర్యాంకర్లు సైతం..

సివిల్స్‌లో టాప్ ర్యాంకర్లు సైతం 3 నుంచి 5 ప్రయత్నాల్లోనే విజయాన్ని అందుకుంటున్నారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించాలనేది చాలామందికి కలగానే మిగులుతోంది. 2024లో టాపర్‌గా నిలిచిన శక్తి దూబే మొదటి మూడు ప్రయత్నాల్లో ప్రిలిమ్స్‌ను కూడా దాటలేకపోయింది. నాలుగో ప్రయత్నంలో మెయిన్స్ దాటినా ఇంటర్వ్యూలో విఫలమైంది. 5వ ప్రయత్నంలో ఆమె టాపర్‌గా నిలిచి సత్తా చాటింది. ఆమె 2018 నుంచి సివిల్స్‌కు సిద్ధమైతే 2025లో ఐఏఎస్ అధికారిణి అయ్యారు. అంటే.. శక్తి దూబేకు ఐఏఎస్ అధికారిణి కావడానికి ఏకంగా ఏడేళ్లు పట్టింది. అలాగే 2024లో రెండో ర్యాంకు సాధించిన హర్షిత గోయల్ 3 ప్రయత్నాల్లో, మూడో ర్యాంకు సాధించిన డోంగ్రే అర్చిత్ పరాగ్ 2, నాలుగో ర్యాంకు సాధించిన షా మార్గి చిరాగ్ 5, ఐదో ర్యాంకు సాధించిన ఆకాశ్ గార్గ్ 2, ఆరో ర్యాంకు సాధించిన కోమల్ పునియా 3, ఏడో ర్యాంకు సాధించిన ఆయుషి బన్సాల్ 3, ఎనిమిదో ర్యాంకు సాధించిన రాజ్ కృష్ణ ఝా 5, తొమ్మిదో ర్యాంకు సాధించిన ఆదిత్య విక్రమ్ అగర్వాల్ 5, పదో ర్యాంకు సాధించిన మయాంక్ త్రిపాఠి 3 ప్రయత్నాల్లో విజయం సాధించారు. అంటే.. టాప్ పది మందిలో 8 మంది సివిల్స్ సాధించడానికి 3-5 ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. మొత్తం మీద దాదాపు 93% మంది విజయవంతమైన అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువసార్లు సివిల్స్ కోసం ప్రయత్నించారు. తొలిసారి పరీక్షలకు హాజరైనవారిలో దాదాపు 7% మంది మాత్రమే విజయం సాధిస్తున్నారు.

### పునఃపరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందా?

ఏమీ నేర్చుకోకుండా పరీక్షకు సిద్ధమవుతున్న వారి ప్రాథమిక సంవత్సరాలను వృథా చేసుకోకుండా ఉండటానికి సివిల్స్ ప్రయత్నాల సంఖ్య, గరిష్ట వయసును పునఃపరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందా? 6వ ప్రయత్నంలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థి మొదటి ప్రయత్నంలోనే ఫెయిలైన అభ్యర్థి కంటే మెరుగైనవాడా? మనం మెరిట్‌ను ఎలా అంచనా వేస్తాం? ప్రయత్నాలు, తీసుకున్న సంవత్సరాల ఆధారంగా విజయానికి వెయిటేజ్ ఇవ్వబడిందా?.. వీటిపైన దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలి.

### పరీక్ష విధానం మార్పుతో మలుపు

యూపీఎస్సీ చరిత్రలో 2013 ఒక ప్రధాన మలుపుగా నిలిచింది. ఆ ఏడాది పరీక్షకు కొన్ని నెలల ముందు యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్ష విధానాన్ని మార్చింది. జనరల్ స్టడీస్ పేపర్లను పెంచి వెయిటేజీలో మార్పులు తెచ్చింది. దీంతో ఏళ్ల తరబడి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆందోళనలు చేశారు. అదనపు ప్రయత్నాలు, వయోపరిమితి సడలింపు రూపంలో ఉపశమనం కోరుతూ దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేశారు. దాంతో ప్రభుత్వం 2014 నుంచి పరీక్షలకు సన్నద్ధమయ్యేవారికి మరో రెండు అటెంప్ట్ అదనంగా అవకాశం కల్పించింది.

| కేటగిరీ | వయో పరిమితి | ప్రయత్నాల సంఖ్య |
|---|---|---|
| జనరల్/ఈడబ్ల్యూఎస్ | 32 | 6 |
| ఓబీసీ | 35 | 9 |
| ఎస్సీ/ఎస్టీ | 37 | పరిమితి లేదు |
| పీడబ్ల్యూబీడీ | 42 | ఓబీసీ/జనరల్‌కు 9 ఎస్సీ/ఎస్టీకి పరిమితి లేదు |

# 'కారు'లో తకరారు!



తెలంగాణ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. పార్టీ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పార్టీ నుంచి సస్పెన్షన్, ఆపై ఆమె చేసిన సంచలన ఆరోపణలు, తదుపరి రాజీనామా.. ఇవన్నీ బిఆర్ఎస్‌లోని అంతర్గత కలహాలను బట్టబయలు చేశాయి. ఈ వివాదం కేవలం కుటుంబ రాజకీయాలకు పరిమితమా? లేక పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే సమస్యలా? ముందుగా, ఈ ఘటనల నేపథ్యాన్ని చూస్తే, బిఆర్ఎస్ పార్టీలో కవిత సస్పెన్షన్‌కు ముందు నుంచి అంతర్గత విభేదాలు ఉన్నాయి. 'తెలంగాణ జాగృతి' సంస్థ వ్యవస్థాపకురాలిగా, మాజీ ఎంపిగా కవిత పార్టీలో కీలక పాత్ర పోషించారు. అయితే, ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమె అరెస్ట్ అయి, ఆరునెలలు జైలు శిక్ష అనుభవించిన తర్వాత పార్టీలో ఆమె స్థానం ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న బిఆర్ఎస్ పార్టీ ఆమెను సస్పెండ్ చేసింది. కారణం.. ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పార్టీ చాలా కాలంగా ఓపిక పట్టి, ఆమె శృతిమించి పార్టీ పై, ఇతర పార్టీ నేతలపై చేసిన ఆరోపణల ప్రభావంతో ఆమెను బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. ఇది కవితకు షాక్‌గా మారింది. దీనితో ఆమె వెంటనే ప్రెస్‌మీట్ పెట్టి మరికొన్ని సంచలన ఆరోపణలు చేశారు. కవిత ముఖ్య ఆరోపణలు హరీశ్ రావు, సంతోష్ రావుపైనే ఎక్కువగా సాగాయి. వీరిద్దరూ బిఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవాలని కుట్రలు పన్నుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి వీరే కారకులు. నా తండ్రి కెసిఆర్‌ను బలి పశువుగా చేస్తున్నారు అని ఆమె అన్నారు. మరో వైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హరీశ్ రావు కుమ్మక్కై తన సస్పెన్షన్‌కు కారణమయ్యారని ఆరోపించారు. 'నాన్నా, (కెసిఆర్) రామన్నా (కెటిఆర్) జాగ్రత్త' అంటూ ఆమె వారిని హెచ్చరించడం విశేషం. ఇంకా, పార్టీని బిజెపిలో విలీనం చేయాలని వీరు ప్రయత్నిస్తున్నారు. నేను జైలులో ఉన్నప్పుడు ఇలాంటి ప్రతిపాదనలు వచ్చాయి అని ఆమె వెల్లడించారు. ఈ ఆరోపణలు బిఆర్ఎస్‌లో మాత్రమే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లోనూ పెద్ద చర్చకు దారితీశాయి. ఈ ప్రెస్‌మీట్ తర్వాత కవిత బిఆర్ఎస్ పార్టీకి, ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేశారు. నేను వేరే పార్టీలో చేరడం లేదు, కానీ పార్టీలోని కుట్రదారులు నన్ను బయటకు తోసేశారు' అని అన్నారు. ఇది బిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బగా చెప్పవచ్చు. ఎందుకంటే, కవిత తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆమె నిజామాబాద్ ఎంపిగా, జాగ్రుతి సంస్థ ద్వారా మహిళలు, బిసిల హక్కుల కోసం పోరాడారు. అలాంటి నేతను పార్టీ నుంచి తొలగించడం పార్టీ ఐక్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇక, బిఆర్ఎస్ పార్టీ స్పందన చూస్తే, కవిత ఆరోపణలను తోసిపుచ్చారు. పార్టీ అధికారికంగా ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు అని ప్రకటించింది. కెసిఆర్ మాత్రం రిలాక్స్‌గా ఉన్నారని, ఆయన ఫామ్‌హౌస్‌లో రెస్ట్ తీసుకుంటున్నారని మీడియా వర్గాలు చెబుతున్నాయి. అయితే, పార్టీలోని కొందరు నేతలు కవితకు మద్దతుగా మాట్లాడుతున్నారు. మరోవైపు, సోషల్ మీడియాలో బిఆర్ఎస్ కేడర్ విభజితమైంది. కొందరు కవితను 'పార్టీ ద్రోహి' అంటుంటే, మరికొందరు 'ఆమె ఆరోపణల్లో నిజం ఉంది' అని అంటున్నారు. 'ఎక్స్' (ట్విట్టర్)లో ట్రెండింగ్ అయింది. అక్కడ కవిత మాటలను ఉటంకిస్తూ వీడియోలు వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందనలు కూడా వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఇది మీ కుటుంబ పంచాయతీ, నన్ను ఎందుకు మధ్యలో లాగుతారు?' అని స్పందించారు. అయితే, కవిత ఆరోపణలు కాళేశ్వరం అవినీతి విషయాన్ని మళ్లీ తెరమీదకు తెచ్చాయి. ఈ ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఇప్పటికే విమర్శలున్నాయి. కవిత హరీశ్ రావు ధన దాహం అపారం అని అనడం ద్వారా పార్టీలోని అవినీతిని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్‌కు ప్రత్యక్షంగా రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చు. ఎందుకంటే వారు ఇప్పటికే కాళేశ్వరం విచారణకు సిబిఐకి ఆదేశాలు ఇచ్చారు. విశ్లేషణాత్మకంగా చూస్తే, ఈ వివాదం బిఆర్ఎస్‌కు పెద్ద సవాల్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇది పార్టీలో అతిపెద్ద చీలిక. కెసిఆర్ కుటుంబం ఆధిపత్యంలో ఉన్న పార్టీలో కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు పార్టీ కేడర్‌ను డీమోరలైజ్ చేయవచ్చు. కవిత 'కొత్త పార్టీ పెట్టే అవకాశం లేదు, కానీ భవిష్యత్తులో ఏమైనా జరగవచ్చు' అని అనడం ఆసక్తికరం. ఆమె తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చ వచ్చని ఊహాగానాలు ఉన్నాయి. అయితే, విశ్లేషకులు 'కవిత సొంత పార్టీ పెట్టినా, కేడర్ వెంట రావడం కష్టం' అంటున్నారు. బిఆర్ఎస్ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి, లోక్‌సభలో ఎన్నికల్లో కూడా బలహీనమైంది. ఈ చీలిక పార్టీని మరింత బలహీనపరుస్తుంది. విమర్శనాత్మకంగా చూస్తే, కవిత ఆరోపణలు ఎంతవరకు నిజమో అన్న ప్రశ్న. ఆమె 'కాళేశ్వరంలో అవినీతి హరీశ్ రావు చేతి పని' అని అన్నారు కానీ, ప్రాజెక్టు నిర్మాణం కెసిఆర్ హయాంలోనిది. ఇది పార్టీపైనే బురద జల్లడమా? మరోవైపు, పార్టీలో మహిళా నేతలకు సరైన అవకాశాలు లేకపోవడం కవిత సస్పెన్షన్‌కు కారణమా? సోషల్ మీడియాలో కొందరు 'కవితను లక్ష్యం చేసుకోవడం గ్రీక్‌వీరుల చర్య' అని విమర్శిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ ట్రెండ్‌లు, ప్రెస్‌మీట్ వీడియోలు ఈ వివాదాన్ని మరింత రెచ్చగొట్టాయి. మొత్తంగా, ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో కుటుంబ రాజకీయాల ప్రమాదాలను బయటపెడుతోంది. బిఆర్ఎస్ ఐక్యత కాపాడుకోకపోతే, కాంగ్రెస్, బిజెపిలకు లాభం చేకూరవచ్చు. కవిత భవిష్యత్ నిర్ణయాలు, పార్టీ పునర్నిర్మాణం ఇవి రాబోయే రోజుల్లో కీలకం. ఈ వివాదం పార్టీలో సంస్కరణలకు దారి తీస్తుందా? లేక మరిన్ని చీలికలకా? అనేది కాలమే చెప్పాలి.

# మిల్కీ బ్యూటీ మెరుపులు తగ్గలేదు







మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళు కావస్తుంది. ఈమె వయసు సైతం అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. అయినా కూడా అందం మాత్రం తగ్గడం లేదు. వయసుతో పాటు అందం తగ్గుతుంది అంటారు. కానీ మిల్కీ బ్యూటీకి అలా జరగలేదు. వయసు పెరిగినా కొద్ది మిల్కీ బ్యూటీ అందం పెరుగుతుందా ఏంటి అన్నట్లుగా ఈమె బ్యూటీ ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమన్నా అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో ఈమె జోరు తగ్గినప్పటికీ ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం తగ్గడం లేదు. సౌత్ హీరోయిన్స్‌లో అతి కొద్ది మందికే సాధ్యం అయిన ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను ఈమె సొంతం చేసుకుంది. దాదాపుగా 30 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె ఒక పార్టీకి హాజరు అయింది. ఆ పార్టీకి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో ఈ అమ్మడి అందం ఏమాత్రం తగ్గలేదని, తమన్నా మెరుపులు ముందు ముందు మరింతగా ఉండబోతున్నాయి అన్నట్లుగా చెప్పకనే చెబుతున్నట్లు ఉన్నాయి అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చేసిన సర్‌ప్రైజ్‌కి అంతా కూడా వావ్ అంటున్నారు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు గతంలో చాలా చూశాం. అయితే తమన్నా ఇండస్ట్రీలో జోరు తగ్గడంతో అందం తగ్గిందని కొందరు చేస్తున్న విమర్శలకు ఈ ఫోటోలు సమాధానం అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో ఫోటోలతో తమన్నా చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయిలో అందాల ఆరబోత కేవలం తమన్నాకే సాధ్యం. ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇంతగా అందంగా కనిపించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. తమన్నా ముందు ముందు మరిన్ని పెద్ద సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. గత ఏడాదిలో తమన్నా నటించిన ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో కొన్ని ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు కాగా, మరికొన్ని ముఖ్య పాత్రల్లో నటించిన సినిమాలు కావడం విశేషం. ఇక ఈ ఏడాదిలో ఇప్పటికే తమన్నా ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో శివసత్తు పాత్రలో నటించి అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. రైడ్ 2 సినిమాలోనూ తమన్నా కన్నుల విందు చేసింది. ప్రస్తుతం ఈమె చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈమె హిందీలో ఎక్కువ సినిమాలు చేస్తుంది. తెలుగులో ఈమె ప్రస్తుతం చేస్తున్న సినిమాలు ఏమీ లేవు. వచ్చే ఏడాదిలో అయినా ఈమె తెలుగు సినిమాలు ఉంటాయేమో చూడాలి.




## ఛాన్స్ లేకపోయినా శ్రీలీల అదే క్రేజ్!



'గుంటూరు కారం' తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన 'రాబిన్ హుడ్' తో వైఫల్యం తప్పలేదు. గుంటూరు కారం తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన రాబిన్ హుడ్ తో వైఫల్యం తప్పలేదు. పుష్ప-2 లో కిసిక్ పాటతో పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. ఈ క్రేజ్ తోనే అమ్మడు టాలీవుడ్ లో ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుంది. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేకపోయినా క్రేజీ బ్యూటీ వైరల్ అవుతుందంటే కారణం కిసిక్ సాంగ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మాస్ జాతర, ఉస్తాద్ భగంత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు మినహా కొత్త అవకాశాలు అమ్మడికి రాలేదు. వచ్చిన అవకాశాలను కాదనుకుంటుంది. అయితే అమ్మడు మనసంతా బాలీవుడ్ పై ఉంది. ఇప్ప టికే అక్కడ కొన్ని సినిమాలకు కమిట్ అయింది. ఆషీకి-3 సహా మరో చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళ్ లోనూ కొన్ని కథలు విన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి సొంత భాషలో వచ్చిన అంటే సరైన కారణం మాత్రం బయటకు రాలేదు. డేట్లు సర్దుబాటు కాక వదులుకున్నట్లు ఓ వైపు ప్రచారం జరుగుతుంటే శ్రీలీల తల్లి బాలీ వుడ్ సినిమాలు చేయాల్సిందిగా ఒత్తిడి తెస్తుందనే వార్త వినిపిస్తుంది. తెలుగు కంటే ఇతర భాషలే ఉత్త మంగా మామ్ భావిస్తోందట. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. సాధారణంగా ఓ నటి సొంత భాషలో వస్తోన్న అవకాశాలు వదిలేసి ఇతర భాషలకు వెళ్తే నెగిటివిటీ స్ప్రెడ్ అవుతుంది. కానీ శ్రీలీల విషయంలో ఎలాంటి నెగిటిటీ తెరపైకి రాలేదు. ఆరకంగా శ్రీలీలకు పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ఫ్యాన్ బేస్ ఉన్న సంగతి తెలిసిందే.

## సమంత, అనుష్క ప్రయాణం ఒకేలా!



అనుష్క ఇమేజ్కి అవకాశాలు రాకపోవడం ఏంటి? అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. తర్వాత అనుష్క సినిమాల వేగం తగ్గిన సంగతి తెలిసిందే. నిశబ్దం,మిస్ పొలిశెట్టి మిస్టర్ పొలిశెట్టిలో నటించింది. ఆ రెండు ఆశించిన ఫలితాలు సాధించలేదు. ప్రస్తుతం ఘాటీలో నటిస్తోంది. మాలీవుడ్ లో కత్నార్ సినిమాతో ఎంట్రీ ఇస్తుంది. అనుష్క చేతిలో ఈ రెండు సినిమాలు మినిహా కొత్త ప్రాజెక్ట్ లు ఏవి లేవు. మరి అనుష్క అవకాశాలు రాక చేయలేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అంటే అందులో రెండవదే ఖాయం చేసుకోవాలి. అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. అనుష్క కోసమే కథలు పట్టుకుని దర్శకులు సిద్దంగా ఉన్నారు. కానీ అనుష్కనే సిద్దంగా లేక బాగా నచ్చిన స్క్రిప్ట్ లు మినహా చేయడం లేదు. సరిగ్గా ఇదే పరిస్థితుల్లో సమంత కూడా కనిపిస్తుంది. ఖుషీ తర్వాత సమంత సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా నుంచి తిరిగొచ్చిన తర్వాత నిర్మాతగా మారింది. ఇప్పటికే శుభం అనే సినిమా కూడా రిలీజ్ చేసింది. అలాగే మా ఇంటి బంగారం అనే చిత్రం చేస్తుంది. అలాగే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సమంత ఏ కారణంగా సినిమాలు చేయలేదు? అన్న చర్చ మొదలైంది. అవకాశాలు రాక చేయడం లేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అన్న డిస్కషన్ మధ్య సమంతకు అవకాశాలు రాక పోవడం ఏంటి? కో అంటే కోటి మంది నిర్మాతలు ఆమెతో వచ్చి సినిమా చేయడానికి సిద్దంగా ఉన్నారన్నది మెజార్టీ వర్గం మాట. సమంత సీరియస్ గా దృష్టి పెడితే అవకాశాలు రాకుండా ఉంటాయా? అని అంటున్నారు. అనారోగ్య పరంగా తాను ఎదుర్కున్న పరిస్థితుల కారణంగానే సమంత సినిమాలపై దృష్టి పెట్టలేదు అన్న వాదనా తెరపైకి వస్తోంది.

# బీచ్‌లు సిస్టర్స్ ముద్దు రచ్చ రచ్చ





టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. గత రెండు మూడు సంవత్సరాలుగా కాజల్ సినిమాలు తగ్గాయి, కానీ ఆమెకు ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు. పెళ్లి చేసుకుని, తల్లి అయిన తర్వాత కూడా ముందులా నటించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ టాలీవుడ్‌లో ఆమెకు మునుపటి మాదిరిగా సినిమా ఆఫర్లు రావడం లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి ఉన్న గౌరవం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా కాజల్ చేసిన ఎన్నో సినిమాలు సూపర్ డూపర్ హిట్‌గా నిలిచాయి. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ అనే విషయం తెల్సిందే. ఇటీవల మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప' సినిమాలోనూ అత్యంత కీలకమైన పార్వతిదేవి పాత్రలో కాజల్ అగర్వాల్ నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో లీడ్ రోల్స్ కాకుండా ఇలా గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తూ వస్తున్న కాజల్ అగర్వాల్ ఛాన్స్ లభిస్తే లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటించేందుకు, యాక్షన్ సీన్స్ కు కూడా రెడీ అన్నట్లుగా చెప్పుకొచ్చింది. హీరోయిన్‌గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న కాజల్ అగర్వాల్ ఇప్పటికీ అదే అందం, అదే ఫిజిక్‌తో చూపు తిప్పుకోనివ్వడం లేదు. తాజాగా మరోసారి కాజల్ అగర్వాల్ ఫోటోలు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నాయి. ఈసారి ఆమె సిస్టర్ నిషా అగర్వాల్‌తో ఉన్న ఫోటోలు కావడంతో పాటు బీచ్‌లో బికినీలో ఉండటంతో మరింతగా చూపు ఆకర్షిస్తున్నాయి. కాజల్ అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ట్రిప్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ ట్రిప్‌లో తీసుకున్న ఫోటోలను అప్పుడప్పుడు షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా నిషా అగర్వాల్ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. కాజల్ అగర్వాల్‌కి బీచ్‌లో కూర్చుని ముద్దు పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు సిస్టర్స్ బీచ్‌లో బికినీలో ఉన్నారు. సాధారణంగానే ముద్దుగుమ్మలు బీచ్‌లో బికినీలో ఉంటే చూపు తిప్పడం కష్టం. అలాంటిది ఇద్దరు సిస్టర్స్ బికినీలో ఉండటంతో చూపు తిప్పలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ మాత్రమే కాకుండా నిషా అగర్వాల్ కూడా చాలా అందంగా ఉందని నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి. సముద్రంలో వీరిద్దరూ సరదాగా తీసుకున్న ఈ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ కావడంతో నిషా అగర్వాల్‌కి అదృష్టం కలిసి రాలేదు కానీ, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం దక్కి ఉంటే తప్పకుండా పెద్ద హీరోయిన్‌గా పేరు దక్కించుకుని ఉండేది అంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిషా అగర్వాల్ పలు సినిమాల్లో నటించినప్పటికీ లక్ కలిసి రాకపోవడంతో హిట్ పడలేదు. దాంతో అక్క కాజల్ కంటే ముందే పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలో స్థిర పడింది. ఇప్పుడు చెల్లితో పాటు అక్క కాజల్ అగర్వాల్ కూడా సంసార జీవితంలో స్థిర పడింది. వీరిని ఇలా చూసిన వారు చాలా మంది ఇద్దరు కలిసి ఏదైనా ఒక సినిమాలో నటిస్తే బాగుండేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్ సినిమా కోసం అమ్మడి డిమాండ్..!





సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. మామూలుగానే కన్నడ నుంచి వచ్చిన భామలకు మంచి డిమాండ్ ఉంటుంది. సో సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రుక్మిణి ఇక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఆల్రెడీ నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమాతో అంత ఇంపాక్ట్ చూపలేకపోయింది. ఆ సినిమా కూడా ఎప్పుడో తీశారన్నట్టుగానే వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్ లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఈమధ్యనే అమ్మడు షూటింగ్ లో పాల్గొన్నదని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో ఛాన్స్ అంటే రుక్మిణికి టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కన్నడ సినిమాల్లో హీరోయిన్స్ కి అంత ఎక్కువ పారితోషికం ఉండదు. అక్కడ స్టార్ హీరోయిన్స్ కే కోటి కన్నా ఎక్కువ ఇవ్వరు. రుక్మిణి వసంత్ అయితే ఇప్పటివరకు మేకర్స్ ఇచ్చిన పారితోషికం తీసుకోవడమే కానీ తను డిమాండ్ చేసింది లేదు. ఐతే ఎన్టీఆర్ సినిమాకు మాత్రం అమ్మడు కోటిన్నర దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్. తెలుగు హీరోయిన్స్ అది కూడా కాస్త ఫాం లో ఉన్న హీరోయిన్స్ కి కోటిన్నర ఏంటి 2 కోట్ల నుంచి 3 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య స్టార్ హీరోలంతా భారీగా రెమ్యునరేషన్ పెంచారు కాబట్టి హీరోయిన్స్ కూడా అందుకు తగినట్టుగానే డిమాండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కాస్త హిట్ ఫాంలో ఉన్న హీరోయిన్స్ ఐతే 5, 6 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారు. ఎలాగు తీసేది పాన్ ఇండియా సినిమా కాబట్టు బడ్జెట్ 200, 300 కోట్లు పెడుతున్నప్పుడు హీరోయిన్స్ అడిగిన రెమ్యునరేషన్ ఇచ్చేందుకు నిర్మాతలు సైతం ఓకే అనేస్తున్నారు. రుక్మిణి వసంత్ మాత్రం తెలుగులో ఎన్టీఆర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. మరి ఈ సినిమా అమ్మడికి ఏ రేంజ్ క్రేజ్ తెస్తుందో చూడాలి. ఎన్టీఆర్ సినిమా చేస్తుంది కాబట్టి ఆ తర్వాత అమ్మడికి తెలుగులో వరుస స్టార్ ఛాన్స్ లు వస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

కొ ర్యా ట్

# ఐటం పాట కోసం కరీనా కపూర్ ని ట్రై చేస్తున్నారా?






ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ నత్త నడకన సాగిన షూటింగ్ ఇప్పుడు పరుగులు పెడుతోంది. చక్కా చకా షూటింగ్ పూర్తిచేసే పనిలో పడ్డారు. జులై తొలి వారంలో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. అందులో ప్రభాస్ కూడా పాల్గొంటాడు. అది పూర్తయితే చిత్రీకరణ దాదాపు పూర్తయినట్లే. అటుపై పాటల చిత్రీకరణ మొద లవుతుంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటం సాంగ్ కూడా ఉంది. ప్రభాస్ మాస్ ఇమేజ్ కు తగ్గట్టుగా ఆ పాటను డిజైన్ చేస్తున్నారు. తొలుత ఈ పాట కోసం థమన్ ఓ బాలీవుడ్ సినిమా గీతాన్ని రీమిక్స్ చేయాలని భావించాడు. కానీ తర్వాత ఆలోచన విరమించుకుని ఓ ఫ్రెష్ సాంగ్ తోనే రావాలని నిర్ణయించుకున్నాడు. ఈక్రమంలోనే ఆ పాటలో ఐటం భాగమా లేడీ సూపర్ స్టార్ నయనతార అయితే బాగుంటుందనుకున్నారు. ఆమెను అప్రోచ్ అయినట్లు వార్తలొచ్చాయి. అయితే నయన్ ఆ పాటలో నటించడానికి అంగీకరించలేదని తేలింది. ఆ తర్వాత మళ్లీ ఐటం సాగ్ చర్చ రాలేదు. ప్రభాస్ ఫౌజీ షూటింగ్ లో బిజీగా ఉండం..రాజాసాబ్ హెల్డ్ లో పడటంతో ఎలాంటి చర్చ రాలేదు. తాజాగా షూట్ ప్రారంభమైన నేపథ్యంలో మళ్లీ ఐటం పాట లో హీరోయిన్ ఎవరు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇండస్ట్రీలో మళ్లీ వాడి వేడి చర్చ జరుగుతుంది. ఈనేపథ్యంలో మారుతి ఏకంగా బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్ కోసమే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలి సింది. ఇప్పటికే ఓ ఏజెన్సీ ద్వారా ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. మరి ఈ ఆఫర్ విష యంలో కరీనా ఎలా స్పందిస్తుందో చూడాలి. కరీనా కపూర్ బాలీవుడ్ లో పెద్ద హీరోయిన్. తనకంటూ ఓ ఇమేజ్ ఉంది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కరీనా ఐటం పాటలకు ఒప్పు కుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# క్యూటీ పూల్ సైడ్ స్పెషల్ ట్రీట్



లుక్స్ తో కుర్రకారు హృదయాలను గెలుచుకున్న యంగ్ బ్యూటీ త్రిధా చౌదరి. హిందీ, బెంగాలీ, తెలుగు చిత్రాలలో నటిస్తున్న ఈ భామ ఆశ్రమ్ వెబ్ సిరీస్ లో వేడెక్కించే పెర్ఫామెన్సెస్ తో మతులు చెడగొట్టింది. త్రిధా ఈ సిరీస్ లో రెచ్చిపోయి బోల్డ్ సన్నివేశాల్లో నటించింది. ఇప్పటికే అరడజను పైగా వెబ్ సిరీస్ లలో నటించి తన ప్రతిభను నిరూపించింది. సినిమాల పరంగాను బోల్డ్ కంటెంట్ కి అభ్యంతరం చెప్పని భామగా గుర్తింపు పొందింది. మరోవైపు త్రిధా వరుస ఫోటోషూట్లు ఇన్ స్టాలో అగ్గి రాజేస్తున్నాయి. ఈ క్యూటీ గ్లామర్ ఎలివేషన్ కి ఎంతమాత్రం

అభ్యంతరం చెప్పదు. తాజా ఫోటోషూట్ లో త్రిధా పూల్ సైడ్ అర్ధనగ్నంగా కనిపించింది. కొలనులో ఈదేందుకు సిద్ధమైన త్రిధా థై సొగసులను ఆవిష్కరిస్తూ కొంటెగా ఫోజులిచ్చింది. అయితే స్విమ్ చేయడానికి వెళుతూ ఇలాంటి ఫుల్ హ్యాండ్ డ్రెస్ తొడుక్కోవడం ఆశ్చర్యపరుస్తోంది. గాజు గ్లాసు, అందులో పానీయం, నిమ్మకాయ ఈ కాంబినేషన్ ఏమిటో కూడా అభిమానులకు అర్థం కావడం లేదు. త్రిధా ఒక్క మాట కూడా మాట్లాడకుండా కోటి భావనలు మదిలో మెదిలేలా అందమైన లుక్కుతో కట్టి పడేస్తోంది. అదే సమయంలో క్యూటీ .. హాటీ .. లవ్ లీ అంటూ యూత్ కోరస్ పాడుతూ త్రిధానే తదేకంగా వీక్షిస్తున్నారు. ప్రస్తుతం త్రిధా ఏ సినిమాలో నటిస్తోందో వెల్లడించలేదు. తదుపరి ప్రాజెక్టులపై అప్ డేట్ ఇస్తుందేమో చూడాలి.